# ఐక్య ఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

ఏప్రిల్ - 2019

సంపుటి-45 సంచిక : 04



## సంపాదక వర్గం

టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వర రావు

ప్రధాన సంపాదకులు

| | |
|---|---|
| పి.బాబురెడ్డి | సంపాదకవర్గ సభ్యులు |
| షేక్ సాబ్జీ | సంపాదకవర్గ సభ్యులు |
| కె.సంజీవరెడ్డి | సంపాదకవర్గ సభ్యులు |
| యం.వెంకటేశ్వరరెడ్డి | సంపాదకవర్గ సభ్యులు |


## ఈ సంచికలో...


| | |
|---|---|
| జాతీయం-అంతర్జాతీయం | - 04 |
| నిజాయితీకి పట్టంకట్టిన పట్టభద్రులు | - 05 |
| విజయోత్సవ సభ | - 06 |
| సామాజిక ఐక్యత సాధించకుండా.... | - 07 |
| రక్షాక్షరాలు | - 09 |
| రాజావారి స్కూల్ | - 12 |
| ఎమ్మెల్సీల ఎన్నికల లెక్కింపు పట్టికలు | - 13 |
| సదస్సులు - సమావేశాలు | - 17 |
| ప్రశ్నోత్తరాలు | - 19 |
| ఉద్యమవార్తలు | |
| ఏవిఎస్ వర్ధంతి సభలు | - 20 |
| విజయోత్సవ వేడుకలు | - 24 |
| మహిళా దినోత్సవ వేడుకలు | - 27 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - 34 |



| | | |
|---|---|---|
| దశాబ్దిచందా | : | ₹ 1250-00 |
| 5 సం॥ చందా | : | ₹ 650-00 |
| సం॥ చందా | : | ₹ 150-00 |
| విడిప్రతి | : | ₹ 15-00 |

Union Bank online
A/c No.346402010025027
IFSC Code : UBIN0534641



ఐక్య ఉపాధ్యాయ
యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 9494112533
: 0866-2973763
Website : www.aputf.org.
E-mail : ikyopadhyaya1975@gmail.com


# విలువలకే పట్టం

శాసనమండలికి జరిగిన ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఐ.వెంకటేశ్వరరావు, కృష్ణా-గుంటూరు జిల్లాల పట్ట భద్రుల ఎమ్మెల్సీగా కె.యస్.లక్ష్మణరావు మొదటి ప్రాధాన్యతా ఓట్లతోనే అత్యధిక మెజార్టీతో గెలిచి రికార్డు సృష్టించారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పి.రఘు వర్మ విజయం సాధించారు. యుటియఫ్‌తో సహా పలు ఉద్యోగ, అధ్యాపక, ఉపాధ్యాయ కార్మిక, పెన్షనర్ల సంఘాలు, గ్రాడ్యుయేట్లు పెద్దఎత్తున స్పందించి ఈ విజయాలకు కారకులయ్యారు. ఈ ఎన్నికలను నిశితంగా పరిశీలిస్తే కొన్ని అంశాలు స్పష్టంగా కనిపిస్తాయి.

రాజకీయ పార్టీలు ప్రత్యక్షంగా ఈ ఎన్నికలలో పాల్గొనకపోయినా, ఆయా పార్టీలకు సంబంధించిన కొందరు ప్రజాప్రతినిధులు ఉద్యమ అభ్యర్థులు గెలవకుండా కొన్ని కుటిల ప్రయత్నాలు చేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల ఓట్లతో గెలిచి ప్రైవేట్ విద్యాసంస్థల ప్రతినిధుల గెలుపు కొరకు చేసిన నీచ రాజకీయాలను ఓటర్లు అసహ్యించుకున్నారు.

ఇక కార్పొరేట్ సంస్థల అధినేతలు కూడా గెలుపుకోసం విశ్వ ప్రయత్నాలు చేశారు. అవినీతికి, ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలనే పిడిఎఫ్ అభ్యర్థుల ప్రచారం ఓటర్లలోకి బలంగా చొచ్చుకొనిపోవడంతో కార్పొరేట్ శక్తులుకూడా అనివార్యంగా మేము కూడా ప్రలోభాలకు గురిచేయము అని ప్రకటించాల్సి వచ్చింది.

తెలంగాణలో ఉమ్మడి రాష్ట్ర యుటియఫ్ పూర్వ అధ్యక్షులు ఏ.నర్సిరెడ్డి విజయం సాధించడం ఆ రాష్ట్రంలో యుటియఫ్ ఉద్యమం బలపడుతున్న తీరుకి నిదర్శనం.

పెద్దలసభగా పేర్కొనే శాసనమండలికి పంపవలసిన నిజమైన పెద్దలెవరో తేల్చేసారు. విలువలకు పట్టం కట్టారు. ప్రశ్నించే గొంతులను, ఉద్యమ నేతలను శాసనమండలికి పంపడం ద్వారా తమ వాణిని మండలిలో వినిపించే అవకాశం లభిస్తుందని భావించారు. నోటితో నవ్వుతూ నొసటితో వెక్కిరించే విధంగా మాటల్లో ఉపాధ్యాయుల, ప్రజా సమస్యల పట్ల అంకితభావంతో పనిచేస్తున్నామని చెబుతూ చేతలలో పాలక పక్షానికి దాసోహమంటూ ప్రవర్తించే పైరవీకారులను, వారు మద్దతు పలికిన వారిని తిరస్కరించారు. స్వతంత్రులమని చెప్పుకొన్నా గెలిచిన తర్వాత పాలకపక్షాల పంచన చేరే అభ్యర్థులను పసిగట్టి ఓడించారు.

ఈ ఎన్నికలను పరిశీలిస్తే ఏతావాతా తేలేదేమంటే ప్రలోభాలకు, అవినీతికి తావు లేకుండా ఎన్నికలు జరిగితే ఎలాంటి అభ్యర్థులు గెలుస్తారో తెలియజెప్పినాయి. ఈ విజయం అవినీతికి వ్యతిరేకంగా పోరాడే ఉద్యమ అభ్యర్థుల విజయం. పాలక పక్షాలతో అంటకాగుతూ తమను ఎన్నుకున్నవారి ప్రయోజనాలను తాకట్టు పెట్టే దళారి నేతల ఓటమి తప్పదని నిరూపించాయి. ధనవంతులు తప్ప సామాన్య వ్యక్తులు ఎన్నికలలో గెలవలేరనే ఆవేదనకు సమాధానం చెప్పిన ఎన్నికలివి. సాధారణ ఎన్నికలలో సైతం ఇదే ఒరవడి కొనసాగితే ఎలాంటి నేతలు ఎన్నుకోబడతారనే దానికి దృష్టాంతం. భవిష్యత్తులో సాధారణ ఎన్నికలలో కూడా ఈ రకమైన ధోరణికి మార్గం ఏర్పడుతుందని ఆశిద్దాం.

శాసనమండలికి ఎన్నికైన ఈ ఉద్యమ అభ్యర్థులతో పిడిఎఫ్ మరింత బలోపేతం అవుతుంది. ప్రజావాణిని మరింత గట్టిగా వినిపించగలుగుతుంది. పాలకపక్షమేదైనా నిఖార్సైన ప్రతిపక్షంగా శాసనమండలిలో మరింత బాధ్యతాయుతంగా పనిచేస్తుంది.

# జాతీయం అంతర్జాతీయం

### ఫ్రాన్స్‌లో కొనసాగుతున్న ఎల్లోవెస్ట్ ఉద్యమం

ప్రభుత్వం తానొకటి తలిస్తే ప్రజలు మరొకటి తలచారు. వాహనం అర్ధాంతరంగా ఆగిపోతే తెలపడానికి ఎల్లోవెస్ట్(పచ్చ మెరుపు చొక్కా) ప్రతి ఒక్కరి దగ్గర ఉండాలని, లేకుంటే 135 యూరోలు (10800 రూపాయలు) జరిమానా అని ఫ్రెంచ్ ప్రభుత్వం నిర్భందం చేసింది. ప్రజలు ఆ పచ్చ చొక్కాలే వేసుకొని ప్రభుత్వం విధించిన కార్బన్ పన్నుకు వ్యతిరేకంగా నవంబర్ 17న రోడ్లపైకి వచ్చారు. ఇప్పటికి 20 వారాలు అయింది. ఉద్యమం దేశమంతా విస్తరించి ప్రతి వారాంతానికి ఒక్కో మలుపు తీసుకుంటున్నది. సెలవురోజు వస్తే ఏమవుతుందోనని పాలకులకు ముచ్చెమటలు పోస్తున్నాయి.

సోషలిస్టు పేరు లేకపోయినా ఆ విధానాల ప్రచారంతో జనాదరణ పొందిన అధ్యక్షుడు మాక్రాన్ ఇప్పుడు సంపన్నుల మిత్రుడిగా ప్రజల ముందు నిలబడ్డాడు. ప్యారిస్ ఒప్పందాన్ని అమలు చేయడానికి ఇంధన వినియోగం తగ్గించడానికి కార్బన్ టాక్స్ పేరిట పెట్రోలు, డీజిల్ ధరలు విపరీతంగా పెంచేశాడు. అదే సందర్భంలో ధనికుల సంపద పన్ను బాగా తగ్గించేశాడు. దీంతో ఎల్లో వెస్ట్ ఉద్యమం మొదలైంది. ప్యారిస్‌లో నిరసనగా మొదలైన ఈ ఉద్యమం ర్యాలీలు, బంద్‌లు, రైళ్ల నిలిపివేతలు దాటి వాహనాలకు నిప్పు పెట్టే దశకి, హింసాత్మక సంఘటనలకి మలుపులు తీసుకుంది. ఎవరికి వాళ్లు స్వంతంగా కదిలి ప్రజాఉద్యమంగా మారింది.

సంక్షోభ సమయాన పొదుపు పేరుతో చేసే ప్రభుత్వ విధానాలు ప్రజాగ్రహంగా మారి ఉద్యమాలుగా విస్ఫోటనం చెందుతున్నాయి. అది భారత్‌లో రైతు ఉద్యమం కావచ్చు, ఫ్రాన్స్‌లో ఎల్లోవెస్ట్ ఉద్యమం కావచ్చు!!

### సార్వత్రిక ఎన్నికలు - కథా కమామిషు

మన దేశంలో సార్వత్రిక ఎన్నికలు జరగడం అంటే 29 దేశాల్లో ఎన్నికలు జరిగినంత పని. ఉదాహరణకు 5.89 కోట్ల ఓటర్లు ఉన్న తమిళనాడులో ఎన్నికలు జరిగితే 5.93 కోట్ల ఓటర్లు ఉన్న టర్కి లో ఎన్నికలు జరిగినంత వ్యవహారం. అలాగే 14.43 కోట్ల ఓటర్లు ఉన్న ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికలు, 14.73 కోట్ల ఓటర్లు ఉన్న బ్రెజిల్ ఎన్నికల తో సమానం. ఇలా చూస్తే ఆంధ్రప్రదేశ్ కొలంబియాతో, తెలంగాణ పోలెండ్ తో, కర్ణాటక ఈజిప్టుతో,రాజస్థాన్ ఫ్రాన్స్ తో, జమ్మూ కాశ్మీర్ మెడగాస్కర్ తో సమానం. మొత్తంగాచూస్తే మన దేశంలో ఎన్నికలు ప్రపంచంలో 6వ భాగం దేశాల్లో ఎన్నికలు జరిగినట్లుగా భావించవచ్చు.

మన దేశంలో ఎన్నికల సంగతికొస్తే 1952 నుంచి ప్రతి సంవత్సరం ఓటర్ల సంఖ్య 11.2 శాతం గా పెరుగుతూ వస్తున్నది. ఈ పెరుగుదల 2009నుండి 16.3 శాతంగా ఉంది. ప్రతి 52 మంది పురుష ఓటర్లకు 48 మంది మహిళా ఓటర్లు ఉంటున్నారు. ఓటు వేసే వారి సంఖ్య కూడా క్రమంగా పెరుగుతూ వస్తున్నది. 2010లో సుమారుగా 57 శాతం గా ఉన్న ఓట్లు వేసే వారి సంఖ్య 2014 నాటికి 66%గా పెరిగింది. 1998లో డిపాజిట్టు 500 రూపాయల నుండి పది వేల రూపాయలకు పెంచడంతో పోటీ చేసే వారి సంఖ్య బాగా పడిపోయింది. ఎన్నికల్లో పోటీ చేసే మహిళల సంఖ్య మొత్తంగా పెరిగినా, 1996 ఎన్నికలతో పోలిస్తే 2014 ఎన్నికల్లో బాగా తగ్గడం చూస్తాం.



సిహెచ్.శ్రీహరి
రాష్ట్ర కార్యదర్శి

### విద్యపై నీతిఆయోగ్ కొత్త రిపోర్టు

నీతి అయోగ్ సలహాదారు అశోక్ కుమార్, బోస్టన్ కన్సెల్టింగ్ గ్రూప్ డైరెక్టర్ సీమా బన్సాల్ చేసిన స్టడీని నీతి అయోగ్ విడుదల చేసింది. విద్యారంగంలో ఉన్న వాస్తవ పరిస్థితిని వివరిస్తూనే తనదైన శైలిలో పరిష్కారాలు సూచించింది.

“మనకంటే ఎక్కువ జనాభా ఉన్న చైనా లో 5లక్షల స్కూల్స్ మాత్రమే ఉండగా మన దేశంలో 15 లక్షల స్కూళ్లు ఉన్నాయి. స్కూళ్ళు ఎక్కువ నాణ్యత తక్కువ- ఇది మన విద్యా రంగం పరిస్థితి. మన దేశంలో నాలుగు లక్షల స్కూళ్లలో 50 లోపు విద్యార్థులు ఉన్నారు. ప్రాథమిక పాఠశాలలు మహా అయితే ఇద్దరు టీచర్లతో (ఒక లక్ష ఏకోపాధ్యాయ స్కూళ్లు ఉన్నాయి) నడుస్తున్నాయి. ఒక కోటి 50 లక్షల మంది విద్యార్థులు కనీస వసతులు లేని నాసిరకం స్కూళ్లలో (unviable and sub-scale schools) చదువుకోవాల్సి వస్తున్నది. 10 లక్షల టీచర్ల కొరత ఉంది జార్ఖండ్‌లో అయితే 40 శాతం టీచర్ల కొరత ఉండగా, మధ్యప్రదేశ్, ఒరిస్సా, రాజస్థాన్ లో కూడా దాదాపుగా ఇదే స్థితి ఉంది. 97 శాతం నమోదు ఉన్నా, 12వ తరగతికి వచ్చేసరికి 30% మాత్రమే మిగులుతున్నారు. 50 శాతం మందికి చదువు సరిగా రాదు. 70 శాతం మంది పోటీకి నిలబడలేని సామర్థ్య లేమి తో ఉన్నారు” అని రిపోర్ట్ వివరించింది.

**దీనికి పరిష్కారం ఏమంటుందంటే.....**

1) స్కూళ్లను విలీనం చేయాలి. రాజస్థాన్ జార్ఖండ్‌లో అలా చేయడం వల్ల అభ్యసన వాతావరణ కల్పన జరిగింది. నమోదు పెరిగింది.
2) రేషనలైజేషన్ చేయాలి. మధ్యప్రదేశ్లో పదివేల మంది టీచర్లను రేషనలైజేషన్ ద్వారా surplus నుండి needy స్కూళ్లకు మార్చారు. పరిస్థితి మెరుగుపడింది.
3) టీచర్ల లో జవాబుదారీతనాన్ని పెంచి అభ్యసన సంక్షోభాన్ని అధిగమించాలి.

ఇంకా ఏం చెబుతుందంటే “ఇందుకోసం రాజకీయ చిత్తశుద్ధి ఉండడంతో పాటు అధికారుల్ని, సివిల్ సొసైటీని, ప్రైవేటు రంగాన్ని (అసలు విషయం అదే) ఒక దగ్గరకు చేర్చాలి” అంటుంది. చైనా ఉదాహరణ చెప్పి స్కూళ్లను తగ్గించడానికి చూస్తుందే తప్ప, చైనా స్కూళ్ల లాగా ఎలా అభివృద్ధి పరచాలో ఈ రిపోర్టులో ఎక్కడా కనిపించదు.

### ఆయుధాలు దిగుమతిలో రెండో స్థానంలో భారత్

2014- 18 మధ్యకాలంలో ఆయుధాలు దిగుమతి చేసుకుంటున్న దేశాల్లో భారత్ రెండో స్థానంలో ఉంది. ప్రపంచ ఆయుధ దిగుమతుల్లో భారత్ భాగం 9.5%. మొదటి స్థానంలో 12% దిగుమతి తో సౌదీ అరేబియా ఉంది. మనకంటే అభివృద్ధి చెందిన దేశాలైన ఆస్ట్రేలియా 4.6%, చైనా 4.2% మాత్రమే ఆయుధ దిగుమతి చేసుకుంటున్నాయి. పాకిస్తాన్ 2.7% తో 11వ స్థానంలో ఉంది.

ఇటీవల కాలంలో ప్రజల మౌలిక వసతులు పెంచడానికి “డబ్బులు లేవు డబ్బులు లేవ” ని ప్రభుత్వాలు ఎందుకు అంటున్నాయో అర్థం చేసుకోవడానికి ఇది ఒక పాయింటు.ఔనా, కాదా?



# నిజాయితీకి పట్టం కట్టిన పట్టభద్రులు

## పైరవీకారులను కాదని ఉద్యమ అభ్యర్థులను గెలిపించిన ఉపాధ్యాయులు

2019 మార్చి 22వ తేదీన జరిగిన శాసనమండలి ఎన్నికల్లో ఓటర్లు చైతన్యవంతమైన తీర్పునిచ్చారు. విద్యను వ్యాపారంగా మార్చి కోట్లు సంపాదించిన కార్పొరేట్ అభ్యర్థులను ఓడించడమే కాకుండా ప్రజల పక్షాన పోరాడే ఉద్యమ అభ్యర్థులను గెలిపించారు. పాలక పక్షాల కనుసన్నల్లో మెలుగుతూ ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ కండువాలు కప్పుకుంటూ పైరవీలతో పనులు అవుతాయని ఉద్యమాన్ని, పోరాటాన్ని అవహేళన చేసినవారికి తగిన గుణపాఠం చెప్పారు.

కృష్ణ-గుంటూరు, ఉభయగోదావరి నియోజకవర్గాల్లో పట్టభద్రుల స్థానానికి, ఉత్తరాంధ్రలో ఉపాధ్యాయ స్థానాలకి ఎన్నికలు వచ్చాయి.

"ప్రలోభాలకు లొంగకండి - నిజాయితీ పరులను ఎన్నుకోండి"

"కార్పొరేట్‌లను ఓడించండి - ఉద్యమ అభ్యర్థులను గెలిపించండి"

అనే నినాదాలతో పోటీ చేసిన పిడిఎఫ్ అభ్యర్థులు కె.యస్. లక్ష్మణరావు, ఇళ్ళ వెంకటేశ్వరరావులకు యుటియఫ్ మద్దతు ప్రకటించింది.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో విస్తృతమైన ఐక్యతతో వీలైనన్ని సంఘాలతో కలిసి ఉద్యమ అభ్యర్థులను గెలిపించుకోవాలని కార్పొరేట్‌లను, పైరవీలకారులను ఓడించాలనే లక్ష్యంతో యుటియఫ్ ఉత్తరాంధ్రలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీచేసిన పి.రఘువర్మ (ఏపిటిఎఫ్ 257)కి మద్దతు తెలిపింది. ఇదే లక్ష్యంతో యుటియఫ్, ఏపిటిఎఫ్ (257), ఎస్‌టియులతో మరికొన్ని ఉపాధ్యాయ, ఉద్యోగ, అధ్యాపక సంఘాలు ఐక్యంగా కె.యస్.లక్ష్మణరావు, ఐ.వెంకటేశ్వరరావుకు మద్దతు తెలిపి వారి విజయానికి కృషి చేశాయి.

ఏపిటిఎఫ్ 1938 సంఘం కృష్ణ-గుంటూరులో కె.యస్.లక్ష్మణ రావుకి మద్దతు ప్రకటించింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాలతోపాటు అంగన్వాడీ నుండి యూనివర్శిటీ సిబ్బంది వరకు ఉద్యోగులు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, యుటియఫ్ బలపరచిన పిడిఎఫ్ అభ్యర్థుల విజయానికి కృషి చేశారు.

ఉభయగోదావరి జిల్లాలో పట్టభద్రులు 2,90,780మంది ఓటర్లుగా నమోదు కాగా 1,92,024 ఓట్లు పోలయ్యాయి. అందులో చెల్లనివి 13852. పిడిఎఫ్ అభ్యర్థి ఐ.వెంకటేశ్వరరావుకి 98,193 ఓట్లు రాగా సమీప ప్రత్యర్థి నల్లమిల్లి శేషారెడ్డికి 38,124 ఓట్లు వచ్చాయి. 60,069 ఓట్ల మెజార్టీతో ఐ.వెంకటేశ్వరరావు మొదటి ఓట్లతోనే విజయ సాధించారు.

కృష్ణా-గుంటూరు జిల్లాల్లో పట్టభద్రులు 2,48,795మంది ఓటర్లుగా నమోదు కాగా 1,40,225 ఓట్లు పోలయ్యాయి. అందులో 12,436 ఓట్లు చెల్లనివి. పిడిఎఫ్ అభ్యర్థి కె.యస్.లక్ష్మణరావుకి 76,413 ఓట్లు రాగా సమీప ప్రత్యర్థి నూతలపాటి అంజయ్యకి 12,260 ఓట్లు వచ్చాయి. 64,153 ఓట్ల మెజార్టీతో లక్ష్మణరావు మొదటి ఓట్లతో విజయం సాధించారు.

ఓటర్ల నమోదు దశనుండే యుటియఫ్ కార్యకర్తలు, ఇతర ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజా సంఘాల సహకారంతో చురుకుగా పనిచేశారు. ప్రతి ఓటర్‌ని కలిసేందుకు ప్రణాళికాబద్ధంగా కదిలారు. ప్రతి కార్యాలయం, ప్రతి పాఠశాల, ప్రతి గ్రామం, పట్టణాల్లో ప్రతివార్డు, ఇల్లిల్లు తిరుగుతూ ఓటర్లను కలవడమే లక్ష్యంగా 3 నెలలపాటు అహర్నిశలూ కృషి చేశారు. యుటియఫ్ కార్యకర్తలు (ట్రేడ్ యూనియన్స్, ఎల్ఐసి, బ్యాంక్, టెలికాం, ఉద్యోగ, పెన్షనర్ల సంఘాలు, ప్రజాసంఘాలు సహకారంతో సమన్వయంతో ఓటర్లను కలవడం ద్వారా మన అభ్యర్థుల విజయానికి సైనికుల్లా పనిచేశారు. ముఖ్యంగా యువకులు, సిపిఎస్ ఉపాధ్యాయులు, మహిళా కార్యకర్తలు పిడిఎఫ్ అభ్యర్థులు గెలవాలని ఎంతో పట్టుదలతో పనిచేశారు.

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న ప్రత్యేక పరిస్థితుల్లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు దూరంగా ఉన్నప్పటికి ఉభయగోదావరి నియోజకవర్గంలో డబ్బులు పంపిణీ చేయడం ద్వారా గెలవాలని కార్పొరేట్ అభ్యర్థి ప్రయత్నించారు. కాకినాడలో

**(తరువాయి 16వ పేజీలో)**




# విజయోత్సవ సభ

కృష్ణా-గుంటూరు జిల్లా ఎమ్మెల్సీగా ఎన్నికైన కె.యస్. లక్ష్మణరావుగారి విజయోత్సవ సభ యుటియఫ్ కృష్ణా జిల్లా ఆధ్వర్యంలో 29.03.2019న ఎం.బి.విజ్ఞాన కేంద్రం విజయవాడ ఆడిటోరియంలో ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమం యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.పి. మనోహర్‌కుమార్ ఆహ్వానం పలుకగా జిల్లాశాఖ అధ్యక్షులు జె.లెనిన్ బాబు అధ్యక్షతన జరిగింది.

రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి ముఖ్య అతిథిగా మాట్లాడుతూ కె.యస్.లక్ష్మణరావు గెలుపు ఉద్యమ గెలుపుగా అభివర్ణించారు. తూర్పు-పశ్చిమగోదావరి జిల్లాలో ఐ.వెంకటేశ్వరరావు, ఉత్తరాంధ్రలో యుటియఫ్ బలపరచిన పాకలపాటి రఘువర్మ గెలుపు ఈనాటి రాజకీయ పరిస్థితుల్లో ప్రజాస్వామ్య ప్రగతిశీల ఉద్యమ గెలుపు అని అన్నారు.

ఈ సమావేశానికి హాజరైన వెస్ట్ కృష్ణ జెఏసి చైర్మన్ ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ బలపరిచిన మూడుచోట్ల అభ్యర్థులు గెలవడం, యుటియఫ్ ఉద్యమ పటిష్టతకు సూచనన్నారు.

ఎమ్మెల్సీగా ఎన్నికైన కె.యస్.లక్ష్మణరావు మాట్లాడుతూ 2007లో ఎమ్మెల్సీగా ఎన్నికైన నాటినుంచి 8 సం॥లు ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా 2015 నుంచి నిరంతరం ఉపాధ్యాయ, ఉద్యోగ ప్రజా ఉద్యమాల్లో భాగస్వామిగా ఉన్నానని, రాష్ట్ర చరిత్రలోకే అత్యధిక మెజార్టీతో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా ఎన్నికైనందుకు కృషిచేసిన ప్రజా సంఘాలకు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు, జిల్లాల వారి అందరూ గ్రాడ్యుయేట్స్‌కు ధన్యవాదాలు తెలియజేస్తూ రాబోయే రోజుల్లో ఉద్యోగ, ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ల సమస్యలకు శాసన మండలిలో ప్రస్తావించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని, సిపిఎస్ రద్దుకు జరిగే అన్ని ఉద్యమాల్లో పాల్గొంటానని, ఉద్యమ బాటలో సమస్యల సాధనకు కృషి చేస్తానని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ కార్యదర్శి ఎ.కృష్ణసుందర రావు, సిఐటియు పశ్చిమకృష్ణా కార్యదర్శి ఎన్.సి.హెచ్ శ్రీనివాస్, విజయవాడ సిటీ సిఐటియు నాయకులు సుధాకర్,తూర్పుకృష్ణా ఎన్‌జీవో నాయకులు ఉల్లికృష్ణ, దారం శ్రీనివాస్, సిఐటియు తూర్పుకృష్ణా నాయకులు మాదల వెంకటేశ్వరరావు, ఆల్ రిటైర్డ్ అండ్ పెన్షనర్ రాష్ట్ర నాయకులు శాస్త్రిగారు, ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు సభానీ, ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర నాయకులు సుందరయ్య, యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.ఎ.ఉమామహేశ్వరరావు, డిగ్రీకాలేజీ లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు కె.భాస్కరరావుగారు, శ్రామిక మహిళా నాయకురాలు కమల, ఎన్‌జివో నాయకులు ఇక్బాల్, ఉపాధ్యాయ సంఘాలు ఎస్‌టియు ఎంవిఎస్ ప్రసాద్, ఎపిటిఏ నుంచి అబ్బాస్ మరియు లతీఫ్, ప్రభుత్వ పాలిటెక్నిక్ ఉద్యోగుల నుంచి లెనిన్‌బాబు, యంబివిజ్ఞాన కేంద్రం కార్యదర్శి పిన్నమనేని మురళీకృష్ణ, కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ సంఘం నుంచి విజయ్, కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ నుంచి ఆ సంఘ గౌరవాధ్యక్షులు కె.శేషగిరిరావు, బిఎస్ఎన్ఎల్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు అశోక్ బాబు, ఎల్ఐసి నుంచి కిషోర్ మరియు వివిధసంఘాల నాయకులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ కృష్ణాజిల్లా కమిటి మరియు మండలాల నుంచి పెద్దఎత్తున ఈ విజయోత్సవ సభకు హజరైె ఎమ్మెల్సీగా ఎన్నికైన శ్రీ కె.ఎస్.లక్ష్మణరావుగారిని ఘనంగా సత్కరించడం జరిగింది.

## సకాలంలో వార్తలు పంపండి

ఐక్యఉపాధ్యాయకు పంపే వార్తలు, ఫోటోలు ప్రతినెల 30/31 తేదీలలోపు పంపగలరు. ఆ తదుపరి వచ్చినవి ప్రచురణకు తీసుకొనుట సాధ్యపడదు. **సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ**


# సామాజిక ఐక్యత సాధించకుండా సమానత్వ భావన సాధ్యం కాదు



"యాచన ద్వారా, ఆత్మ ప్రబోధానికి పిలుపు ఇవ్వడం ద్వారా కోల్పోయిన, రావాల్సిన హక్కులను పొందలేము. పోరాటం ద్వారానే హక్కులు సాధించగలం" అని చెప్పడం ద్వారా భారత జాతికి, ప్రత్యేకించి అస్పృశ్యులకు పోరాటమే మార్పుకి కారణం అవుతుందని డా॥ బిఆర్ అంబేద్కర్ పిలుపునిచ్చారు. ఆయన 61వ వర్ధంతి సందర్భంగా భారత సామాజిక రంగంలో అంబేద్కర్ చేసిన కృషిని గుర్తుకు చేసుకోవడంతోపాటు, ఆనాటి కృషి ఫలితం నేటి సమాజంలో ఏ మేరకు ఫలితాన్ని ఇచ్చింది అనేది కూడా పరిశీలించకపోతే అంబేద్కర్ విగ్రహాలలో, పూలదండలతో చేసే నివాళ్ళల్లో కలిసి పోతాడు. దీనివల్ల ఏ లక్ష్యంతో (భారత సమాజంలో మాత్రమే వున్న) పాలకవర్గాలు "కులం"ని సృష్టించాయో ఆలక్ష్యం సాధిస్తూనే వుంటాయి. కులం అనే విషవృక్ష పునాదులను పెకిలించడం సాధ్యం కాదు.

**కులంపై పోరాటం :**

కులం పుట్టక విషయంలో డా॥ బిఆర్ అంబేద్కర్ తాత్వికతలో కొంత అస్పష్టత వున్నా కులం ఈ సమాజాభివృద్ధికి ఎలాంటి ఆటంకంగా వుందో స్పష్టత వుంది. నిచ్చనమెట్ల కులవ్యవస్థ అని శాస్త్రీయ విశ్లేషణ డా॥ బిఆర్ అంబేద్కర్ చేశాడు. "కులం శ్రామికులను వేరు చేస్తుంది. పనికి, ఆసక్తికి మధ్యవుండే బంధాన్ని తుంచివేస్తుంది. ఇష్టపూర్వకంగా చేసే పనులను నియంత్రిస్తుంది. మనిషి జవజీవాలను హరించి వేస్తుంది. ప్రాణుల సహజ లక్షణమైన "కదలిక"ను చంపివేస్తుంది. నాటి సమాజంలోనే కాదు నేటి సమాజంలో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతుంది. ఇంకా కులం ఎక్కుడుంది? అనవసరంగా ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారని విమర్శిస్తూ వున్నారు. పై పైన చూస్తే "అందరం కలిసిపోయాము" అనుకొంటాము. ఇప్పటికీ భారత సమాజంలో 69రకాల కుల వివక్షతలు రూపం మార్చుకొని నేటికీ కొనసాగుతు న్నాయని జస్టిస్ పున్నయ్య కమీషన్ చెప్పడం వాస్తవం కదా! పాలకవర్గాలు కులాన్ని, కుల సంఘాలను ఇప్పుడు కార్పొరేషన్‌ల పేరుతో ఆధునీకరించి కుల వ్యవస్థను ఈ సమాజంలో స్థిరీకరించడానికి విశేష కృషి చేస్తున్నాయి. అందుకే డా॥ బిఆర్ అంబేద్కర్ "కులం పునాదుల మీద ఒక జాతిని నిర్మించలేము" అని చెప్పి కులం నాశనం కాకుండా భారత జాతి ఐక్యత భ్రమే అని చెప్పారు. భారత రాజ్యాంగ నిర్మాత దేశ నాయకుడిని కొద్దిమంది తెలిసి, కొద్దిమందికి తెలియక "కుల నాయకుడు"గా కీర్తించడం సరైన విధానం కాదు.



**ఎన్.వెంకటేశ్వర్లు**
యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు

**మతంపై అవగాహన :**

"మతం వ్యక్తిగత జీవితానికి పరిమితమైన అంశంగానే వుండాలి. కర్మ సిద్ధాంతాన్ని జీర్ణించుకున్న ప్రజలు తిరుగుబాటుపై ఆసక్తిని కనపర్చలేదు" అని చెబుతూ మతం సామాజిక కులవ్యవస్థను కాపాడు తుంది. కులవ్యవస్థ లేని బౌద్ధమతంలోకి మారండి అని పిలుపు నిచ్చాడు. ఈ పిలుపుపై భిన్నాభిప్రాయాలు వున్నాయి. ఐతే పన్ను రూపేణా ప్రజలు ప్రభుత్వానికి కట్టే సొమ్ము మతపరమైన అవస రాలకు వెచ్చించకుండా చూడా ల్సిన బాధ్యత ప్రభుత్వంపై వుంది. మతాన్ని, రాజకీ యాలకు జోడించడం మత రాజకీయాలతో దేశ సమైక్యతను విచ్ఛిన్నం చేసే శక్తులు నేడు కరాళనృత్యం చేస్తున్నాయి. దేశభక్తి ముసుగులో మతోన్మాదాన్ని రెచ్చ గొట్టే శక్తులకు వ్యతిరేకంగా ప్రజలను నిలబెట్టడం ద్వారా మతోన్మాద శక్తులను బలహీనపర్చగలం. ఈ దేశవారసత్వ సంపద లౌకికతత్వంతో మమేకమైన వ్యవస్థ అని శాస్త్రీయ ఆదారాలతో నిరూపించబడింది. ఇలాంటి అంశాలను ప్రచారం చేయాలి. అందుకే డా॥ బిఆర్ అంబేద్కర్ "మోక్ష మార్గం తన మతంలోనే వుంది. అన్యమతాలలో లేదు. ఈ ధోరణి సమాజంలో అంతర్భాగంగా వున్న పాఠశాల వ్యవస్థ లోకి తీసుకుపోతే భావిభారత పౌరుల్లో విషభీజాలు నాటుకుంటాయి. శాంతియుత వాతా వరణం దెబ్బతింటుంది. విద్యా సంస్థలలో మత బోధన జరగకుండా చూడాలి". దీనిని నేటి విద్యా రంగంలో అమలు చేయాల్సివుంది. ఐతే దీనికి భిన్నంగా అశాస్త్రీయ అంశాలను, బాహుబలి గ్రాఫిక్స్‌ని నిజమని నమ్మించే ప్రమాద కరమైన ప్రక్రియ ప్రచారం జరుగుతోంది. ఈ గ్రాఫిక్స్ వాస్తవికత లను ప్రశ్నిస్తే "మా మనోభావాలను కించపర్చుతున్నారని" వాదిస్తున్నారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే మతం ఇంటికే పరిమితం కావాలని చెప్పిన అంబేద్కర్‌ని మత రాజకీయాల్లోకి చొప్పించి రాజ్యాధికారాన్ని శాశ్వతం చేసుకోవాలని వారు "మా నాయకుడు" అని కీర్తించడం.

**రాజ్యాంగం రూపకల్పనలో :**

లిఖిత రాజ్యాంగం వ్రాయడంలో, భారత దేశంలోని భిన్నత్వాన్ని ఏకత్వంకి మార్చడానికి చేసే ప్రయత్నం, లౌకిక దేశంగా ప్రత్యేక పరిస్థితుల్లో కేంద్రీకరణ వ్యవస్థ, సాధారణ పరిస్థితుల్లో ఫెడరల్ వ్యవస్థ, న్యాయ, చట్ట వ్యవస్థలు ఒకదానికొకటి సమన్వయం తో పనిచేసే అత్యున్నత రాజ్యాంగాన్ని రూపకల్పన చేయడంలో కీలక పాత్ర డా॥ బిఆర్ అంబేద్కర్‌ది. రాజ్యాంగం అప్పటి సమాజానికి వర్తింప చేయడమేకాదు భవిష్యత్‌లో ఎదురయ్యే సమస్యలకు పరిష్కారాలను కూడా చూపడం అంబేద్కర్ నాయకత్వంలోని బృందం

యొక్క ముందు చూపు అమోఘం. రాజ్యాంగం గొప్పతనం దానిని ముందుకు తీసుకుపోయే పటిష్టమైన నాయకత్వానిది. నాయకత్వం బలహీనంగా వుంటే రాజ్యాంగం సమగ్రంగా అమలు చేయడం సాధ్యం కాదు అనే భావనను వ్యక్తపరిచారు. ప్రాథమిక హక్కులు, ఆదేశ సూత్రాలు దేశ పౌరులందరికి సమాన అవకాశాలను ఇవ్వడానికి దోహదం చేస్తాయి. స్త్రీల సమానత్వం కోసం నిరంతరం కృషి చేశాడు. జ్యోతిరావుపూలే గురువుగా భావించి స్త్రీ చదువు సమాజాభివృద్ధికి దోహదం చేస్తుందని విశ్వసించాడు. కొన్ని మతగ్రంధాలు స్త్రీని కించపర్చడం సరైన విధానం కాదని చెబుతూ స్త్రీ విద్య అవరోధాలను అధిగమించి విద్య అందరి స్త్రీలకు అందించాలని కోరారు. స్త్రీ అంటే కేవలం లైగింక పరమైన వస్తువు అనే భావనను బద్దలు చేశాడు. రాజ్యాంగంలో పురుషునికి సమానంగా స్త్రీలకు హక్కులను ఇచ్చాడు. భార్య ప్రేమ లేకపోతే జీవితం ఎంత దుర్భరంగా వుంటుందో స్వయానా అనుభవించాడు.

**విద్య సమాజంలో మార్పు :**

చదువు తన జీవితంలో ఎలాంటి మార్పుని తీసుకువచ్చిందో స్వయంగా గ్రహించిన అంబేద్కర్ "చదవడం ద్వారా చైతన్యాన్ని పొందవచ్చు. చైతన్యం ద్వారా సమాజ రుగ్మతలను రూపు మాపవచ్చు" అని చెప్పారు. అందుకే చిన్ననాడు ఎన్నో అవమానాలకు గురి అయినా క్లాస్ రూమ్ బయట కూర్చోబెట్టి ఉపాధ్యాయులు పాఠాలు బోధించినా చదవడం మీద కసి పెంచుకున్నాడు. స్వాతంత్ర్యం వచ్చే నాటికి దేశంలో అత్యధిక చదువుకున్నవారిలో ప్రథముడిగా అంబేద్కర్ వున్నారు. తన జాతి చదువుకోవడం ద్వారా అభివృద్ధికరమైన, వివక్షత లేని జాతిగా రూపొందుతుందని చెప్పేవారు. చదువు-బోధించు సూత్రాన్ని నిరంతరం ప్రచారం చేసేవారు.

**రాజ్యాంగం - అమలు :**

"బొమ్మలో అంబేద్కర్‌ని చూసుకొండి. జయంతి, వర్ధంతి రోజున పూలతో విగ్రహాన్ని ముంచెత్తడం చూడండి. ఇంతాకన్నా ఏ నాయకుడికి గౌరవం లభిస్తుంది. ఇంతకంటే ఏమి చిత్తశుద్ధి కావాలి మేము దళిత జనోద్ధరణ కోసమే పుట్టాము. రాజ్యాంగాన్ని గౌరవిస్తున్నాము అంటే అంబేద్కర్‌ని గౌరవిస్తున్నట్లేగా" అని పాలకవర్గాలు ఊదరగొడుతున్నాయి. దళితులు భ్రమల్లో బ్రతికేస్తున్నారు. నాయకులుగా వున్నప్పుడు అగ్రవర్ణపార్టీలు అంటున్నారు. ఆ నాయకులే ఆ పార్టీల్లోకి మారిన తరువాత దళిత జనోద్ధరణ పార్టీలు అంటున్నారు. కాని రాజ్యాంగంలో "ప్రకృతి వనరులన్నీ ప్రజలందరికి చెందాలి". దీనికి భిన్నంగా ప్రకృతి వనరులు ప్రైవేట్‌పరం చేస్తుంటే స్పందించడం లేదు. సంపద వికేంద్రీకరణ అని రాజ్యాంగంలో చెబితే సంపద కేంద్రీకరణ చేసి బడా పెట్టుబడీదారులు కోటీశ్వరులు, శత కోటీశ్వరులు, బిలియనీర్‌గా మారుతుంటే మనకేమీ సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తున్నాము. ఆహార అలవాట్లు పేరుతో మనుషులను చంపుతుంటే ప్రేక్షక పాత్ర వహిస్తూ జంతువులకు సానుభూతి తెలుపుతున్నాము. రిజర్వేషన్స్ 10 సం॥ అమలు కావాలి. ఎన్ని 10 సం॥ల అయిన అమలుకాకపోతే ప్రశ్నించడం లేదు. ప్రభుత్వరంగం కుసించికుపోయి ప్రైవేటు రంగం విస్తరిస్తుంటే రిజర్వేషన్‌లకే తిలోదకాలు ఇస్తుంటే స్పందించడం లేదు. రాజ్యాంగం అమలు పాలకవర్గాల దయాదాక్షిణ్యాలమీద ఆధార పడటం జరుగుతుంది.

**ఇలా చేద్దాం :**

అస్పృశ్యతలో కూడా ఎలా అంబేద్కర్ విద్యలో ఉన్నతుడుగా ఎదిగారో నేటి తరానికి చెబుదాం. నిచ్చెనమెట్ల సమాజం కుల వ్యవస్థ పునాది ఎక్కడవుందో శాస్త్రీయంగా కనుగొని దాన్ని బద్దలు కొట్టడానికి ఏమి చెయ్యాలో నేర్పిద్దాం. మతం ఇంటికే పరిమితం చెయ్యకుండా వీధిల్లోకి తెచ్చి అరాచకాలు సృష్టిస్తున్న దుష్టశక్తుల వాస్తవ రూపాన్ని తెలియజేద్దాం. విగ్రహాల పూజలతో సంతృప్తి పరిచే పాలకుల బండారాన్ని బటయపెట్టి ప్రజలందరికి రావాల్సిన, చెందాల్సిన హక్కులపై ఎలా పోరాడాలో పోరాడి చూపిద్దాం. పదుల సంఖ్యలో జాతులు, 5వేల కులాలు, 56వేల ఉపకులాలు, విభిన్న ఆచారాలు, ఆహార అలవాట్లు వున్న భారతదేశంలో ఎలా ఐక్యంగా వుండాలో భవిష్యత్‌లో ఈ ఐక్యతను దెబ్బతీసే శక్తులను గుర్తించి పాతరేయడం ఎలాగో ఈ తరానికి నేర్పిద్దాం. ఇలా చేయడం ద్వారా డా॥ బిఆర్ అంబేద్కర్‌కి ఘన నివాళి అర్పించడమే కాదు భవిష్యత్ తరాలకు మనోధైర్యాన్నిద్దాం.


| ఫారం IV | ఐక్య ఉపాధ్యాయ యాజమాన్యం, తదితర వివరాల స్టేట్‌మెంట్ |
|---|---|


| | | |
|---|---|---|
| ప్రచురణ స్థలం | : | విజయవా |
| ప్రచురణ కాలం | : | మాస పత్రిక |
| ముద్రాపకుని పేరు | : | **పి. బాబురెడ్డి** |
| జాతీయత | : | భారతీయుడు |
| చిరునామా | : | 27-31-11, చెన్నుపాటి భవన్<br>పాలపర్తివారి వీధి<br>రాఘవయ్యపార్క్ దగ్గర<br>విజయవాడ-520002 |
| ప్రచురణకర్త పేరు | : | **పి. బాబురెడ్డి** |
| జాతీయత | : | భారతీయుడు |
| చిరునామా | : | పైన తెలిపినదే |
| సంపాదకుడు | : | **టి.ఎస్.ఎల్.ఎన్. మల్లేశ్వరరావు** |
| చిరునామా | : | పైన తెలిపినదే |
| యాజమాన్యము | : | పత్రిక ఆస్తులన్నీ ఆంధ్రప్రదేశ్<br>ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్<br>రాష్ట్ర కమిటీకి చెందినవి. |

**పి. బాబురెడ్డి** అను నేను పైన ప్రకటించిన వివరములు యదార్ధములని పేర్కొనుచున్నాను.

(సం॥) **పి. బాబురెడ్డి**
ప్రచురణకర్త

# రక్తాక్షరాలు

## జలియన్‌వాలా బాగ్ (1919–2019)



'జలియన్‌వాలా బాగ్ మారణకాండ' జరిగి 13 ఏప్రిల్ 2019 నాటికి వందేళ్లవుతుంది. ఎందరో అమాయక చిన్నారులు, మహిళలు, యువకులను పొట్టన పెట్టుకున్న చీకటి రోజది. అత్యంత నిరంకుశ బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా జరుగుతున్న భారత స్వాతంత్ర్య పోరాటంపై చెరగని ముద్ర వేసిన ఘటన ఇది. చరిత్ర పుటల్లో రక్తాక్షరాలతో లిఖించబడిన హింసాకాండలో ప్రాణాలర్పించిన వీరులకు నివాళులు అర్పించడంతో మన బాధ్యత తీరిపోదు. నాడు బ్రిటిష్ వారు హిందూముస్లింల మధ్య చిచ్చు పెట్టారు. నేడు కాషాయ నేతలు అదే పని చేస్తున్నారు. వారిని సాగనంపినట్లే... వీరిని సాగనంపాలి.

జలియన్‌వాలా బాగ్ రాక్షసకాండను విడిగా చూడలేం. చదవలేం. దానికి ముందుగా... మొదటి ప్రపంచ యుద్ధాన్ని, అందులో భారతీయుల మరీ ముఖ్యంగా పంజాబీల త్యాగమయ పాత్రను, రౌలత్ వంటి అమానుష చట్టాల గురించి, ప్రజల్లో విప్లవ స్ఫూర్తిని నింపిన రష్యా విప్లవ ప్రభావాన్ని తప్పక ప్రస్తావించుకోవాలి. మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో (1914–1918) ఆంగ్లేయులు భారతీయుల సహాయం అడిగితే అనూహ్యమైన స్పందన వచ్చింది. వారికి ఆ యుద్ధంలో సాయపడి వారి నుంచి స్వాతంత్ర్యం పొందవచ్చన్న చిరు ఆశ నాటి కొందరి నాయకుల్లో వుండేది. అలా లక్షలాది మంది బెంగాలీ, పంజాబీ యువత బ్రిటిష్ పాలకుల తరపున యుద్ధంలో పాల్గొని ప్రాణాలను అర్పించారు. అయితే యుద్ధా నంతరం బ్రిటిష్ వారు భారత్ స్వతంత్ర పాలనకు అనుకూలంగా స్పందించకపోగా ఎన్నో సంస్కరణలను, క్రూర చట్టాలను తీసుకొచ్చి అమలు చేశారు.



కె.అంజన

### రష్యా విప్లవ ప్రభావం :

వలస దేశాలలోని జాతీయోద్యమాలకు 'రష్యా విప్లవం' గొప్ప ఊపునిచ్చింది. 1917 నవంబర్ 7న రష్యాలో వి.ఐ.లెనిన్ నాయకత్వంలో బోల్షివిక్ (కమ్యూనిస్టు) పార్టీ జార్ చక్రవర్తుల పాలనను కూల్చివేసింది. ప్రపంచంలో మొదటి సోషలిస్టు రాజ్యం సోవియట్ యూనియన్ ఏర్పడింది. రష్యా విప్లవం సాధారణ ప్రజలలో అసాధారణ శక్తిసామర్థ్యాలు దాగివున్నాయని వలస దేశాల ప్రజలకది తెలియచేసింది. నిరాయుధులైన కార్మికులు, కర్షకులు తమ నియంతకు వ్యతిరేకంగా విప్లవం సాగించగలిగారంటే వలస రాజ్యాల ప్రజలు కూడా ఐక్యంగా, సంఘటితంగా స్వేచ్ఛ కోసం, స్వాతంత్ర్యం కోసం పోరాడవచ్చని తెలియచెప్పింది. ఈ ప్రభావం భారత జాతీయోద్యమం మీద ఎంతగానో పడింది.

### రాక్షస రౌలత్ చట్టం :

1919లో తీసుకొచ్చిన రౌలత్ చట్టం ద్వారా ఏ వ్యక్తినైనా ఎలాంటి విచారణ లేకుండా, కోర్టు తీర్పు చెప్పకుండానే నిర్బంధించే హక్కు ప్రభుత్వానికి కట్టబెట్టింది. 'హెబియస్ కార్పస్' హక్కుని నిలుపుదల చేసేందుకు ఈ చట్టం ద్వారా ప్రభుత్వానికి అవకాశం వచ్చింది.

మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో చేసిన వాగ్దానాన్ని విస్మరించి ప్రజాస్వామ్య విస్తరణకు బదులుగా పౌరహక్కులను కుదించివేశారు. ఈ అరాచక చట్టానికి వ్యతిరేకంగా శక్తివంతమైన ఆందోళన చెలరేగింది. అప్పుడే గాంధీజీ సహాయ నిరాకరణ, సత్యాగ్రహ కార్యక్రమాలను చేపట్టాడు. ఇతర జాతీయ వాదులతో పాటు 'రౌలత్ సత్యాగ్రహ'ను చేపట్టారు. చట్టాన్ని ఉల్లంఘించి అరెస్టులకు, శిక్షలకు సిద్ధపడతా మని ప్రజలు ప్రమాణం చేశారు. సభలు, సమావేశాలు, ఊరేగింపులు, ప్రదర్శనలు, హర్తాళ్లు, సమ్మెలు జరిగాయి. హిందూ ముస్లిం ఐక్యతా నినాదాలు మార్మోగాయి. భారత ప్రజలు ఇక ఏమాత్రం విదేశీ పాలనను అంగీకరించేలా లేరని బ్రిటిష్ పాలకులకు అర్థమైపోయింది.

అందుకే ప్రభుత్వం ప్రజాందోళనను అణచివేయాలని నిర్ణయించింది. అందులో భాగంగానే గాంధీజీని అరెస్టు చేసింది. పంజాబ్‌లో ప్రముఖ నాయకులైన సైఫుద్దీన్ కిచ్లూ, డాక్టర్ సత్యపాల్‌ను రాష్ట్రం నుంచి బహిష్కరించి రహస్య ప్రదేశానికి తీసుకెళ్లింది. దీనికి వ్యతిరేకంగా నిరసన తెలిపేందుకు పెద్ద సంఖ్యలో నిరాయుధులైన ప్రజలు అమృత్‌సర్‌లో జలియన్‌వాలా బాగ్ దగ్గరకు చేరుకున్నారు. మిలటరీ కమాండరు జనరల్ డయ్యర్ ప్రజలను భయభ్రాంతులను చేయాలనుకున్నాడు.

### కనీ వినీ ఎరుగని మారణకాండ :

ఏప్రిల్ 13. ఆదివారం. బైశాఖీ పండగ. ప్రజలు పండగరోజున జలియన్‌వాలా బాగ్‌కు అత్యంత సమీపంగా వున్న స్వర్ణ దేవాలయానికి వస్తారని బ్రిటిష్ అధికారులకు తెలుసు. ఆరోజు ఉదయం జనరల్ డయ్యర్ తన పటాలంతో పట్టణం అంతా కలియ తిరిగి తన అధికార మదాన్ని ప్రదర్శించాడు. 'పాస్ లేకుండా ఎవ్వరూ నగరం దాటడానికి లేదు. రాత్రిళ్లు 8 గంటల తర్వాత ఎవ్వరూ ఇల్లు దాటి బైటకు రావడానికి లేదు. ఒకవేళ ఎవరైనా ఆ సమయం

లో వీధుల్లో కనిపిస్తే కాల్చివేస్తారు. ఎలాంటి ప్రదర్శనలకు అనుమతి లేదు. నలుగురైదుగురు కంటే ఎక్కువ మంది కూడటం చట్ట వ్యతిరేకం....' అని చాటింపు వేయించాడు.

జలియన్‌వాలా బాగ్ 6.5 ఎకరాల స్థలంలో వుంది. మూడు వైపులా భవనాలు ఒకవైపు మాత్రమే ఇరుకైన దారి వుంటుంది. లోపలికి ప్రవేశించాలన్నా, బయటికి రావాలన్నా ఆ ఇరుకుదారే మార్గం. ఆ రోజున పండగ వేడుకలు తిలకించేందుకు వేలాదిగా పిల్లాపాపలతో ముసలివాళ్లతో మహిళలు కుటుంబ సమేతంగా అక్కడకు చేరుకున్నారు. తన సైన్యంతో చుట్టుముట్టి తుపాకులతో కాల్చమని ఆదేశాలిచ్చాడు. గుంపులు గుంపులుగా చెదిరిపోతున్న వారిని లక్ష్యంగా చేసుకుని మరీ కాల్పులు జరిపించాడు. గోడలెక్కి దూకబోయిన వారినీ కాల్పించాడు. మొత్తం 1650 రౌండ్లు కాల్పులు జరిపించాడు. అధికారిక లెక్కల ప్రకారమే 379 మంది హతులయ్యారు. 192మంది గాయపడ్డారు. మృత్యువు కరాళ నృత్యం పది నిముషాల పాటు జరిగింది. అనధికార అంచనాల ప్రకారం వెయ్యిమందికి పైగా మరణించారు. అంతకు మిక్కిలిగా గాయపడ్డారు. ఈ హత్యాకాండ తర్వాత పంజాబ్ అంతటా సైనిక చట్టం (మార్షల్ లా) ప్రకటించబడింది. ప్రజలు అత్యంత అనాగరిక, పాశవిక అత్యాచారాలకు గురయ్యారు. పంజాబులో జరిగిన ఈ దమనకాండ గురించి సమాచారం తెలియడంతో దేశం మొత్తం భయపడిపోయింది. సామ్రాజ్యవాదం, విదేశీ పాలనల ముసుగు మాటున దాగిన వికృతత్వం, కర్కశత్వం కళ్లకు కట్టాయి.

**ఇద్దరు డయ్యర్లూ నరరూప రాక్షసులే :**

పంజాబ్ చరిత్రలో జలియన్‌వాలా బాగ్ మారణకాండను రక్తాక్షరాలతో లిఖించిన నీచులు ఇద్దరు. ఒకరు పంజాబ్ లెఫ్టినెంట్ గవర్నర్ మైఖేల్ ఓ డయ్యర్. మరొకరు అమృత్‌సర్ సైనిక పటాల బాధ్యుడు జనరల్ డయ్యర్. వీరిరువురి ఆజ్ఞల మేరకు జరిగిన అకృత్యాలు మనసును ద్రవింప చేస్తాయి. అమృత్‌సర్‌లో చేపట్టిన, జరిగిన హింసాకాండకు లెఫ్టినెంట్ జనరల్‌గా ఓ డయ్యర్ బాధ్యుడు. ఆయన పూర్తి మద్దతుతోనే జనరల్ డయ్యర్ అమానవీయ చట్టాలను అమలు పరిచాడు. జలియన్ వాలా బాగ్ ఊచకోతకు ముందు వెనక వీరు సాగిన హింసాకాండ, నిర్బంధకాండ గురించి ఎంత చెప్పినా తక్కువే. తీవ్ర విమర్శల నేపథ్యంలో ఓ డయ్యర్‌ని చిన్నపాటి మందలింపుతో విధుల నుంచి తప్పించి ఇంగ్లండ్ పంపించింది బ్రిటిష్ ప్రభుత్వం. జనరల్ డయ్యర్‌కి మాత్రం ప్రశంసలు, నగదు బహుమతులతో తిరిగి వెనక్కి పంపింది. ఆ తర్వాత అక్కడే అనారోగ్యంతో మరణించాడు. లెఫ్టినెంట్ గవర్నర్ డయ్యర్‌కి ఊహించని విధంగా తుపాకి గుళ్ల రుచి చూపించాడు ఉద్ధమ్ సింగ్.

**నిరసనలు ... నిషేధాలు :**

జలియన్‌వాలా బాగ్ ఘోర ఉదంతం మిగతా ప్రపంచానికి తెలియడానికి చాలా కాలమే పట్టింది. మే 22న గాని ఈ దుర్వార్త బెంగాల్ చేరలేదు. గాంధీజీకి జూన్‌లో తెలిసింది. ఘటనలో చోటు చేసుకున్న హింసాకాండను నిరసిస్తూ ఎన్నో వందలు వేల పాటలు, కవితలు, నాటికలు, నాటకాలు, చిన్న కథలు వెలువడ్డాయి. 'భారత కోకిల' సరోజినీ నాయుడు రచించిన కవితతో పాటు ఎన్నో రచనలను బ్రిటిష్ ప్రభుత్వం నిషేధించింది. ప్రభుత్వం తనకు ఇచ్చిన నైట్‌హుడ్ బిరుదును విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్ త్యజించాడు.

భారతదేశ స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటం చరిత్రలో నిలిచిపోయేంతటి ఘనమైన పోరాటం. ఈ పోరాటం సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా హిందూ ముస్లిం సిక్కులు ధనిక పేదలను ఏకం చేసింది. ఈ పోరాటం సామాన్య ప్రజలు కూడా తమ శక్తిసామర్థ్యాలేంటో తెలుసుకునేందుకు దోహద పడింది. ఏప్రిల్ 13న జరిగిన మారణకాండ స్వతంత్ర పోరాట స్ఫూర్తిని రెట్టింపు చేసింది. బ్రిటిష్ అణచివేతను, దోపిడీని నిరసించి దేశం కోసం తమ ప్రాణాలొడ్డిన వారు కోరుకున్నదొకటే. వారు కలలు కన్న లౌకిక, మానవతావాద భారత దేశాన్ని సాధించడమే మనం వారికి అందించే నిజమైన నివాళి. ☯

## దేశ ప్రథమ లోక్‌పాల్‌గా జస్టిస్ పి.సి.ఘోష్



సుప్రీంకోర్టు మాజీ న్యాయ మూర్తి పి.సి.ఘోష్ చైర్మన్‌గా దేశ ప్రథమ లోక్‌పాల్ ఏర్పాటైంది. మార్చి 22న చైర్మన్‌గా పినాకి చంద్రఘోష్‌తో రాష్ట్రపతి రామనాథ్ కోవింద్ ప్రమాణ స్వీకారం చేయించారు. వీరితోపాటు లోక్‌పాల్ జ్యుడీషియల్ సభ్యులుగా దిలీప్ బీభోన్స్‌లే, జస్టిస్ ప్రదీప్‌కుమార్ హోహంతి, జస్టిస్ అభిలాషకుమారి, అజయ్‌కుమార్ త్రిపాఠీ, నాన్‌జ్యుడీషియల్ సభ్యులుగా అర్చన రామసుందరం, దినేష్ కుమార్, మాజీ ఐ.ఆర్. ఎన్. మహేందర్‌సింగ్, మాజీ ఐఏఎస్ చంద్రజిత్ ప్రసాద్ గౌతమ్‌లు నియమితులైనారు.

కేంద్ర, రాష్ట్ర స్థాయిలోని అవినీతి కేసులను పరిష్కారానికై లోక్‌పాల్, లోకాయుక్తను ఏర్పాటు కోసం 2013లో పార్లమెంట్ బిల్లు ద్వారా 2014 జనవరి 1న రాష్ట్రపతి ఆమోదంతో చట్టం చేయబడింది. లోక్‌పాల్ చైర్మన్‌తో పాటు మరో 8మంది సభ్యులుంటారు. కనీసం 50శాతం సభ్యులు ఎస్‌సి, ఎస్‌టి, ఓబిసి, మైనార్టీ మహిళా వర్గాల వారై ఉండాలి. పదవీకాలం ఐదేళ్ళు లేదా 70 ఏళ్ల వయస్సు, చైర్మన్‌కు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తితో సమానంగా, సభ్యులకు సుప్రీంకోర్టు న్యాయమూర్తికి సమానమైన జీత భత్యాలుంటాయి.

ప్రధానమంత్రితో సహా ప్రజాప్రతినిధులు ఉన్నాధికారుల అవినీతి, ఆరోపణలపై విచారణ జరిపే విస్తృత అధికారాలు లోక్‌పాల్‌కు ఉంటాయి.

# చదువుల గురించి ఐన్‌స్టీన్

ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ ఎంత గొప్ప సైన్టిస్టో మనకు తెలుసు. చదువు గురించి ఐన్‌స్టీన్ వెల్లడించిన అభిప్రాయాలు ఎంతో విలువైనవి. అందరూ తెలుసుకోదగ్గవి.

అన్నిరకాల చదువులు పూర్తి చేసుకొని చిన్నచిన్న ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తున్న కాలంలో జర్మనీ ప్రభుత్వానికి పిల్లల చదువుల గురించి పరీక్షల గురించి మొట్టమొదట ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ ఉద్వేగభరితమైన విజ్ఞప్తి చేశాడు.

పాఠశాల చివరి పరీక్షలు చాలా కష్టంగా ఉన్నాయని వాటిని తప్పని సరిగా రాయమని విద్యార్థులను బలవంతం చేయవద్దని కోరాడు. దినైట్ మేరీ (పీడకల) అనే శీర్షికతో జర్మనీలోని ఒక ప్రముఖ పత్రికలో 1917 క్రిష్టమస్ రోజున ఈ విజ్ఞప్తి ప్రచురించ బడింది.

ఐన్‌స్టీన్ పరీక్షలపై దండెత్తడానికి రెండు కారణాలు పేర్కొన్నాడు. (1) పరీక్షలవల్ల విద్యార్థికి ఎలాంటి ప్రయోజనం కలుగదు. (2) పరీక్షలు విద్యార్థికి హాని చేస్తాయి. విద్యార్థి పరిపక్వతను సామర్థ్యాన్ని గురువు చదువు చెప్పినంతకాలం లెక్కిస్తూ పోవాలే తప్ప ఏదో హడావిడిగా అప్పటికప్పుడు తయారై రాసే చివరి పరీక్షల ఆధారంగా లెక్కించకూడదు. హానికరం అనేందుకు మరో రెండు కారణాలు పేర్కొన్నాడు. (1) తన భవిష్యత్తు ఆ పరీక్ష ఫలితంపై ఆధారపడి వుంటుందని తెలిసి అలాంటి పరీక్ష రాసేందుకు భయపడతాడు. (2) ఎన్నో విషయాలు గుర్తుంచుకోవలసిన వత్తిడితో ఆరోగ్యం దెబ్బ తింటుంది. ఆ తర్వాత అది జీవితంలో పీడకలకు దారితీస్తుంది.



సి.వి. కృష్ణయ్య
జనవిజ్ఞాన వేదిక

విద్యార్థి స్కూలు నుండి వెళ్ళవలసిన చివరి సంవత్సరంలో బోధనాస్థాయి తగ్గిపోతుంది. ఎందుకంటే టీచర్లు బోధనపై శ్రద్ధ తగ్గి విజ్ఞానం అందించడానికి బదులు పై పైన చెప్పిందే చెప్పి అధికంగా మార్కులు సంపాదించే పద్ధతిపైన కృషి చేస్తారు. ఈ కారణాలవల్ల విద్యార్థుల కుతుహలాన్ని వ్యక్తిత్వభావనలను దెబ్బతీస్తాయని అంటాడు ఐన్‌స్టీన్. విజ్ఞానాన్ని గురించి ఒక అద్భుతమైన సత్యాన్ని వెల్లడించాడు.

"బడిలో చదువుకొన్నదంతా మరిచిపోయిన తర్వాత ఏది మిగిలి వుంటుందో అదే జ్ఞానం" అన్నాడు. నిజమేగదా! మరిచిపోయేది జ్ఞానం ఎలా అవుతుంది. ఏది బలవంతంగా గుర్తుపెట్టుకున్నారో అదంతా మరచిపోక తప్పదు. మరి మనం పరీక్షల్లో సంపాదించిన మార్కులకు ఏమి విలువ ఉంది.

ప్రపంచంలో ఆల్బర్ట్ ఐన్‌స్టీన్‌లాంటి మేధాశక్తి గల్గినవారు మరెవ్వరు లేరని చెప్పవచ్చు. ఇంత గొప్పవాడు కూడా విద్యార్థిగా బడిలో, చదువులతో, టీచర్లతో ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. చాలా బాధపడ్డాడు.

ఐన్‌స్టీన్‌కు పుట్టిన రెండున్నర సంవత్సరాల వరకు ఒక్కమాట రాలేదు. ఆ తర్వాత 9 సం॥ల వరకు కొద్దికొద్దిగా మాట్లాడడం నేర్చుకొన్నాడేగాని ధారళంగా మాట్లాడలేకపోయాడు.

7వ సంవత్సరం రాగానే బడిలో చేర్చారు. చాలా నిధానంగా నేర్చుకునేవాడు. టీచర్లు అతని పరిస్థితి చూసి మానసిక వికలాంగుడు అన్నారు.

కాలేజీ రోజుల్లో కూడా ఆ చదువులు ఆ బడి పరిస్థితులు నచ్చేవి కావు. ఎక్కువగా క్లాసులు ఎగ్గొట్టే వాడు. మొత్తం తరగతి విద్యార్థులను చెడగొట్టుతున్నాడని క్రమశిక్షణలేని విద్యార్థి అని అధ్యాపకులు ఐన్‌స్టీన్‌ను మందలించేవారు. స్నేహితుల నోడ్సు తీసుకొని ఉపయోగించుకొనే వాడు.

ఐన్‌స్టీన్ తాను మధ్యమస్థాయి విద్యార్థిని అంటాడు. శ్రద్ధగా క్లాసులో కూర్చుని చెప్పినదాన్ని వినడం నోడ్సు రాసుకోవడం, వాటినే నేర్చుకోవడం వంటి విషయాలు నేను చేయలేకపోయేవాడినన్నాడు.

"స్ఫూర్తిదాయకంగా, ఉల్లాసంగా లేని యాంత్రికమైన చదువులు నాకు ఒంటబట్టవు. అసలే నేను మాటలకు తడుముకొంటాను. జ్ఞాపక శక్తిమీద ఆధారపడి గడగడ చెప్పడంకంటే శిక్ష అనుభవించడానికే నేను సిద్ధపడేవాడిని" అన్నాడు.

ప్రాథమిక తరగతులు చదువుతున్నప్పుడు టీచర్లు అడిగే ప్రశ్నలకు వెంటనే సమాధానాలు చెప్పలేకపోవడం వలన చేతులుమీద బెత్తంతో కొట్టేవాళ్లు.

ప్రణాళికా బద్ధంగా అధ్యయనానికి అంగీకరించే వాడుకాదు. సిద్ధాంతానికీ ప్రయోగానికీ మధ్య విడదీయరాని బంధం ఉండాలని కోరుకోవడం వలన బట్టీపట్టకుండా ఉపయోగపడింది.

తొమ్మిదేళ్ళకుగాని సరిగ్గా మాట్లాడలేని ఒక బాలుడు, మానసిక వికలాంగుడిగా టీచర్లచేత ముద్రవేయించుకొన్న ఒక పిల్లవాడు, వెంటనే జవాబులు చెప్పలేక టీచర్ల చేత కొట్టించుకొన్న ఒక విద్యార్థి, క్రమశిక్షణ లేని ఒక అల్లరి విద్యార్థిగా అధ్యాపకులచేత తిట్టించుకొన్న యువకుడు భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తగా అవతరిస్తాడని ఊహించి ఉండరు.

భౌతిక శాస్త్రంలో గొప్ప ఆవిష్కరణలు చేస్తాడని ప్రకృతి సూత్రాలను కనుగొంటాడనీ, నోబెల్ ప్రైజు సంపాదిస్తాడని ఆ బడి, ఆ టీచర్లు కలలోకూడా ఆలోచించి ఉండరు.

ఎవరైనా ఒక విద్యార్థి ప్రత్యేకంగా కన్పిస్తే చాలు టీచర్లందరికీ కబుర్లు చెప్పుకోడానికి ఆ విద్యార్థి ఒక వస్తువుగా మారిపోతాడు.

వరుసలో లేకుండా పక్కన మొలచిన మొక్కను పెరికి వరుసలో నాటే దాకా నిద్రపోం అది చచ్చిపోతుందని తెలిసినాసరే.

ఈ సృష్టిలో అత్యున్నతమైన పదార్థం ఏదైనా ఉన్నదంటే అది మానవుడి మెదడే. దాన్నుండి వచ్చే ఆలోచనా తరంగాలను ఎవరూ నియంత్రించలేరు. కనుకనే అది విభిన్నంగా సృజనాత్మకంగాను ఆలోచించకల్గుతున్నది. ఇలా ఆలోచించబట్టే ఈ భూమి మీద మానవడు ఇన్ని అద్భుతాలు సృష్టించాడు.

అలాంటి మెదడును "నువ్వు ఈ గంటలో ఇది చెయి రేపు 12 గంటలకు ఇది నేర్చుకో అంటూ ప్రణాళికలు రచించి నిర్బంధిస్తే ఏం జరుగుతుంది? నేర్చుకోవడం మాని స్వేచ్ఛ కోసం పోరాటం చేస్తుంది. మన క్లాస్‌రూపంలో పిల్లలు చేసేది ఇదే. ఈ సంగతి ఆ పిల్లలకు కూడా తెలియదు. వారికి అసంతృప్తిగా విసుగ్గా మాత్రమే ఉండడం తెలుసు. ఆలోచించి అర్థం చేసుకోలేరుగాబట్టి కంఠస్థం చేస్తారు. పరీక్షలు రాసి మరిచిపోతారు. మరి బడిలో ఇన్నాళ్లు సంపాదించిన జ్ఞానం ఏమైంది. అది శూన్యమేగదా!

సమాజంలో ఇన్ని గొడవలకు, ఇంత అస్తవ్యస్త పరిస్థితులకు పసితనంలో పిల్లల్ని సృజనాత్మకంగా ఆలోచించనీయకుండా చేసిన బడే కారణం అని తెలుసుకునే రోజు తప్పకవస్తుంది. మనిషి సృజనాత్మకంగా ఆలోచిస్తాడు. సత్యమేదో తెలుసుకుంటాడు.

# రాజావారి స్కూల్

ఇటీవల నేను రాజస్థాన్ వెళ్ళివచ్చాను. అక్కడొక స్కూలు చూసాను. అది జయపూర్‌కు 120 కి.మీ. దూరంలో ఉంది. చుట్టూ చిన్నచిన్న కొండలు. మధ్యలో పాతకాలం నాటి కోట. ఆ కోటలోనే ఉంది నేను చూసిన స్కూలు. ప్రస్తుతం అక్కడ స్కూలుతో పాటు ఒక విద్యా పరిశోధనా కేంద్రం కూడా ఉంది.

దాన్ని జయపూర్ రాజవంశానికి చెందిన రాజారణధీర్ ప్రతాప్ సింగ్ గారు నడుపుతున్నారు. ఈ స్కూల్ ఏ ఉద్దేశ్యంతో స్థాపించారో, ఇప్పటివరకు ఏమి చేసారో వివరంగా తెలుసుకోవడం జరిగింది. ఈ స్కూలు గురించి తెలుసుకొన్న విషయాలు నాకు చాలా ఆసక్తి కల్గించాయి.

రాజా వారికి ఈ స్కూలు పెట్టాలనే ఆలోచనరాగానే అనేక దేశాలు తిరిగి స్వయంగా అక్కడ విద్యా వ్యవస్థలను పరిశీలించి వచ్చారు. భారతదేశానికి ఆ విదేశీ విద్యా పద్ధతులు ఉపయోగపడవని విశ్వసించి ఈ కోటలో ఒక విద్యా పరిశోధనా కేంద్రాన్ని నెలకొల్పారు. పిల్లల మనోవిజ్ఞాన శాస్త్రంలో (చైల్డ్ సైకాలజీలో) బోధనా శాస్త్రంలోను (టీచింగ్ మెథడాలజీలో) నిష్ణాతులైన పాతికమంది విద్యా పరిశోధకులను ఎంపిక చేసి పని అప్పగించారు. వాళ్లు రెండు సంవత్సరాలు పరిశోధించి నూతన బోధనా పద్ధతులను, సరికొత్త సిలబస్‌ను రూపొందించారు.

బోధనలో వారు కొనుగొన్న గొప్ప విషయం ఏమిటంటే పాఠాలు వింటున్నప్పుడుగాని, స్వయంగా చదువుకొంటున్నప్పుడుగాని పిల్లల్లో ఎలాంటి స్పందనలు కలగడం లేదనీ, మొద్దుబారిపోయారని తేల్చారు. అందువల్ల మొదట స్పందనలను మేలుకొల్పి, పిల్లల్ని ఉత్తేజితుల్ని చేయాలని నిర్ణయించారు. ఇందుకోసం బడిలో చేరిన మొదటి మూడు నెలలు పాఠాలు పక్కనబెట్టి అణగారిపోయిన స్పందనలు మేలు కొల్పాలని సంకల్పించారు. అయితే ఈ సిద్ధాంతంతో పదిమంది విద్యావేత్తలు విభేదించారు. మనం బోధించే పద్ధతినిబట్టి స్పందనలు ఉంటాయిగాని ప్రత్యేకంగా స్పందనలు నేర్పించడం అశాస్త్రీయ మన్నారు. ఈ పరీక్షల కోసం మార్కులకోసం చదవడం వలన చదువులో ఎలాంటి ఆనందం పొందడం లేదనీ అందుకే స్పందనలు అణగారిపోయాయని కాబట్టి విద్యార్థి కేంద్రంగా బోధన జరగాలని అన్నారు.

అలాగే సిలబస్ విషయంలోను కొన్ని నిర్ణయాలు చేశారు. భారతీయులు అద్భుతమైన మేధావులని మానవ మెదడు ఎంతటి విజ్ఞానమైనా నిల్వచేసుకోగలదనీ తేల్చారు. సిలబస్‌ను మరికొంత పెంచి కనీసం 6వ తరగతి పిల్లలకు 8వ తరగతి సిలబస్‌ను చెప్పాలని 3వ తరగతి పిల్లలకు 6వ తరగతి సిలబస్ చెప్పాలని నిర్ణయించారు. కాని కొంతమంది విద్యావేత్తలు దీనితో విభేదించి ప్రాథమిక తరగతుల వరకు చదవడం రాయటం వస్తే చాలనీ, సిలబస్ బాగా తగ్గించాలని చెప్పారు. ఈ బోధనా పద్ధతులను వ్యతిరేకించి 20మంది విద్యా వేత్తలు మూర్ఖులవద్ద మేము పనిచేయలేమంటూ రాజా వారిని వదలిపెట్టి వెళ్ళారు. నేను వెళ్ళినప్పుడు బాగా వృద్ధులైన ఐదుమంది మాత్రమే ఉన్నారు.

అసలు విషయానికొద్దాం. మొత్తం అన్నీ సిద్ధం చేసుకొని 50మంది టీచర్లను ఎన్నికచేసి ఏడాదిపాటు శిక్షణ ఇచ్చారు. మొదటి దఫాగా 500మంది పిల్లల్ని చేర్చుకొని పాఠాలు మొదలు పెట్టారు. మొదటి మూడు నెలలు పంచ స్పందనలు (1) నవ్వడం (2) ఏడ్వడం (3) భయపడడం (4) కోపపడడం (5) ఆశ్చర్యపోవడం – వీటిని నేర్పించారు. ఇందుకోసం రకరకాల పద్ధతులు ఉపయో గించారు. దండన ఎక్కువ ఉపయోగపడిందని తెలియ జేశారు. నేను ఆశ్చర్యపోయాను. కొట్టి ఎలా నవ్వించారా? అని అడిగాను. “పాఠాలు చెప్పించుకొని బాధపడడం కంటే కొట్టించుకొని నవ్వడం మేలుగదా అన్నారట పిల్లలు. ఏమైతేనేమి మూడు నెలలు పిల్లలు ఆనందంగా ఏడ్వడం, కోప్పడడం, భయపడడం, ఆశ్చర్యపోవడం, నవ్వడం నేర్చుకున్నారు.

నాలుగో నెల్లో పాఠాలు మొదలు పెట్టారు. కాని పిల్లలు పాఠాలు వినకుండా మాకు స్పందనల క్లాసులే కావాలని గోల చేశారు. దీంతో వారానికి ఒక రోజు పూర్తిగా స్పందనల రోజుగా నిర్ణయించి ప్రతి రోజూ ఏదో ఒక స్పందన పీరియడు ఉండేటట్లు టైం టేబుల్ మార్చారు.

కాని పిల్లలు మాత్రం ఆ స్పందనల నుండి బయటకు రాలేక నానా భీభత్సం సృష్టించారట. ఊరకూరకనే ఏడ్వడం, కోప్పడడం, అంతలోనే నవ్వడం చేయసాగారట. రాత్రులు భయపడి పరుగులు దీయడం పెద్దగా ఏడ్వడం చేసేవారట. దాంతో పిల్లల్ని కొద్దికాలం ఇంటికి పంపితే మంచిదని నిర్ణయించి అందరినీ ఒక వారం రోజులు ఇళ్లకు పంపించారు.

ఇళ్లల్లో పిల్లల పిచ్చి చేష్టలు చూసి తల్లిదండ్రులు భయపడిపోయి డాక్టర్ల దగ్గరకు తీసుకుని వెళ్ళి వైద్యం చేయించారు. కొంతమందిని ఏకంగా పిచ్చాసిపత్రుల్లో చేర్పించారట. తల్లిదండ్రులు పిల్లల్ని తిరిగి రాజా వారి స్కూలుకు పంపమని భీష్మించుకొన్నారు. దాంతో రాజావారి స్కూలు విషాదాంతంగా మూతబడింది.

అయితే రాజావారి పట్టుదల చాలా గొప్పది. కొంచెం మోతాదు ఎక్కువై బెడిసికొట్టిందిగాని లేకపోతే అద్భుతమైన ఫలితం పొందే వారమని సర్దిచెప్పుకొని సరిక్రొత్త ప్రణాళిక రూపొందించారు.

భారతంలో అభిమన్యుడిని ఆదర్శంగా తీసుకొని తల్లి గర్భంలో బిడ్డ ఉండగానే నేర్పించగల్గితే అద్భుత ఫలితం సాధించవచ్చని నిర్ణయించారు. గర్భవతులైన స్త్రీలు ఎందుకు ఒప్పుకొంటారు? దీనికి

**(తరువాయి 16వ పేజీలో)**

## BIENNEL ELECTIONS TO THE ANDHRA PRADESH LEGISLATIVE COUNCIL - FROM EAST-WEST GODAVARI GRADUATE'S CONSTITUENCY, 2019
## RESULT OF COUNTING- TABLE WISE CONSOLIDATION SHEET

| S. No | Name of the Unit | Round 1 | Round 2 | Round 3 | Round 4 | Round 5 | Round 6 | Round 7 | Round 8 | Round 9 | Round 10 | Round 11 | Round 12 | Round 13 | Round 14 | Round 15 | Round 16 | Round 17 | Round 18 | Round 19 | Round 20 | Round 21 | Round 22 | Round 23 | Round 24 | Round 25 | Round 26 | Round 27 | Round 28 | No. Votes secured |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Dr. Adidela Rajababu | 28 | 62 | 30 | 32 | 35 | 40 | 56 | 49 | 28 | 54 | 63 | 42 | 50 | 45 | 56 | 43 | 50 | 48 | 59 | 42 | 47 | 50 | 47 | 55 | 47 | 35 | 55 | 19 | 1267 |
| 2 | Ambedkar Didde | 220 | 267 | 231 | 222 | 184 | 236 | 201 | 224 | 242 | 266 | 322 | 325 | 262 | 329 | 432 | 268 | 430 | 308 | 250 | 280 | 376 | 289 | 395 | 323 | 350 | 370 | 346 | 138 | 8086 |
| 3 | Adabala Venkateswara Rao | 30 | 18 | 31 | 31 | 29 | 30 | 35 | 27 | 33 | 25 | 25 | 30 | 34 | 14 | 21 | 19 | 24 | 18 | 23 | 29 | 21 | 20 | 15 | 18 | 20 | 13 | 20 | 9 | 662 |
| 4 | Anand Prakash Chellam | 6 | 71 | 23 | 5 | 29 | 8 | 10 | 20 | 18 | 22 | 25 | 23 | 14 | 12 | 21 | 5 | 17 | 14 | 38 | 25 | 39 | 48 | 32 | 51 | 33 | 20 | 19 | 5 | 653 |
| 5 | Inakoti Kumar Ramjee | 13 | 10 | 9 | 7 | 12 | 14 | 12 | 13 | 11 | 10 | 10 | 15 | 11 | 9 | 8 | 15 | 17 | 15 | 12 | 14 | 13 | 4 | 11 | 8 | 9 | 16 | 12 | 7 | 317 |
| 6 | Illa Venkateswara Rao (IV) | 3596 | 3487 | 3579 | 3470 | 3740 | 3675 | 3668 | 3601 | 3629 | 3443 | 3432 | 3566 | 3578 | 3674 | 3362 | 3812 | 3588 | 3562 | 3472 | 3421 | 3329 | 3521 | 3729 | 3392 | 3650 | 3946 | 3736 | 1535 | 98193 |
| 7 | N.M.Rushi | 13 | 10 | 29 | 8 | 17 | 16 | 14 | 8 | 14 | 6 | 27 | 27 | 27 | 26 | 28 | 15 | 29 | 31 | 29 | 43 | 30 | 24 | 25 | 19 | 24 | 42 | 36 | 11 | 628 |
| 8 | Hipno Kamalakar (Grandhi Ramesh) | 26 | 18 | 26 | 16 | 28 | 21 | 28 | 15 | 13 | 39 | 20 | 27 | 28 | 25 | 25 | 22 | 27 | 36 | 19 | 36 | 14 | 28 | 16 | 21 | 27 | 19 | 21 | 13 | 654 |
| 9 | Kandregula Narasimham | 6 | 8 | 19 | 16 | 7 | 7 | 7 | 3 | 9 | 3 | 7 | 4 | 7 | 8 | 3 | 5 | 11 | 7 | 3 | 16 | 16 | 9 | 5 | 7 | 5 | 8 | 21 | 4 | 231 |
| 10 | Kotipalli Ayyappa | 106 | 178 | 134 | 88 | 109 | 95 | 119 | 99 | 106 | 157 | 177 | 238 | 158 | 165 | 177 | 147 | 164 | 148 | 123 | 214 | 204 | 170 | 161 | 167 | 176 | 221 | 183 | 66 | 4250 |
| 11 | Ganta Nageswara Rao | 3 | 12 | 2 | 6 | 4 | 4 | 5 | 10 | 6 | 9 | 9 | 7 | 7 | 11 | 15 | 3 | 22 | 15 | 8 | 10 | 27 | 14 | 18 | 20 | 19 | 15 | 16 | 7 | 304 |
| 12 | Gadde Veera Venkata Satyanarayana | 6 | 3 | 1 | 8 | 3 | 11 | 9 | 2 | 9 | 1 | 6 | 2 | 13 | 7 | 6 | 11 | 3 | 8 | 8 | 1 | 5 | 3 | 5 | 5 | 2 | 3 | 1 | 1 | 143 |
| 13 | Gadiraju Satyanarayana Raju | 95 | 160 | 118 | 57 | 24 | 18 | 31 | 96 | 38 | 153 | 49 | 63 | 29 | 38 | 55 | 27 | 75 | 96 | 90 | 136 | 130 | 189 | 74 | 173 | 120 | 51 | 55 | 15 | 2255 |
| 14 | Dr. G.Giribabu | 17 | 10 | 13 | 8 | 9 | 8 | 15 | 29 | 14 | 36 | 23 | 24 | 28 | 25 | 38 | 28 | 45 | 17 | 30 | 36 | 35 | 21 | 44 | 29 | 32 | 22 | 36 | 18 | 690 |
| 15 | Chinababu Kanumilli | 33 | 80 | 53 | 61 | 71 | 53 | 74 | 74 | 76 | 36 | 87 | 83 | 83 | 85 | 160 | 35 | 104 | 104 | 122 | 131 | 171 | 150 | 131 | 139 | 125 | 96 | 150 | 58 | 2625 |
| 16 | Chinimilli Ganapathi Rao | 3 | 32 | 9 | 1 | 7 | 2 | 6 | 19 | 11 | 7 | 2 | 3 | 5 | 6 | 7 | 6 | 9 | 13 | 12 | 13 | 15 | 18 | 3 | 14 | 7 | 0 | 7 | 1 | 238 |
| 17 | Chikurumilli Kiran Kumar | 3 | 3 | 6 | 3 | 4 | 0 | 2 | 5 | 4 | 8 | 2 | 1 | 2 | 8 | 10 | 7 | 3 | 6 | 2 | 5 | 1 | 8 | 7 | 1 | 4 | 6 | 7 | 1 | 119 |
| 18 | Jagarlamudi Sivakrishna Chowdary | 2 | 1 | 2 | 4 | 6 | 6 | 3 | 5 | 3 | 3 | 11 | 13 | 12 | 3 | 16 | 4 | 9 | 6 | 17 | 6 | 13 | 12 | 10 | 9 | 9 | 10 | 6 | 4 | 205 |
| 19 | Thentu Satyanarayana | 41 | 29 | 20 | 41 | 31 | 28 | 47 | 30 | 56 | 22 | 51 | 20 | 22 | 29 | 29 | 30 | 21 | 37 | 38 | 32 | 27 | 39 | 17 | 35 | 41 | 36 | 22 | 8 | 879 |
| 20 | Thotapalli Sheetal | 5 | 2 | 16 | 11 | 10 | 9 | 10 | 13 | 5 | 5 | 7 | 11 | 14 | 9 | 14 | 12 | 10 | 14 | 3 | 8 | 17 | 7 | 15 | 4 | 8 | 10 | 15 | 21 | 285 |
| 21 | Thota Ramakrishna Rao | 5 | 67 | 16 | 4 | 13 | 4 | 9 | 8 | 14 | 26 | 20 | 9 | 10 | 5 | 11 | 26 | 16 | 13 | 18 | 19 | 22 | 29 | 16 | 18 | 12 | 11 | 10 | 5 | 436 |
| 22 | Devadanam Thodeti | 6 | 8 | 7 | 8 | 18 | 19 | 14 | 8 | 8 | 12 | 5 | 6 | 9 | 13 | 4 | 12 | 10 | 3 | 15 | 18 | 5 | 12 | 4 | 9 | 4 | 2 | 6 | 4 | 249 |
| 23 | Nallamilli Sesha Reddy | 1584 | 1485 | 1583 | 1775 | 1535 | 1611 | 1499 | 1493 | 1532 | 1622 | 1535 | 1326 | 1453 | 1377 | 1252 | 1341 | 1210 | 1313 | 1430 | 1365 | 1291 | 1332 | 1177 | 1385 | 1121 | 952 | 1071 | 474 | 38124 |
| 24 | Nakuri Sateesh | 3 | 4 | 1 | 4 | 4 | 5 | 4 | 3 | 8 | 3 | 3 | 6 | 4 | 4 | 3 | 3 | 4 | 6 | 9 | 11 | 4 | 8 | 5 | 13 | 19 | 5 | 6 | 1 | 153 |
| 25 | Pasagadagula Prithviraj | 3 | 3 | 2 | 3 | 4 | 1 | 6 | 3 | 1 | 3 | 4 | 4 | 4 | 5 | 6 | 4 | 2 | 3 | 5 | 1 | 5 | 1 | 1 | 1 | 4 | 0 | 2 | 1 | 82 |
| 26 | Pikki Nagendra | 11 | 9 | 11 | 11 | 8 | 4 | 6 | 16 | 11 | 15 | 28 | 15 | 13 | 23 | 37 | 9 | 17 | 13 | 16 | 14 | 33 | 9 | 27 | 20 | 24 | 27 | 58 | 22 | 507 |
| 27 | Bandaru Venkata Padmarao | 26 | 44 | 22 | 9 | 10 | 3 | 6 | 12 | 11 | 13 | 5 | 11 | 11 | 11 | 36 | 3 | 7 | 14 | 12 | 22 | 20 | 24 | 20 | 20 | 12 | 18 | 25 | 10 | 437 |
| 28 | Bandaru Satyanarayana Murthy | 17 | 15 | 18 | 12 | 17 | 15 | 15 | 6 | 16 | 10 | 13 | 23 | 13 | 14 | 14 | 16 | 15 | 19 | 12 | 13 | 21 | 16 | 16 | 10 | 10 | 21 | 11 | 7 | 405 |
| 29 | Bathula Peddiraju | 4 | 12 | 9 | 3 | 4 | 3 | 5 | 8 | 1 | 2 | 3 | 0 | 6 | 1 | 7 | 5 | 6 | 7 | 5 | 2 | 4 | 2 | 6 | 6 | 7 | 3 | 5 | 2 | 128 |
| 30 | Bikkina Man Mohan Chowdary | 2 | 3 | 2 | 1 | 4 | 6 | 5 | 3 | 3 | 4 | 4 | 10 | 4 | 6 | 11 | 1 | 15 | 2 | 8 | 9 | 16 | 2 | 14 | 15 | 10 | 15 | 13 | 11 | 199 |
| 31 | Busim V.V.Satyanarayana | 2 | 4 | 1 | 5 | 2 | 5 | 4 | 4 | 6 | 1 | 5 | 4 | 6 | 4 | 3 | 2 | 2 | 2 | 3 | 4 | 3 | 4 | 6 | 0 | 2 | 5 | 5 | 4 | 98 |
| 32 | Dr. Boddu Suvarna Kumar | 13 | 5 | 11 | 9 | 8 | 10 | 10 | 15 | 6 | 10 | 4 | 6 | 20 | 11 | 2 | 14 | 3 | 7 | 10 | 3 | 0 | 3 | 5 | 1 | 2 | 0 | 2 | 2 | 192 |
| 33 | Bodapati Nageswara Rao | 3 | 2 | 4 | 5 | 9 | 4 | 10 | 8 | 7 | 7 | 9 | 5 | 8 | 7 | 7 | 5 | 7 | 4 | 5 | 7 | 7 | 5 | 5 | 5 | 6 | 3 | 6 | 2 | 162 |
| 34 | Murarji Raju Ganji | 0 | 2 | 3 | 0 | 0 | 0 | 1 | 1 | 5 | 1 | 1 | 5 | 1 | 2 | 2 | 17 | 1 | 2 | 3 | 2 | 3 | 3 | 14 | 0 | 5 | 1 | 1 | 0 | 76 |
| 35 | Dr. Mrunalini Jonnada | 137 | 70 | 79 | 114 | 107 | 93 | 102 | 109 | 124 | 89 | 81 | 88 | 95 | 84 | 103 | 70 | 80 | 86 | 75 | 86 | 68 | 71 | 51 | 66 | 63 | 65 | 78 | 41 | 2375 |
| 36 | Yarramilli Subbarayudu | 7 | 21 | 7 | 4 | 10 | 3 | 6 | 3 | 12 | 4 | 7 | 4 | 8 | 5 | 15 | 4 | 9 | 6 | 11 | 2 | 6 | 14 | 5 | 5 | 9 | 9 | 8 | 3 | 207 |
| 37 | Dr. Racharla Nageswara Rao | 18 | 10 | 32 | 31 | 24 | 26 | 23 | 30 | 30 | 10 | 17 | 30 | 21 | 28 | 34 | 38 | 18 | 18 | 23 | 26 | 25 | 9 | 14 | 24 | 22 | 24 | 24 | 12 | 641 |
| 38 | Ravi Veera Venkata Murali Srinivas | 41 | 98 | 49 | 28 | 25 | 25 | 43 | 44 | 46 | 51 | 67 | 41 | 55 | 44 | 34 | 50 | 48 | 53 | 73 | 109 | 97 | 121 | 71 | 117 | 89 | 54 | 59 | 22 | 1654 |
| 39 | Dr. P.Vamsi Krishna Raju | 31 | 23 | 25 | 40 | 33 | 33 | 23 | 30 | 27 | 35 | 27 | 16 | 32 | 27 | 11 | 36 | 17 | 21 | 34 | 22 | 10 | 13 | 15 | 6 | 24 | 24 | 13 | 8 | 656 |
| 40 | T.K.Visweswara Rao | 180 | 133 | 200 | 221 | 213 | 202 | 196 | 213 | 184 | 173 | 143 | 201 | 207 | 229 | 225 | 191 | 206 | 189 | 254 | 186 | 171 | 130 | 140 | 186 | 171 | 160 | 182 | 73 | 5159 |
| 41 | Veeravalli Srinivas | 7 | 18 | 12 | 7 | 4 | 2 | 5 | 12 | 5 | 11 | 10 | 14 | 4 | 8 | 9 | 5 | 4 | 8 | 14 | 9 | 18 | 16 | 10 | 18 | 19 | 7 | 3 | 3 | 262 |
| 42 | B.V.Sri Rama Murthy | 5 | 5 | 5 | 4 | 5 | 11 | 8 | 4 | 5 | 3 | 6 | 16 | 2 | 4 | 6 | 6 | 3 | 9 | 4 | 4 | 3 | 4 | 8 | 3 | 3 | 2 | 4 | 3 | 145 |
| 43 | Sri Rama Reddy Velagala | 3 | 7 | 3 | 3 | 2 | 4 | 2 | 2 | 8 | 3 | 3 | 4 | 3 | 3 | 3 | 3 | 5 | 3 | 8 | 18 | 2 | 9 | 4 | 12 | 4 | 3 | 4 | 2 | 130 |
| 44 | Shaik Gouse Mohiddin | 11 | 12 | 7 | 17 | 16 | 11 | 6 | 8 | 11 | 5 | 10 | 6 | 16 | 17 | 11 | 15 | 18 | 13 | 15 | 14 | 13 | 14 | 20 | 11 | 13 | 12 | 7 | 9 | 338 |
| 45 | Sangam Krishna | 10 | 9 | 4 | 2 | 7 | 9 | 5 | 6 | 8 | 5 | 15 | 37 | 29 | 11 | 8 | 7 | 3 | 4 | 13 | 3 | 10 | 23 | 10 | 18 | 6 | 7 | 13 | 6 | 288 |
| 46 | Siringi Ratna Kumar | 54 | 92 | 87 | 77 | 73 | 56 | 71 | 58 | 66 | 62 | 73 | 106 | 87 | 87 | 102 | 86 | 126 | 87 | 93 | 91 | 123 | 78 | 110 | 85 | 129 | 96 | 93 | 37 | 2385 |
| | Total Valid Votes | 6435 | 6622 | 6551 | 6492 | 6514 | 6446 | 6436 | 6449 | 6480 | 6485 | 6453 | 6517 | 6505 | 6558 | 6439 | 6483 | 6510 | 6408 | 6526 | 6558 | 6510 | 6576 | 6534 | 6544 | 6498 | 6465 | 6473 | 2705 | 178172 |
| | Invalid Votes | 559 | 375 | 437 | 486 | 483 | 560 | 556 | 541 | 509 | 517 | 542 | 532 | 501 | 469 | 562 | 510 | 481 | 576 | 479 | 443 | 493 | 422 | 459 | 439 | 477 | 531 | 520 | 393 | 13852 |
| | Grand Total | 6994 | 6997 | 6988 | 6978 | 6997 | 7006 | 6992 | 6990 | 6989 | 7002 | 6995 | 7049 | 7006 | 7027 | 7001 | 6993 | 6991 | 6984 | 7005 | 7001 | 7003 | 6998 | 6993 | 6983 | 6975 | 6996 | 6993 | 3098 | 192024 |

BIENNEL ELECTIONS TO THE ANDHRA PRADESH LEGISLATIVE COUNCIL - FROM KRISHNA - GUNTUR GRADUATE'S CONSTITUENCY-2019
RESULT OF COUNTING- TABLE WISE CONSOLIDATION SHEET

| S. No | Name of the Unit | Round 1 | Round 2 | Round 3 | Round 4 | Round 5 | Round 6 | Round 7 | Round 8 | Round 9 | Round 10 | Round 11 | No. Votes secured |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | APARNA DEVI PARISAPOGU | 105 | 126 | 267 | 441 | 300 | 341 | 326 | 345 | 323 | 362 | 310 | 3246 |
| 2 | UPPALA SANTHI | 45 | 50 | 99 | 47 | 108 | 83 | 71 | 69 | 38 | 54 | 68 | 732 |
| 3 | KARAMCHETI MOHAN KRISHNA | 52 | 49 | 190 | 26 | 39 | 30 | 33 | 23 | 24 | 23 | 72 | 561 |
| 4 | KAVURU LAKSHMI VARA PRASAD | 53 | 45 | 110 | 39 | 77 | 37 | 51 | 45 | 38 | 79 | 74 | 648 |
| 5 | KRISHNA PRASANNA VAITLA | 377 | 283 | 1299 | 369 | 703 | 555 | 491 | 427 | 391 | 331 | 748 | 5974 |
| 6 | KOLLI NAGESWARA RAO | 464 | 551 | 987 | 463 | 789 | 528 | 588 | 460 | 390 | 404 | 738 | 6362 |
| 7 | KOLLIKONDA VENKATA SUBRAMANYAM | 19 | 14 | 34 | 77 | 46 | 67 | 48 | 70 | 78 | 106 | 67 | 626 |
| 8 | KAMBALA RAMBABU | 4 | 9 | 18 | 49 | 36 | 46 | 36 | 26 | 56 | 72 | 34 | 386 |
| 9 | KAMBAMPATI RAMAGOPALAKRISHNA MURTY | 29 | 26 | 109 | 13 | 24 | 35 | 20 | 19 | 11 | 24 | 28 | 338 |
| 10 | GOLLAPUDI MOHAN RAO | 656 | 544 | 455 | 188 | 553 | 391 | 441 | 193 | 137 | 108 | 616 | 4282 |
| 11 | GRANDHI PARDHASARADHI | 13 | 6 | 38 | 31 | 20 | 20 | 22 | 25 | 31 | 35 | 31 | 272 |
| 12 | CHILAKABARTHINI CHINA KOTAIAH | 2 | 3 | 6 | 21 | 16 | 17 | 19 | 10 | 23 | 10 | 20 | 147 |
| 13 | DANABOINA VENKATA SIVAJI | 5 | 7 | 21 | 26 | 15 | 29 | 19 | 20 | 12 | 11 | 18 | 183 |
| 14 | Prof. DARA VIKRAM | 65 | 70 | 96 | 78 | 68 | 70 | 88 | 70 | 81 | 79 | 60 | 825 |
| 15 | DASARI MARIYA DAS | 13 | 15 | 53 | 49 | 34 | 56 | 39 | 52 | 54 | 36 | 43 | 444 |
| 16 | DARBAR CHANDRA SEKHAR NEELISETTI | 23 | 23 | 52 | 57 | 34 | 30 | 46 | 44 | 44 | 49 | 48 | 450 |
| 17 | NUTHALAPATI ANJAIAH | 286 | 296 | 792 | 1326 | 1019 | 1356 | 1256 | 1348 | 1701 | 1794 | 1086 | 12260 |
| 18 | PASUPULATI RAMPRASAD | 124 | 138 | 360 | 345 | 297 | 355 | 418 | 323 | 294 | 290 | 328 | 3272 |
| 19 | BADE RAGHAVA RAO | 20 | 11 | 60 | 12 | 36 | 19 | 18 | 15 | 14 | 16 | 35 | 256 |
| 20 | BAPIRAJU DASARI | 145 | 209 | 127 | 24 | 22 | 20 | 31 | 10 | 11 | 27 | 25 | 651 |
| 21 | BONTHA ABHILASH | 2 | 7 | 14 | 11 | 12 | 17 | 21 | 9 | 19 | 32 | 8 | 152 |
| 22 | GONTHU NAGIREDDY | 31 | 22 | 62 | 41 | 25 | 20 | 31 | 40 | 38 | 65 | 36 | 411 |
| 23 | BOYAPATI VENKATESWARA RAO | 23 | 13 | 79 | 13 | 39 | 34 | 25 | 26 | 14 | 9 | 45 | 320 |
| 24 | MADANAMOHAN GADIREDDY | 12 | 14 | 67 | 19 | 34 | 19 | 27 | 15 | 16 | 8 | 16 | 247 |
| 25 | MARRI VENKATA SUBBA REDDY | 25 | 26 | 102 | 216 | 94 | 122 | 101 | 217 | 139 | 72 | 105 | 1219 |
| 26 | MARRIVEMULA SRINIVAS | 4 | 3 | 15 | 68 | 12 | 14 | 22 | 20 | 12 | 12 | 27 | 209 |
| 27 | MALLIKARJUNA RAO MEDARAMETLA | 43 | 48 | 46 | 45 | 28 | 53 | 31 | 49 | 13 | 9 | 18 | 383 |
| 28 | MOHAMMED HABIBULLAH | 67 | 127 | 134 | 86 | 70 | 53 | 42 | 78 | 65 | 64 | 68 | 854 |
| 29 | Dr. MUPPALLA HANUMANTHA RAO | 35 | 10 | 49 | 42 | 21 | 31 | 38 | 36 | 50 | 47 | 27 | 386 |
| 30 | MANGAM RAJA MANOHAR | 3 | 6 | 4 | 3 | 9 | 3 | 7 | 4 | 6 | 3 | 6 | 54 |
| 31 | RAJPAVAN VINNAKOTA | 13 | 9 | 17 | 14 | 18 | 9 | 10 | 10 | 3 | 3 | 14 | 120 |
| 32 | K.S. LAKSHMAN RAO | 4116 | 4037 | 7468 | 7947 | 7508 | 7788 | 7882 | 7679 | 7612 | 7538 | 6838 | 76413 |
| 33 | LORD WELSLEY K | 12 | 9 | 31 | 31 | 19 | 26 | 23 | 23 | 30 | 20 | 19 | 243 |
| 34 | VUDUTHA NARASIMHA RAO | 12 | 8 | 17 | 14 | 11 | 6 | 7 | 16 | 14 | 13 | 8 | 126 |
| 35 | VENKATARAMANA BOYAPATI | 7 | 6 | 36 | 43 | 39 | 32 | 29 | 30 | 46 | 93 | 87 | 448 |
| 36 | VENKATASUBBARAO MANDAGANI (PRATHYUSHA SUBBA RAO) | 105 | 121 | 227 | 341 | 236 | 318 | 301 | 406 | 334 | 403 | 216 | 3008 |
| 37 | SIVA NARASIMHA RAO KOMMARAJU | 9 | 4 | 18 | 5 | 24 | 16 | 19 | 9 | 10 | 5 | 29 | 148 |
| 38 | SRINIVASAPRASAD SHAKAMURU | 2 | 3 | 18 | 25 | 11 | 19 | 27 | 15 | 21 | 26 | 11 | 178 |
| 39 | SAGAR BABU SURE | 5 | 4 | 7 | 18 | 6 | 13 | 20 | 6 | 10 | 17 | 13 | 119 |
| 40 | SAIKRISHNA KOTA | 39 | 34 | 139 | 63 | 78 | 98 | 100 | 66 | 58 | 69 | 92 | 836 |
|  | REJECTED | 13 | 23 | 302 | 1271 | 1513 | 1228 | 1177 | 1658 | 1760 | 1631 | 1860 | 12436 |
|  | TOTAL | 7078 | 7009 | 14025 | 13997 | 14043 | 14004 | 14001 | 14006 | 14021 | 14049 | 13992 | 140225 |

# ఉద్యమనేత నర్సిరెడ్డి విజయకేతనం




ఉమ్మడి రాష్ట్ర యుటియఫ్ పూర్వ అధ్యక్షులు ఏ.నర్సిరెడ్డి వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గం శాసన మండలి సభ్యునిగా ఘన విజయం సాధించారు. నల్గొండ జిల్లా ఏపూరులో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా పనిచేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుండి టి.ఎస్.యు.టి.యఫ్. రాష్ట్ర అధ్యక్షులుగా 2017 డిసెంబర్ వరకు బాధ్యతలు నిర్వర్తించారు.

మార్చి 22న జరిగిన ఎన్నికలలో ఉపాధ్యాయ, అధ్యాపక, కాంట్రాక్టు, సిపిఎస్ తదితర సంఘాల మద్దతుతో ఉమ్మడి అభ్యర్ధిగా పోటీచేసినారు. ఈ ఎన్నికలలో 8976 మొదటి ప్రాధాన్యత ఓట్లు సాధించిన నర్సిరెడ్డి తన సమీప ప్రత్యర్ధి అధికారపార్టీ ప్రస్తుత శాసన మండలి సభ్యులు పూల రవీందర్ పై 2729 ఓట్ల మెజార్టీతో చారిత్రక విజయం సాధించారు.

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో నర్సిరెడ్డి విజయం ఉద్యమ కార్యకర్తలకు ఉత్సాహాన్నిస్తుంది. టి.ఎస్.యు.టి.ఎఫ్ ఉద్యమం ఎదుగుదలకు దోహద పడుతుంది. నర్సిరెడ్డి విజయం పట్ల ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ శుభాకాంక్షలు తెలియజేస్తోంది.

# ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా రఘువర్మ



శ్రీకాకుళం-విజయనగరం-విశాఖపట్టణం ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి యుటియఫ్ మరియు అనేక ఇతర ఉపాధ్యాయ అధ్యాపక సంఘాలు బలపర్చిన ఏపిటిఎఫ్ 257 అభ్యర్ధి పాకల పాటి రఘువర్మ విజయం సాధించారు.

మార్చి 22న జరిగిన ఎన్నికల్లో 8372 ఓట్లు సాధించి తన సమీప ప్రత్యర్ధి ప్రస్తుత శాసనమండలి సభ్యులు గాదె శ్రీనివాసులు నాయుడుపై 2328 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

రఘువర్మ గెలుపుకు ఐక్యఉద్యమ స్ఫూర్తితో యుటియఫ్ సంపూర్ణ మద్దతు తెలియజేసింది. పాలక పక్షాలతో అంటకాగుతూ పైరవీల చేసే అభ్యర్ధులను ఓడించడం కర్తవ్యంగా భావించింది. రఘువర్మ విజయానికి కృషి చేసిన మూడు జిల్లాల కార్యకర్తలకు అభినందనలు.

**BIENNEL ELECTIONS TO THE ANDHRA PRADESH LEGISLATIVE COUNCIL**
**FROM SRIKAKULAM-VISAKHAPATNAM - VIZIANAGARAM TEACHER CONSTITUENCY-2019**
**RESULT OF COUNTING- TABLE WISE CONSOLIDATION SHEET**

| S. No | Name of the Unit | Primary Round | E-1 | | E-2 | | E-3 | | E-4 | | E-5 | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | ADARI KISHORE KUMAR (AKK) | 2548 | 3 | 2551 | 7 | 2558 | 15 | 2573 | 44 | 2617 | 92 | 2704 |
| 2 | UPPADA NEELAM (UN) | 34 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| 3 | GADI BALAGANGADHAR TILAK (GBT) | 50 | 0 | 50 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| 4 | GADE SRINIVASULU NAIDU (GSN) | 5632 | 8 | 5640 | 12 | 5652 | 13 | 5665 | 26 | 5691 | 100 | 5791 |
| 5 | NOOKALA SURYA PRAKASH (NSP) | 135 | 1 | 136 | 2 | 138 | 4 | 142 | 0 | 0 | 0 | 0 |
| 6 | PAKALAPATI RAGHUVARMA (PRV) | 7634 | 12 | 7846 | 15 | 7861 | 9 | 7870 | 45 | 7915 | 147 | 8062 |
| 7 | Dr. PALAVALASA SRINIVASA RAO (PSR) | 66 | 1 | 67 | 1 | 68 | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| 8 | BALA KRISHNA JANNELA (BKJ) | 444 | 3 | 447 | 0 | 447 | 7 | 454 | 7 | 461 | 0 | 0 |
| | INVALID VOTES | | 6 | 6 | 13 | 19 | 19 | 38 | 20 | 58 | 180 | 180 |
| | TOTAL | 16543 | 34 | 16743 | 50 | 16743 | 67 | 16742 | 142 | 16742 | 519 | 16737 |

(12వ పేజీ తరువాయి)

## రాజావారి స్కూల్

అద్భుతమైన ఆలోచన చేశారు. పాఠాలు విన్నందుకు నెలకు కొంత డబ్బు ముట్టచెప్పే ఒప్పందం మీద 3 నెలల గర్భవతులకు పాఠాలు చెప్పడం ప్రారంభించారట. ఈ పాఠాలు విన్న వారంరోజులకు గర్భంలో శిశువులు తల్లుల కడుపుల్లో అటూ ఇటూ తిరుగుతూ కాళ్లతో తంతూ గంతులు వేయడం ప్రారంభించారు. పాఠాలకు పిల్లల నుండి వచ్చే స్పందనలే దీనికి కారణమని మరింత ఉత్సాహంగా బోధన జరిగింది. ప్రస్తుతం ఆ పరిశోధనాలయంలో 120మంది గర్భవతులు పాఠాలు వింటూ కన్పించారు.

మన రాజా వారి అనుచరులు గొప్ప మేధావులు పుట్టబోతున్నారనీ, అభిమన్యులో ఐన్‌స్టీన్‌లో జన్మించడం ఖాయమని ఆశతో ఉన్నారు.

రాజా వారి కృషి చూసి అనేక రాష్ట్రాల ప్రభుత్వాలు ఆయనతో సంప్రదింపులు జరుపుతున్నాయట.

మన రాష్ట్ర ప్రభుత్వం కూడా పైలట్ ప్రాజెక్టుగా ఏదో ఒక జిల్లాలో ఏదో ఒకటి చేయమని ఆహ్వానించిందట. రాజా వారు అంగీకరించి అప్పుడే పని ప్రారంభించారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి అమలు కావచ్చు. తస్మాత్ జాగ్రత్త.

ఇదేమిటి ఇంత విచిత్రంగా ఉంది – ఇదేదో విద్యా వ్యవస్థను హేళన చేయడానికీ, ఏప్రిల్‌ఫూల్ చేయడానికీ రాసారని కొంతమంది భావించవచ్చు. పాఠకులు నమ్మడం నమ్మక పోవడం వారి ఇష్టం. చదువులకు సంబంధించి ఎవరు ఏ చెత్త ప్రయోగమైనా చేయవచ్చు గదా!

చివరిగా ఒక మాట. ఎవరెవరో వచ్చి రాష్ట్ర ప్రభుత్వానికి సలహాలిచ్చి వెళుతూ ఉంటే ఇక్కడ పుట్టి ఇక్కడ పెరిగిన వాడిని నాకు మాత్రం సలహాలిచ్చే హక్కులేదా?

కొత్తగా రాబోయే రాష్ట్ర ప్రభుత్వానికీ కాబోయే ముఖ్యమంత్రికి నా సలహా ఏమిటంటే – మన ఆంధ్రరాష్ట్ర భవిష్యత్తు అంతా దాని వాస్తు మీద ఆధారపడి ఉందని మనవి చేసుకొంటున్నాను.

ఈశాన్యం పెరిగితే మంచిదని అందరికీ తెలిసిన విషయమే అందుకని మన రాష్ట్రం ఈశాన్యమూల అంటే భీమిలినుంచి ఒరిస్సా సరిహద్దువరకు బంగాళఖాతాన్ని రెండు కిలోమీటర్లు పూడ్చగల్గితే చాలు స్వర్ణాంధ్ర రత్నాంధ్ర కావడం ఖాయం – ఇందుకు ప్రభుత్వానికి పైసా ఖర్చు చేయాల్సిన పనిలేదు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అప్పగిస్తే చాలు అంతావారే చూసుకొంటారు.

ఏమంటారు? నిజమా కాదా?

– చక్రి

## వాట్సాప్ ఫోటోలు పంపవద్దు

ఐక్యఉపాధ్యాయకు కార్యక్రమాల ఫోటోలను వాట్సాప్‌లో పంపిస్తున్నారు. ఆ ఫోటోలు తక్కువ రిజల్యూషన్ ఉండటం వలన ప్రచురించడం ఇబ్బందిగా ఉంది. కావున కెమెరా ఫోటోలను మెయిల్ ద్వారా పంపగలరు. –సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ

(5వ పేజీ తరువాయి)

## నిజాయితీకి పట్టంకట్టిన పట్టభద్రులు

డబ్బులు పంచేందుకు ప్రయత్నించిన కార్పొరేట్ అభ్యర్థి ఎత్తుగడలు ఎదుర్కొన్నారు. ప్రత్యర్థులు యుటియఫ్ కార్యకర్తలపై ఫిర్యాదులు చేసి, కేసులు పెట్టి బెదిరించాలని చూశారు.

కేసులు, బెదిరింపులు లెక్కచేయక ధైర్యంగా ఎదుర్కొని కార్యకర్తలు ఉద్యమ స్ఫూర్తితో పనిచేశారు. లక్ష ఓట్లు లక్ష్యంతో పని చేసి ఘన విజయం సాధించారు. వారందరికి ఉద్యమ జేజేలు.

కృష్ణా-గుంటూరు నియోజకవర్గంలో నిత్యం ప్రజలతో ఉన్న లక్ష్మణరావుపై కూడా కార్పొరేట్ అభ్యర్థి తనదైన కార్పొరేట్ శైలిలో రంగంలోకి దిగినప్పటికి నిజాయితీపరుడు, అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తిగా లక్ష్మణరావుకి సాధారణ పట్టభద్రులు సైతం మద్దతు పలికి ఏకపక్షంగా విజయాన్ని అందించారు.

లక్ష్మణరావుకి వ్యతిరేకంగా కార్పొరేట్, ప్రైవేట్ యాజమాన్యాల అభ్యర్థుల మధ్య ఐక్యతకు ప్రయత్నించిన అధికారపార్టీ ఎమ్మెల్సీ కుట్రలను ఓటర్లు త్రిప్పికొట్టారు. కార్పొరేట్ యాజమాన్యాల క్రింద పనిచేసే ప్రైవేట్ ఉపాధ్యాయులు సైతం తమ హక్కుల కోసం గళం విప్పేది పిడిఎఫ్ ఎమ్మెల్సీలు మాత్రమే కావున వారినే గెలిపిస్తామని పెద్దఎత్తున మద్దతు పలికారు.

ఉత్తరాంధ్ర 3 జిల్లాల్లో యుటియఫ్ కార్యకర్తలు ఐక్యఉద్యమ స్ఫూర్తితో పనిచేసి రఘువర్మ విజయానికి కృషి చేశారు.

శాసనమండలి చరిత్రలో మొదటి ఓటుతో అత్యధిక మెజార్టీలతో పట్టభద్రుల ఎమ్మెల్సీలుగా కె.యస్.లక్ష్మణరావు, ఐ.వెంకటేశ్వర రావు విజయం చరిత్రాత్మకమైన విజయంగా నిలిచిపోతుంది. అందుకు కృషి చేసి ప్రతి కార్యకర్తకు, గెలిపించిన ఓటర్లకు ఉద్యమాభినందనలు.

2007లో శాసనమండలి పునరుద్ధరణ తర్వాత యుటియఫ్ బలపరిచిన పిడిఎఫ్ ఎమ్మెల్సీలు డా॥ చుక్కా రామయ్య, ప్రొ॥కె. నాగేశ్వర్, దాచూరి రామిరెడ్డి, విఠపు బాలసుబ్రహ్మణ్యం, కె.జార్జి విక్టర్, ఎం.వి.ఎస్.శర్మ, కె.యస్.లక్ష్మణరావు, డా॥ యం. గేయానంద్, వై.శ్రీనివాసులురెడ్డి, బొడ్డు నాగేశ్వరరావు, రాము సూర్యారావు, ఐ.వెంకటేశ్వరరావులతో పాటు పన్నెండుమందిని, ఎస్‌టియు అభ్యర్థులు పి.సుబ్బారెడ్డి, కె.నరసింహారెడ్డి ఏపిటిఎఫ్ (257) అభ్యర్థి, పాకలపాటి రఘువర్మలకు మద్ధతు ఇవ్వడం ద్వారా మొత్తం 15మంది ఉద్యమ అభ్యర్థులను శాసనమండలికి పంపుకోగలిగాం. 2019లో పోటీ చేసిన 3 స్థానాల్లో ఘనవిజయం సాధించాం.

శాసనమండలిలో ఉన్న 5 టీచర్స్ ఎమ్మెల్సీలో 4గురు, 5 పట్టభద్రుల ఎమ్మెల్సీల్లో 3గ్గురు మొత్తం 7మందిలో 5గురు పిడిఎఫ్ ఎమ్మెల్సీలు మరియు ఇద్దరు పిడిఎఫ్ మిత్రులుగా ఉన్నారు.

7మంది ఎమ్మెల్సీలు కలిసి ఉద్యోగులు, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజాసంఘాల సమస్యలపై పోరాటాలకు మద్ధతుగా నిలవడమేగాక ప్రజా సమస్యలపై తమ గళం వినిపించడం, అవినీతికి వ్యతిరేకంగా,

# సదస్సులు - సమావేశాలు

## కడప జిల్లా

### టీచర్స్ హౌస్ బిల్డింగ్ సొసైటీ సభ్యులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి



కడప జిల్లా ఎలిమెంటరీ మరియు సెకండరీ స్కూల్ టీచర్స్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ మహాజన సమావేశం జిల్లా అధ్యక్షుడు బి.లక్ష్మిరాజ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బి.లక్ష్మిరాజ మాట్లాడుతూ జిఓ 43 ప్రకారం టీచర్స్ హౌస్ బిల్డింగ్ సొసైటీ సభ్యులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు ఎస్.రామమోహన్ రెడ్డి, కె.విశ్వనాథరెడ్డి, శ్రీనివాసులు, పర్వతుల్లా సభ్యులు పాల్గొన్నారు.

### పది పరీక్షా కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి

ఎస్ఎస్‌సి పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు విద్యాశాఖ అన్ని వసతులు కల్పించాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజ తెలిపారు. జిల్లా కార్యాలయంలో ప్రాంతీయ మండలాల సమావేశంలో మాట్లాడుతూ పది పరీక్షా కేంద్రాల్లో తగినంత వెలుతురు, మంచినీటి సౌకర్యం, ఎండతీవ్రత దృష్ట్యా ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉండేలా విద్యాశాఖ చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌లు పర్యవేక్షణ చేసేటప్పుడు విద్యార్థులు భయభ్రాంతులకు గురికాకుండా వ్యవహరించాలని తెలిపారు. పది పరీక్షా కేంద్రాల్లో ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించడానికి జిల్లా విద్యాశాఖ తగిన శాఖాపరమైన చర్యలు తీసుకొని పకడ్బందీగా నిర్వహించాలని కోరారు.

కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ కె.గంగన్న, జిల్లా కార్యదర్శులు మహేష్‌బాబు, దావుద్దీన్, సి.వి.రమణ, మురళి, ప్రాంతీయ మండలాల నాయకులు జి.వి.సుబ్బయ్య, నాగేశ్వరరావు, హరినాథ్, నాగరాజు, బాబు, సుజాత తదితరులు పాల్గొన్నారు.

### పరీక్షల విధుల నిర్వహణాధికారుల అక్రమ సస్పెన్షన్ ఎత్తివేయాలి



10వతరగతి పరీక్షల నిర్వహణ విధులు నిర్వహించే అధికారులకు ఇన్విజిలేటర్లకు ఇబ్బందికరంగా ఉందని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజ, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.వి.సుబ్బరాజు, ఎస్.జాబీర్ తెలిపారు. యుటియఫ్ జిల్లా కార్యాలయంలో ప్రాంతీయ మండలాల సమావేశంలో వారు మాట్లాడుతూ చక్రాయపేట మైదుకూరు పాఠశాలల్లో జరిగిన చిన్న చిన్న పొరపాట్లను సాకుగా తీసుకొని సమగ్ర విచారణ జరపకుండానే వీరిని సస్పెండ్ చేయటం అన్యాయమన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌లలో కొంత మందిపై గతంలో అనేక ఆరోపణలు వున్నా నియమించటం తగదన్నారు. విధులలో చిన్న చిన్న పొరపాట్లకు పెద్ద పెద్ద పనిష్‌మెంట్స్ ఇవ్వటం వారి ఆత్మ స్థైర్యాన్ని దెబ్బతీసిన వారవుతారన్నారు. సస్పెండ్ చేసిన చీఫ్ డిపార్ట్‌మెంట్ అధికారులపై ఉన్న సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కె.గంగన్న, పి.చంద్రశేఖర్, జెవివి జిల్లా ప్రధానకార్యదర్శి ఏ.డి.దేవదత్తం, సిపిఎస్ కన్వీనర్ టి.మురళి, జిల్లా కార్యదర్శులు పి.మహేష్‌బాబు, సి.వి.రమణ, జి.వెంకటసుబ్బయ్య, హరినాథ్‌బాబు, ఎస్.దావుద్దీన్, లక్ష్మినారాయణ, వీరనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా

### ఉపాధ్యాయులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంనందు యుటియఫ్ కళ్యాణ దుర్గం జోన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కా॥ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ ప్రారంభించడమైనది. స్థానిక జ్యోతిర్మయి కళాశాలలో సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు ఉపాధ్యాయినిలకు, 5 గంటల నుండి 6 గంటల వరకు ఉపాధ్యాయులకు 1 గంటపాటు మాస్టర్ ట్రైనర్ ఆధ్వర్యంలో ఇప్పించబడుచున్నది.

ఈ కార్యక్రమాన్ని శెట్టూరు మండల విద్యాశాఖాధికారి శ్రీధర్, బ్రహ్మసముద్రం, మండల విద్యాశాఖాధికారి ఓబులపతి ప్రారంభించి, యుటియఫ్‌చే ప్రారంభించిన ఈ ఉచిత (కంప్యూటర్) కార్యక్రమం ఆధునిక సాంకేతికాభివృద్ధి చెందిన ఈ పరిస్థితులలో టీచర్లకు, ముఖ్యంగా ప్రధానోపాధ్యాయులకు ఎక్కువగా ఉపయోగపడునని అన్నారు. ఉపాధ్యాయ సంఘాలు ఇలాంటి కార్యక్రమాలు చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈశ్వరయ్య, నాయకులు రాజేంద్ర, నాగరాజు, సాయిరాం, అబ్దుల్లా, మంజు, ఇలియాజ్, వన్నూర్‌స్వామి, తిమ్మప్ప, చిత్తప్ప, రాజన్న, రాష్ట్ర కౌన్సిలర్ అర్జున్, రఫీ, శ్యాం మొదలగు వారి ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం, శెట్టూరు, బ్రహ్మసముద్రం, కంబదూర్, కుందుర్తి మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# ద్వారకాతిరుమల యుటియఫ్ భవనం
# మీటింగ్ హాల్ ప్రారంభోత్సవం

పశ్చిమగోదావరి జిల్లా ద్వారకాతిరుమల మండలం ద్వారకా తిరుమల గ్రామంలో 2002లో నిర్మించిన యుటియఫ్ కళ్యాణ మండపం విస్తరణలో భాగంగా 25లక్షల రూపాయలతో నిర్మించిన పై అంతస్థులో మినీహాలు, నాలుగు గదులతో కూడిన మొదటి ఫ్లోర్‌ను ఫిబ్రవరి 17వ తేదీన యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ ప్రారంభించారు. ఏ.సి. మినీహాలకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రాము సూర్యారావు, వసతి గదులను రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబు రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షులు ఈశ్వర చంద్రభాను ప్రసాద్, మాజీ జెడ్‌పిటిసి వీరస్వామి చౌదరి, పశుసంవర్ధశాఖ జిల్లా చైర్మన్ పాకలపాటి గాంధీ ప్రారంభించారు.

అనంతరం జరిగిన ప్రారంభోత్సవ సభకు యుటియఫ్ జిల్లా అధ్యక్షులు పి.జయకర్ అధ్యక్షత వహించారు. రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ మాట్లాడుతూ తన ఉద్యమ ప్రస్థానం ద్వారకాతిరుమల నుండే ప్రారంభించి దశాబ్దకాలం పాటు మండలశాఖ ప్రధానకార్యదర్శిగా పనిచేసి మండలశాఖ నుండి రిలీవ్ అవుతున్న సందర్భంలోనే 2002లో 10 లక్షల రూపాయలలో ఆనాడు భవనాన్ని నిర్మించినట్లు గుర్తు చేసుకున్నారు. ఆనాటి నుండి ద్వారకాతిరుమల మండల శాఖ, గత 25 సం॥ల నుండి ఒకే సంఘంగా ఉపాధ్యాయులు ఒక కుటుంబంలా వుండటం వలనే అన్ని సమస్యలు సమర్ధవంతంగా పరిష్కరించకోగలుగుతున్నామని అన్నారు. ఉపాధ్యాయులు ఐక్యంగా వుంటేనే సమస్యలు సత్వరమే పరిష్కరించుకోగలమని అన్నారు. ఒక మండల శాఖ 25 లక్షల రూపాయలతో భవనాన్ని విస్తరించటం సామాన్యమైన విషయం కాదన్నారు.

రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ గత సంవత్సర కాలంపాటు సిపిఎస్ రద్దుకోసం నిరంతరం పోరాటాలు సాగించడం వలననే సిపిఎస్ రద్దు అంశం అన్ని పార్టీల అజెండాలో చేరిందన్నారు. శాసనమండలిలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు సిపిఎస్ రద్దు కోసం తమ గళం బలంగా విన్పించారన్నారు. వచ్చే గ్రాడ్యుయేట్ ఎన్నికలలో ఐ.వెంకటేశ్వరరావుని గెలిపించుకోవడం ద్వారా శాసన మండలిలో పిడిఎఫ్ బలంను 5కు పెంచాలన్నారు.

భవన నిర్మాణ కన్వీనర్ యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిహెచ్.జగన్మోహనరావు మాట్లాడుతూ భవన విస్తరణ పనులకు సహకరించిన దాతలందరికి ధన్యవాదములు తెలియజేశారు. దెందులూరు మండలం మేదినరావుపాలెం ఫిజికల్ డైరెక్టర్ జమ్మా రామకృష్ణ లక్ష్మ రూపాయలు, ద్వారకాతిరుమల మండల అధ్యక్షులు ఈశ్వర చంద్ర భానుప్రసాద్ లక్ష రూపాయలు, పరసా వెంకట్రావు 50వేల రూపాయలు, శర్మ 50వేల రూపాయలు విరాళం అందించినట్లు తెలిపారు. వారందరికీ అభినందన కార్యక్రమం నిర్వహించారు.

రాష్ట్ర కార్యదర్శి పి.వి.నరసింహారావు, జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపిమూర్తి, గౌరవాధ్యక్షులు ఎం.వి.శ్యాంబాబు, జిల్లా కోశాధికారి జి.వి.సూరపరాజు, జిల్లా కార్యదర్శులు వి.శంకరుడు, ఆర్.రవి కుమార్, ఐ.వి.సత్యం, శివప్రసాద్, పి.శ్రీనివాస్, వి.బి.వి.ఎస్. సుబ్రహ్మణ్యం, మండల శాఖ అధ్యక్షులు జి.దేవానందరావు, రాష్ట్ర ప్రచురణల కమిటీ సభ్యులు ఎం.వి.రంగాచార్యులు తదితరులు పాల్గొన్నారు.


## ఐక్యఉపాధ్యాయ ప్రకటనల రేట్లు

| | | | |
|---|---|---|---|
| 4వ కవర్ పేజీ (కలర్) | - | ₹ | 30,000/- |
| 2వ కవర్ పేజీ (కలర్) | - | ₹ | 20,000/- |
| 3వ కవర్ పేజీ (కలర్) | - | ₹ | 20,000/- |
| లోపలి పేజి (బ్లాక్ & వైట్) ఆప్షనల్ | - | ₹ | 11,000/- |

## ఐక్యఉపాధ్యాయ చందా రేట్లు

| | | | |
|---|---|---|---|
| సంవత్సరం చందా | - | ₹ | 150/- |
| అర్ధ దశాబ్ది చందా | - | ₹ | 650/- |
| దశాబ్ది చందా | - | ₹ | 1250/- |

# ప్రశ్నోత్తరాలు



నిర్వహణ: **టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వర రావు**
ఐక్యఉపాధ్యాయ ప్రధానసంపాదకులు
Mail: **ikyopadhyaya1975@gmail.com**

**ప్రశ్న :** **వేసవి సెలవుల మధ్యలో విదేశాలకు వెళ్ళాలన్నా అధికారుల పర్మిషన్ తీసుకోవాలా?**

**– కె.కోటటేశ్వరరావు, గుంటూరు**

**జవాబు :** అవును. పనిదినాలైనా, సెలవులైనా విదేశాలకు వెళ్ళాలంటే పై అధికారుల అనుమతి తప్పనిసరి.

**ప్రశ్న :** **ఒక ఉపాధ్యాయిని మే 28 నుండి జూన్ 28 వరకు విదేశాలకు వెళ్ళవలసి వున్నది. ఏ రకమైన సెలవు పెట్టుకోవాలి?**

**– రమణ, చిత్తూరు**

**జవాబు :** పాఠశాల పున:ప్రారంభం తేదీ నుండి జూన్ 28 వరకు అర్ధజీతపు లేదా జీత నష్టపు లేదా సంపాదిత సెలవు పెట్టుకోవాలి.

**ప్రశ్న :** **చైల్డ్‌కేర్ లీవుతో జతపరిచి సిఎల్ పెట్టుకోవచ్చా?**

**– కె.సునీత, నెల్లూరు**

**జవాబు :** పెట్టుకోరాదు. జిఓ ఎంఎస్ నం.132 తేదీ.06.07.2016 ప్రకారం చైల్డ్‌కేర్ లీవు సంపాదిత సెలవు మాదిరిగా మంజూరు చేయవలసి వుంటుంది. అందువలన సిఎల్ జతపరచి వాడుకోరాదు.

**ప్రశ్న :** **స్పాట్ కేంద్రాలలో వసతులు సక్రమంగా ఉండటం లేదు. యుటియఫ్ తరపున ఏమైనా అధికారులతో చర్చించే అవకాశం వుందా?**

**– పి.వి.కె.లక్ష్మి, ఒంగోలు**

**జవాబు :** స్పాట్ కేంద్రాలలో వసతులు సక్రమంగా కల్పించవలసిన బాధ్యత ఆ జిల్లా అధికారులదే. వసతులు సక్రమంగా లేనప్పుడు మీ జిల్లా యుటియఫ్ నాయకత్వం ద్వారా అధికారులతో సంప్రదించండి.

**ప్రశ్న :** **నేను రూ.398/-ల వేతనంపై పనిచేసియున్నాను. వచ్చే నెలలో పదవీ విరమణ చేయవలసి వున్నది. స్పెషల్ టీచర్ సర్వీస్ కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్లు ఎలా లెక్కించాలి.**

**– కె.శ్రీమన్నారాయణ, భీమవరం**

**జవాబు :** జిఓ నం.28, తేదీ.01.03.2019 ప్రకారం రూ.398/- వేతనంపై చేరిన రోజు నుండి స్కేలు ప్రారంభ వేతనంతో లెక్కిస్తూ పదవీ విరమణ వరకు ఇంక్రిమెంట్లు లెక్కించాలి.

**ప్రశ్న :** **మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయిని 5 నెలలు జీత నష్టపు సెలవు పెట్టారు. సెలవు ఎవరు మంజూరు చేయాలి?**

**– బి.కె.బాబు, విజయవాడ**

**జవాబు :** జిఓ ఎంఎస్ నం.70 తేది.06.07.2009 ప్రకారం 4 నెలల పైన 6 నెలల వరకు సెలవు మంజూరు చేయవలసిన అధికారం ఉపవిద్యాశాఖాధికారిది.

**ప్రశ్న :** **వేసవి సెలవుల ముందురోజు ఏప్రిల్ 23న పాఠశాలకు రావడం కుదరకపోతే సెలవులు మొత్తం కోల్పోవలసిందేనా?**

**– పి.ప్రభావతి, శ్రీకాకుళం**

**జవాబు :** అవసరం లేదు. ఏ.పి. సెలవు నిబంధనల ప్రకారం వెకేషన్‌కు ఏదో ఒక ప్రక్కన హాజరైతే సరిపోతుంది. కావున ఆ ఒక్కరోజుకు అర్హతగల సెలవు పెట్టుకుంటే సరిపోతుంది.

**ప్రశ్న :** **ఒక మహిళా ఉపాధ్యాయిని వేసవి సెలవుల మధ్యలో ప్రసవించే అవకాశం వుంది. ఆమె ప్రసూతి సెలవు పాఠశాల ప్రారంభం అయిన దగ్గర నుండి 180 రోజులు పెట్టుకోవచ్చా?**

**– కె.సి.హెచ్.నారాయణ, కాకినాడ**

**జవాబు :** వేసవి సెలవుల మధ్యలో ప్రసవించినప్పుడు 180 రోజులలో ప్రసవించిన తేదీ నుండి వేసవి సెలవులు ముగిసే వరకు వేసవి సెలవులుగాను మిగిలిన రోజులు ప్రసూతి సెలవుగాను వాడుకోవాలి.

**ప్రశ్న :** **పది రోజులు వరుసగా సెలవులో వుండి 11వ రోజు ఎన్నికలు లేదా పరీక్ష విధులకు హాజరు కావచ్చునా?**

**– రాజశేఖర్, అచ్చంపేట**

**జవాబు :** హాజరుకావచ్చు. వైద్య కారణములపై సెలవు అయితే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పాఠశాలకు పంపవలసి వుంటుంది.

**ప్రశ్న :** **పెన్షనర్ హెల్త్‌కార్డ్‌కి దరఖాస్తు చేస్తే డిడిఓ అప్రూవల్ పెండింగ్ అని వస్తోంది? ఎవరు అప్రూవల్ చేయాలి.**

**– పి.మస్తాన్‌రావు, మచిలీపట్నం**

**జవాబు :** పెన్షనర్లకు డ్రాయింగ్ అధికారిగా సంబంధిత ఖజానాధికారి అవుతారు. వారే అప్రూవల్ చేయాలి.

## పాఠకులకు గమనిక

ఇ-మెయిల్ **(ikyopadhyaya1975@gmail.com)** లేదా లేఖల ద్వారా ప్రశ్నలు పంపేవారు వారి పేరు, గ్రామం, జిల్లా పేరు, ఫోన్ నంబరు, ఐక్య ఉపాధ్యాయ చందానంబరు తప్పనిసరిగా వ్రాయాలి. ప్రశ్నలు సూటిగా, స్పష్టంగా ఉండాలి. జిఓ / మెమో కాపీలు కావలసిన వారు సంబంధిత జిల్లాలలో యుటియఫ్ కార్యాలయాలను లేదా బాధ్యులను సంప్రదించాలి. పత్రికా కార్యాలయం నుండి జిఓ / మెమో కాపీలు పంపుటకు వీలుకాదు.

# ఏవిఎస్ వర్ధంతి సభలు

**విజయనగరం జిల్లా**

### ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ఉద్యమాలే అనివార్యం



**బొబ్బిలి :** యుటియఫ్ వ్యవస్థాపకులు అప్పారి వెంకటస్వామి వర్ధంతి సభను జిల్లా సహాధ్యక్షులు పి.మధుసూధనరావు అధ్యక్షతన స్థానిక యుటియఫ్ కార్యాలయంలో జరిగింది.

ముందుగా వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.విజయగౌరి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్‌ను నిర్మించి ఐక్య ఉద్యమాలను నడిపి బతకలేక బడి పంతులు స్థాయి నుండి మెరుగైన జీవన ప్రమాణాలను సాధించిన గొప్పవ్యక్తి అని, 16 సంవత్సరాల సర్వీసును వదలి పెట్టి రాష్ట్రంలో బలమైన ఉపాధ్యాయ ఉద్యమం నిర్మించారని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడమే ప్రస్తుత మన కర్తవ్యమని అన్నారు.

యుటియఫ్ జిల్లా కార్యదర్శులు వి.ప్రసన్నకుమార్, వై.స్వామి నాయుడు మండల నాయకులు బి.వెంకటనాయుడు, పకీరు నాయుడు, కేశవరావు, చిట్టిబాబు, రామకృష్ణ, రమేష్, చంటి, సుధాకర్, రామకృష్ణ, సత్యన్నారాయణలు మాట్లాడుతూ సిపిఎస్ విధానం రద్దుకై పోరాటాలు ఉధృతం చేస్తామని తెలిపారు.

**పశ్చిమగోదావరి జిల్లా**

### ఉద్యమమే ఊపిరి



**భీమవరం :** ఉద్యమమే ఊపిరిగా బ్రతికిన ధన్యజీవి అప్పారి వెంకటస్వామి అని ఆయన 18వ వర్ధంతి సభలో పాల్గొన్న వక్తలు అన్నారు. సభకు యుటియఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్.పట్టాభిరామయ్య అధ్యక్షత వహించారు. సభా ప్రారంభానికి ముందు ఆయన చిత్ర పటానికి జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపీమూర్తి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ సమైకాంధ్ర రాష్ట్రంలో యుటియఫ్‌ను ఒక బలమైన సంఘంగా తీర్చిదిద్దటంలో వెంకటస్వామి కృషి మరువలేనిదన్నారు. అలాగే ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి ఆయన ఎంతగానో పాటు పడ్డారన్నారు. పాలకుల విధానాల కారణంగా ప్రభుత్వ విద్యారంగం నేడు సంక్షోభంలో వుందన్నారు. దీనిని కాపాడుకోవటమే ఆయనకు మనం అర్పించే ఘనమైన నివాళి అన్నారు. సభలో జిల్లాకార్యదర్శి పి.సీతారామరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.ఐ.విజయకుమార్, పూర్వ జిల్లా కార్యదర్శి ఐ.వి.నర్సింహరాజు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పి.శ్రీనివాసరావు, నాయకులు జి.అబ్రహాం, కె.ఎస్.ఆర్.కె.ప్రసాద్, జెవివి సాయి ప్రసాద్, సిహెచ్.ప్రసాదరావు, మల్లుల శ్రీనివాస్, కె.వి.నారాయణ, పివిఆర్ఎస్ సూర్యనారాయణ, కె.త్రిమూర్తులు, కె.చంద్రరావు, ఎం.రామచంద్రరాజు, భవానీప్రసాద్, పి.గోపాలరాజు పాల్గొన్నారు.

**గుంటూరు జిల్లా**

### సమరశీల ఉద్యమ బావుటా ఏవిఎస్



సమరశీలంగా ఉపాధ్యాయ ఉద్యమ బావుటా ఎగురవేసిన మహా వ్యక్తి అప్పారి వెంకటస్వామి (ఏవిఎస్) అని యుటియఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి అన్నారు. యుటియఫ్ కార్యాలయం గుంటూరులో ఏవిఎస్ 18వ వర్ధంతి సభ యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎం.డి.గౌస్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో పి.బాబురెడ్డి మాట్లాడుతూ యుటియఫ్ అత్యంత సమరశీలంగా పని చేయడంతోపాటు, ఆర్థిక క్రమశిక్షణ గల కార్యకర్తలను తయారు చేయడంలో ఏవిఎస్ క్రియాశీల పాత్ర పోషించారని తెలిపారు. అవసరమైన ప్రతి సందర్భంలోను కార్యకర్తల ఇంటిలోనే బసచేసి, కార్యకర్తల యోగక్షేమాలు అడిగి తెలుసుకొంటూ పటిష్టమైన ఉద్య మాన్ని నిర్మించారని తెలిపారు. యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేటి ఉపాధ్యాయులు అనుభవిస్తున్న హక్కులను సాధించిపెట్టడంలో ఏవిఎస్ లాంటి వారి త్యాగం వల్లే సాధ్యం అయ్యాయని తెలిపారు.

యుటియఫ్ సీనియర్ నాయకులు జి.ప్రభుదాస్ మాట్లాడుతూ ఐక్యఉపాధ్యాయ పత్రిక ఉపాధ్యాయుల వాణిగా నిలబెట్టడంలో కీలక పాత్ర ఏవిఎస్ పోషించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ ప్రచురణల విభాగం చైర్మన్ ఎన్.తాండవకృష్ణ, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.పద్మావతి, జిల్లా ప్రధానకార్యదర్శి కె.నాగమల్లేశ్వర రావు, యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాస రెడ్డి, సహాధ్యక్షులు బి.ఆదిలక్ష్మి, కోశాధికారి ఎన్.వి.జగదీష్‌కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు పి.ప్రేమ్‌కుమార్, పి.ఐ.పాల్ రాజు, పి.పుష్పావతి, జిల్లా కార్యదర్శి రవిచంద్రశేఖర్, జి.వెంకటేశ్వర్లు తదిరులు పాల్గొన్నారు.

## కడప జిల్లా

### ఆదర్శనేత అప్పారి వెంకటస్వామి



ఉపాధ్యాయ ఉద్యమ సంఘంగా యుటియఫ్‌ను తీర్చి దిద్దడంలో అప్పారి వెంకటస్వామిగారి పాత్ర అద్వితీయమని యుటియఫ్ కడప జిల్లా అధ్యక్షులు ఎస్.వి.సుబ్బరాజు తెలిపారు. ఏవిఎస్ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యుటియఫ్ సూత్రాలైన అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహలను నిబద్ధతతో ఆచరించి ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ముందుండే వారన్నారు. పటిష్టమైన నిర్మాణమే పదునైన ఉద్యమానికి బాటవేస్తుందని గట్టిగా నమ్మిన నేతగా గుర్తుండి పోయారన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ గంగన్న, జిల్లా కార్యదర్శులు మహేష్‌బాబు, మస్తానయ్య, సి.వి.రమణ, దావుద్దీన్, నాయకులు దావుద్దీన్, సుజిత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### ఆదర్శనేతకు స్మృత్యంజలి



**రాయచోటి :** సమాజ గమనంలోనే, క్షేమంలోనే ఉపాధ్యాయుల సంక్షేమం ముడిపడి వుంటుందని సమ సమాజ స్థాపనే సకల జనుల లక్ష్యంగా వుండాలని అభిలషించిన వ్యక్తి స్వర్గీయ అప్పారి వెంకటస్వామి అని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ పేర్కొన్నారు. స్థానిక రాయచోటి పట్టణంలోని అలీమాబాద్ వీధి ఉర్దూ ఉన్నత పాఠశాలలో అమరజీవి అప్పారి వెంకటస్వామి వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారిని ఆదర్శంగా తీసుకుని ఉపాధ్యాయులు పనిచేయాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు రాజన్న అబ్దుల్ రషీద్, నాగేశ్వరరావు, శంకర్, చక్రపాణి, గోపాలనాయక్, రాజా రమేష్ ఉమాశంకర్, సిఐటియు నాయకులు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### ఆదర్శప్రాయుడు అప్పారి వెంకటస్వామి

**బద్వేలు :** నేటి ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత అప్పారి వెంకటస్వామి అని యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్.ఓబుల్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాదన విజయకుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మార్చి 21న స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో అప్పారి వెంకటస్వామి (ఏవిఎస్) 18వ వర్ధంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమ పితామహుడు చెన్నుపాటి ఆశయాలకు అంకితమై ఉపాధ్యాయ ఉద్యమమే ఊపిరిగా ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ నిర్మాణమే జీవితంగా నాలుగు దశాబ్దాలు గా ఉపాధ్యాయ లోకానికి సేవలించిన మహామనిషి స్వర్గీయ అప్పారి వెంకటస్వామి అని పేర్కొన్నారు.



ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవడమే నేటి ఉపాధ్యాయ తరం అప్పారి వెంకటస్వామికి ఇచ్చే ఘనమైన నివాళి అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జెడ్.జయ రామయ్య, జిల్లా కార్యదర్శులు ఎస్.శశిధర్‌కుమార్, జి.శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు కె.ఎస్.చంద్రశేఖర్, బద్వేలు మండల అధ్యక్షులు డి.గురుప్రసాద్, ప్రధానకార్యదర్శి టి.శివప్రసాద్, గౌరవాధ్యక్షులు పి.మస్తాన్‌రెడ్డి, గోపవరం మండల అధ్యక్షులు వీరదాసరి క్రిష్టఫర్, ప్రధానకార్యదర్శి సి.కంచిరెడ్డి, ట్రెజరర్ ఎస్.మస్తాన్‌వల్లి, జిల్లా కౌన్సిలర్లు పి.తిరుపాల్‌రెడ్డి, కె.థామస్, ఫ్రాన్సిస్, యం.వి.రమణ మూర్తి, ఎస్.వెంకట సుబ్బయ్య, ఎస్.దస్తగిరి, పబ్బతి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా

### సిపిఎస్ రద్దును అన్ని పార్టీలు మేనిఫెస్టోలో చేర్చాలి




**ఎమ్మిగనూర్ :** ఉద్యోగ, ఉపాధ్యాయులకు సిపిఎస్‌ను రద్దుచేసి పాత పింఛను విధానాన్ని అమలు చేస్తామని రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో పొందుపరచాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నాగమణి డిమాండ్ చేశారు. యుటియఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అమరజీవి అప్పారి వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ రెండున్నర దశాబ్దాలపాటు రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా పనిచేసి సంఘం అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. 16 సం॥ల సర్వీసును వదులుకుని ఉపాధ్యాయ

సమస్యలపైన, విద్యారంగ సమస్యలమైన, సూత్రబద్ధ వైఖరితో రాజీలేని పోరాటం చేయడం ద్వారా మాత్రమే మన ఉద్యమ వ్యాప్తి సాధ్యమయిందని, అవినీతికి వ్యతిరేకంగా నికరంగా నిలబడి పోరాటాలు చేయడంలో పలు సూచనలిచ్చి కార్యకర్తలను ఉత్తేజపరిచే వారన్నారు.

ఉపాధ్యాయుల శ్రేయస్సుకు, విద్యారంగ పరిరక్షణకు నికరంగా నిలబడి పనిచేయడమే వెంకటస్వామి గారికి మనమిచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ మల్లారి నాగరాజు నాయకులు రామాంజనేయులు, వీరభద్రయ్య, నాగరాజు, రవి, రాజు, నల్లారెడ్డి, శంకరయ్య, సుధాకర్, నాగేశ్వరరావు, లక్ష్మన్న, యు.రాజు, జయమ్మ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయం ఎమ్మిగనూరునందు ఎస్. చిన్న యల్లప్ప అధ్యక్షతన అప్పారి వెంకటస్వామిగారి వర్ధంతి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు నాగరాజు అప్పారి వెంకటస్వామి చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు.

### అప్పారి గారి ఆశయాలు కొనసాగించాలి



**డోన్ :** యుటియఫ్ డోన్ డివిజన్ స్థాయిలో యుటియఫ్ వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి అమరజీవి అప్పారి వెంకటస్వామి వర్ధంతి కార్యక్రమాన్ని డోను మరియు ప్యాపిలి మండలాల యుటియఫ్ కార్యకర్తలు యుటియఫ్ డోన్ ప్రాంతీయ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది.

యుటియఫ్ డోన్ మండలశాఖ అధ్యక్షులు ప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి యుటియఫ్ రాష్ట్ర పూర్వ గౌరవాధ్యక్షులు నరసింహుడు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ యుటియఫ్ ఏర్పాటులో అప్పారి గారి సేవ, హాస్య చతురత, సంఘ నిర్మాణంలో చూపిన చొరవ తదితర విషయాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా సీనియర్ నాయకులు మాణిక్యం శెట్టి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు డోన్ మండల ప్రధానకార్యదర్శి ఎన్.ఎస్.బాబు, జిల్లా కార్యదర్శులు సుబ్బారెడ్డి మరియు లతీఫ్, డోన్ మండల గౌరవాధ్యక్షులు లక్ష్మయ్య, ప్యాపిలి అధ్యక్షులు రఘు నాయక్, ప్యాపిలి ప్రధానకార్యదర్శి నరసింహా రెడ్డి, ఖలీల్, రమేష్, సంజీవరాయుడు, సుబ్బారాయుడు, అంజనప్ప, లక్ష్మినాయక్, చంద్రమోహన్, బొజ్జన్న, వెంకటేశ్వర్లు, హుస్సేన్ బాషా, సురేంద్ర, జయరాముడు, సాలయ్య, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ఏవిఎస్ వర్ధంతి

**కోవెలకుంట్ల :** అమరజీవి అప్పారి వెంకటస్వామి వర్ధంతిని కోవెలకుంట్ల తాలూకా ఆఫీసులో యుటియఫ్ ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా యుటియఫ్ జిల్లా కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ అప్పారి వెంకటస్వామి 25 సం॥లపాటు యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా పనిచేశారని ఆయన నాయకత్వంలో యుటియఫ్ బలమైన సంఘంగా ఎదిగింది అని అన్నారు.



ఈ కార్యక్రమంలో యుటియఫ్ మండల అధ్యక్షులు నభిరసూల్, ప్రధానకార్యదర్శి కిరణ్ కుమార్, హుస్సేన్, అనిల్, ప్రసాద్, విజయ్, భాష, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా

### ఉపాధ్యాయులు నైతిక విలువలు పాటించాలి



యుటియఫ్ ప్రథమ ప్రధానకార్యదర్శి అప్పారి వెంకటస్వామి గారి వర్ధంతి కార్యక్రమం అనంతపురంలో మార్చి 21న యుటియఫ్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో జరిగింది.

ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు నైతిక విలువలు అమలు చేయడమే అప్పారి వెంకటస్వామికి మనమిచ్చే నివాళి అని అన్నారు. అప్పారి నాయకత్వంలో 1974, ఆగష్టు 10న ఆవిర్భవించిన ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్‌ను రాష్ట్రంలోనే అగ్రగామి సంఘంగా తీర్చిదిద్దారని, సంఘ ప్రారంభంలో మన జిల్లాలో రామిరెడ్డి గారితో కలిసి, జిల్లా పర్యటన చేసి సంఘాన్ని అభివృద్ధి చేసినారని, ప్రస్తుతమున్న ఉపాధ్యాయులు అనేక రకాల రాయితీలు సాధించడానికి వారు చేసిన కృషి కారణ మన్నారు.

జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం.సుధాకర్, ఎస్.వి.వి. రమణయ్యలు మాట్లాడుతూ ఏవిఎస్ చూపిన బాటలో నడవాలని, వారి ఆశయాల సాధనకు కృషి చేయాలన్నారు.

జిల్లా సహాధ్యక్షురాలు సరళ, కోశాధికారి సాయినాథ్‌బాబులు మాట్లాడుతూ ఉద్యమాన్ని ప్రారంభించినవారు, దాన్ని నిర్మించిన

వారు చరిత్రలో గుర్తుండిపోతారని, అలా గుర్తిండేవాళ్లలో ప్రథముడు అప్పారి అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు నాగేంద్ర, కోటేశ్వరప్ప, ప్రమీళ, రామప్ప చౌదరి, మోహన్‌బాబు, అనిల్ కుమార్, నాయకులు హెన్రీ, సుబ్బరాయుడు, ఓబులేసు, చంద్రశేఖర్, రఘు, బండయ్య, రాజశేఖర్, సలావుద్దీన్, ఖాన్, ఉషారాణి, రూత్ తదితరుల ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. అనంతరం పూలువేసి ఘనంగా నివాళులర్పించడమైనది.

## ఏవిఎస్ వర్ధంతి



**కళ్యాణదుర్గం :** కళ్యాణదుర్గం జోన్ ఆధ్వర్యంలో స్థానిక జ్యోతిర్మయి బాలికల జూనియర్ కళాశాలలో యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఈశ్వరయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేంద్ర, నాగరాజు, అర్జున్, చిత్తప్ప, అశోక్, అబ్దుల్లా, సాయిరాం, మంజూనాథ్, రామాంజనేయులు, తిమ్మప్ప, వన్నూర్‌స్వామి, గోవిందరాజులు, ఇలియాజ్, రఫీ, తిప్పేస్వామి, శ్యాంసుందర్ మరియు దాదాపుగా 55మంది యుటియఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

**మడకశిర :** మడకశిరలో అప్పారి వెంకటస్వామి వర్ధంతి మండల అధ్యక్షుడు భూతన్న ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు నరసింహప్ప, మాలింగప్పలు, మండల ప్రధాన కార్యదర్శి జోగప్పలు 18మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠకుల అభిప్రాయాలు పంపండి

**"ఐక్యఉపాధ్యాయ"** మాసపత్రిక ఉపాధ్యాయ సమస్యలు, ఉద్యమాలతో పాటు అనేక సామాజిక, ఆర్థిక, అకడమిక్ అంశాలపై వ్యాసాలు ప్రచురిస్తోంది. కథలు, కవితలతో పాటు పలు శీర్షికలు నిర్వహిస్తోంది. వీటిపై పాఠకుల ప్రతిస్పందనను ఆహ్వానిస్తున్నది. పత్రికలో ప్రచురితమైన అంశాలపై మీ అభిప్రాయాలు మరియు ఏ అంశాలు వుంటే బాగుంటుందో మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. మీ అభిప్రాయాలు క్లుప్తంగా, సూటిగా ఉత్త రాల ద్వారాగానీ, మెయిల్ ద్వారాగానీ తెలియజేయగలరు.

**ఉత్తరాల ద్వారా...**

**"ఐక్య ఉపాధ్యాయ"** యుటియఫ్ ఆఫీస్, 27-31-11 పాలపర్తివారి వీధి, గవర్నరుపేట, విజయవాడ-520002.

**ఇ-మెయిల్ : ikyopadhyaya1975@gmail.com** కి పంపవచ్చు.

– సంపాదకవర్గం

## ప్రభుత్వ నియమ నిబంధనల మేరకే సిఓ, డిఓలు, ఇన్విజిలేటర్స్‌ను నియమించాలి



పదవ తరగతి పరీక్షలలో ప్రభుత్వ నిబంధనలమేరకు చీఫ్ మరియు డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్స్, ఇన్విజిలేటర్స్ నియామకాలు చేపట్టాలని కోరుతూ యుటియఫ్ జిల్లా శాఖ జిల్లా శాఖాధికారి తరపున ఏడి దేవరాజ్‌కు వినతిపత్రము ఇవ్వడము జరిగింది.

ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం.సుధాకర్, ఎస్.వి.వి. రమణయ్యలు మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం గుండె జబ్బులు, దీర్ఘ కాలిక వ్యాధులతో బాధపడువారిని, పాలిచ్చే బిడ్డలున్న తల్లులను, గర్భవతులను అలాగే మండల, జిల్లా యూనియన్ నాయకులను ఎస్ఎస్‌సి ఇన్విజిలేషన్ విధులకు నియమించరాదన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి సాయినాథ్‌బాబు, జిల్లా కార్యదర్శి నాగేంద్ర, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను ఎన్నికల విధుల నుంచి మినహాయించాలి



అనంతపురం జిల్లాలో పలు సమస్యలపై బాధపడుతున్నవారికి ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని ఫ్యాప్టో ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా జాయింట్ కలెక్టర్‌ను ఏప్రిల్1న కలిసి వినపత్రం ఇవ్వడమైనది. జాయింట్ కలెక్టర్ సమస్యలు విని కలెక్టర్ గారితో మాట్లాడి మీ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

జాయింట్ కలెక్టర్‌తో జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.వి.వి.రమణయ్య మాట్లాడుతూ గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, వికలాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు, 6 నెలలలోపు పదవీ విరమణ చేయు ఉపాధ్యాయులకు బలవంతంగా ఎన్నికల విధుల ఉత్తర్వులు ఇచ్చారని, లేకపోతే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని ఆర్ఓలు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, ఆర్ఓలకు ఉత్తర్వులిచ్చి అలాంటి వాటిని రద్దు చేయాలన్నారు. అలాగే ఏప్రిల్ 10,11 తేదీలలో జరుగు ఎన్నికల విధులలో పాల్గొను ఎన్నికల సిబ్బందికి కనీస సౌకర్యాలు, నియోజక వర్గ కేంద్రానికి తిరుగు వెళ్ళినప్పుడు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. జిల్లా కార్యదర్శి నాగేంద్ర మాట్లాడుతూ ఎన్నికల విధులలో పాల్గొన్న పోలింగ్ సిబ్బందికి 12వ తేదీ ఓ.డి. సౌకర్యం కల్పించాలని కోరారు.

# విజయోత్సవ వేడుకలు

**శ్రీకాకుళం జిల్లా**

### పిడిఎఫ్ ఎమ్మెల్సీల విజయోత్సవ వేడుకలు



**రాజాం:** తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ యుటియఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు, జెఏసి సెక్రటరీ జనరల్ ఐ. వెంకటేశ్వరరావు, కృష్ణా-గుంటూరు ఎమ్మెల్సీగా పిడిఎఫ్ ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావు మొదటి ప్రాధాన్యత ఓటుతో విజయం సాధించిన సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల రాజాంలో విజయోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ విజయం ఉద్యమాల విజయమని ఉద్యమ సంఘం యుటియఫ్ చేసిన పోరాటాల ఫలితమే అని యుటియఫ్ శ్రీకాకుళం జిల్లా ప్రధానకార్యదర్శి రెడ్డి మోహనరావు అన్నారు.

ఈ వేడుకలు రాజాం డివిజన్ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు గరుడ చంద్రశేఖరనాయుడు, పల్ల మురళి ఆధ్వర్యంలో జరిగింది. జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు మారెళ్ళ కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు జె.నిలయ్య, అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు బాలమురళి కృష్ణ, శ్రీనివాసరావు, పి.సుధాకర్, సత్యంనాయుడు, మురపాక గణేష్, ఎస్.సత్యనారాయణ, ఎస్.బాబూరావు నాయుడు, టి.ఎల్.ప్రసాద్, బి.రవికుమార్, జి.రమేష్, జె.ఎస్.రాజు, ఎం.శ్రీనివాసరావు, పి. వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

**విజయనగరం జిల్లా**

### రాష్ట్రంలో ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీల గెలుపు ఉపాధ్యాయ ఉద్యమ గెలుపు




**బొబ్బిలి :** స్థానిక గాంధీబొమ్మ వద్ద యుటియఫ్ బొబ్బిలి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర, కృష్ణా-గుంటూరు, ఉభయ గోదావరి ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ స్థానాలలో పిడిఎఫ్ బలపరిచిన అభ్యర్థులందరూ గెలిచిన నేపథ్యంలో విజయోత్సవాలను నిర్వహించారు.

ఈ సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర నాయకులు కె.విజయగౌరి మాట్లాడుతూ పిడిఎఫ్ బలపరిచిన అభ్యర్థులు కె.యస్.లక్ష్మణరావు, ఐ.వెంకటేశ్వరరావు, పాకలపాటి రఘువర్మ అత్యధిక మెజార్టీతో గెలుపొందారని, తెలంగాణలో యుటియఫ్ అభ్యర్థి ఏ.నర్సిరెడ్డిలు గెలవడంతో పోటీ చేసిన అన్ని నియోజక వర్గాల్లో గెలుపొందారని తెలియజేశారు. పెద్దల సభకు వన్నెతెచ్చే విధంగా ఉపాధ్యాయులు మంచి తీర్పును ఇచ్చారని అన్నారు. ఇది ఉపాధ్యాయుల విజయం అన్నారు. భవిష్యత్‌లో విద్యారంగ సమస్యలు, సర్వీసురూల్స్, సిపిఎస్ రద్దు ప్రధాన కర్తవ్యాలుగా కృషికి ఎమ్మెల్సీలు వ్యవహరిస్తారని అన్నారు.

యుటియఫ్ నాయకులు మధుసూధనరావు, స్వామినాయుడు, ప్రసన్నకుమార్, ఏపిటిఎఫ్ నాయకులు చంద్రనాయుడు, రాంగోపాల నాయుడు, నాగేశ్వరరావులతో పాటు శ్రీనివాస్, పకీరునాయుడు, కేశవరావు, సత్యన్నారాయణ, చంటి, రామకృష్ణ, అజయ్, కృష్ణ మూర్తి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**గుంటూరు జిల్లా**

### లక్ష్మణరావుగారి విజయోత్సవ సభ



**మాచర్ల :** మాచర్ల పట్టణంలో కృష్ణా-గుంటూరు నియోజకవర్గ పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలలో ప్రథమ ప్రాధాన్యతా ఓటుతోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందిన కె.యస్.లక్ష్మణరావు (పిడిఎఫ్ అభ్యర్థి)గారి విజయోత్సవ సభ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మార్చి 28న నిర్వహించడమైనది.

ఈ సభకు యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.వి.ఎస్.నాగరాజు అధ్యక్షతన వహించారు. ఈ విజయం సమైక్య ఉద్యమాలకు నాంది అని ఎస్‌టియు జిల్లా కార్యదర్శి జె.గంగాధరబాబు అన్నారు. యుటియఫ్ మాచర్ల అధ్యక్షుడు పల్లా రామారావు మాట్లాడుతూ ఒక్క పైసా పెట్టకుండా ప్రజాభిమానంతో విజయ దుందుభి మోగించాడని కొనియాడారు. జెవివి జిల్లా కార్యదర్శి జె.వి.కె.ఎస్.ప్రసాదు మాట్లాడుతూ సామాన్య ప్రజలు, నిరుద్యోగులు, కాంట్రాక్టు వర్కర్లు, ఏ సమస్య పట్లనైనా శాసనమండలిలో మన వాణి విన్పిస్తారని తెలిపారు. అనంతరం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కొమ్ము కిషోర్, ఏ.నాసర్‌రెడ్డి, కేశవరెడ్డి, చోక్లా నాయక్, వెంకటేశ్వర్లు, రత్యానాయక్, వేణు, ఎక్స్‌మాస్ జాన్, శ్రీను నాయక్, కృష్ణ, రామకృష్ణారెడ్డి, గోవిందరెడ్డి, టి.రాజశేఖర్, సీనియర్ నాయకులు ఎస్‌కె గాలిబ్ సాహెబ్, టి.గోవిందరెడ్డి, పి. పట్టాభిరామారావు, ఏపిటిఎఫ్, ఎస్‌టియు, యుటియఫ్ నాయకులు మరియు సిఐటియు నాయకులు బండ్ల మహేష్, శోభన్‌కుమార్, జి.కిరీటిరెడ్డి, డి.ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## కడప జిల్లా

### నిజాయితీకి పట్టంకట్టిన మేధావి వర్గం



ఉపాధ్యాయ, పట్టభద్ర శాసనమండలి ఎన్నికల్లో ఉద్యమ సంఘాలు బలపర్చిన అభ్యర్థుల ఎన్నిక, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు మరియు నిరుద్యోగుల పట్ల ప్రభుత్వ తిరోగమన చర్యలకు నిదర్శనమని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి పేర్కొన్నారు.

స్థానిక యుటియఫ్ జిల్లా కార్యాలయంలో అభ్యర్థుల విజయాన్ని పురస్కరించుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వాలు ఉద్యోగ, ఉపాధ్యాయ, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్, పెన్షనర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేనిపక్షంలో శాసనమండలి లో మన ఎమ్మెల్సీలు ప్రభుత్వాన్ని నిలదీస్తారని, శాసనమండలి బయట మాతోపాటు ఉద్యమాల్లో ఉంటారని విశ్వాసం వ్యక్తం చేశారు.

ఎస్టియు జిల్లా అధ్యక్షులు సుబ్రహ్మణ్యంరాజు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లోని మేధావి వర్గం అద్భుతమైన ఫలితాలను అందించారని భవిష్యత్తులో కూడా మరింతమంది ఎమ్మెల్సీలను గెలిపించుకోవాలని తెలిపారు.

ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గురవయ్య మాట్లాడుతూ ఐక్యఉద్యమాల ద్వారా ఎలాంటి సమస్యనైనా సాధించుకోవచ్చని ప్రస్తుతం గెలుపొందిన ఎమ్మెల్సీలు ఉపాధ్యాయ, ఉద్యోగ దీర్ఘకాల సమస్యల పరిష్కారాలకు చొరవ తీసుకోవాలని కోరారు.

కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.వి.సుబ్బరాజు, జాబీర్, ఎస్టియు రాష్ట్ర సంయుక్త అధ్యక్షులు రఘునాథ్‌రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి బాలగంగిరెడ్డి, నాయకులు సురేష్‌బాబు, గంగన్న, దత్తు, శివారెడ్డి, మహేష్‌బాబు, చంద్రశేఖర్, మురళి, శంకరయ్య, రమణారెడ్డి, వెంకటసుబ్బయ్య, లక్ష్మీనారాయణ, దావుద్దీన్, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యమ అభ్యర్థులు గెలుపు మేధావుల విజయం



**బద్వేలు :** శాసనమండలి ఎన్నికల్లో ఉపాధ్యా పట్టభద్రుల స్థానాలలో ఉద్యమ అభ్యర్థులు గెలవడం మేధావులైన పట్టభద్రులు, ఉద్యోగ, ఉపాధ్యాయుల విజయమని యుటియఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మాదన విజయకుమార్ పేర్కొన్నారు. మార్చి 27న ఎమ్మెల్సీలుగా ఉద్యమ అభ్యర్థులు విజయం సాధించిన సందర్భంగా స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో యుటియఫ్ కార్యకర్తలు కేక్ కట్‌చేసి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాదన విజయకుమార్ మాట్లాడుతూ ఎన్నికలు సామాన్య ప్రజలకు అందు బాటులో లేకుండా ధనమయం, నేరమయం అయిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ఎన్నికలు జరిగిన మూడు స్థానాలలో సాధారణ వ్యక్తులు, ఉద్యమ అభ్యర్థులు ఎంపిక కావడం ప్రజాస్వామ్య విజయం అన్నారు.

మేధావులకు నిలయం కావలసిన ఉపాధ్యాయ పట్టభద్రుల స్థానాలలో రాజకీయ పార్టీల నాయకులు, కార్పొరేట్ విద్యాసంస్థల అధినేతలు ప్రవేశించి ఎన్నికలను ఖరీదుగా మార్చివేసిన మేధావు లైనా, ఓటర్లు మాత్రం ఉద్యమ అభ్యర్థులనే గెలిపించారన్నారు.

ఉత్తరాంధ్రలో యుటియఫ్ మద్దతుతో ఉపాధ్యాయ శాసన మండలి సభ్యునిగా రఘువర్మ విజయం సాధించగా, ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా ఐ.వెంకటేశ్వరరావు, కృష్ణా – గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ అభ్యర్థి కె.యస్.లక్ష్మణరావు యుటియఫ్ పక్షాన గెలిచారన్నారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు శశిధర్ కుమార్, శ్రీనివాసులు, రామసుబ్బయ్య, డి.గురుప్రసాద్, శివప్రసాద్, పవన్ కుమార్, వీరదాసరి క్రిష్టఫర్, కంచిరెడ్డి, మస్తాన్ వలి, తిరుపాల్ రెడ్డి, దేవానందం, చెన్నయ్య, శ్రీనివాసులురెడ్డి, దస్తగిరి, భాస్కర్, థామస్, పబ్బతి చక్రపాణి, చంద్రశేఖర్, ఓబులేసుతోపాటు పలువురు యుటియఫ్ సభ్యులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా

### ఎం.ఎల్.సి ఎన్నికల్లో విజయం పట్ల హర్షం



**డోన్ :** ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సిగా ఐ.వెంకటేశ్వరరావు, కృష్ణా–గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎం.ఎల్.సి.గా కె.యస్. లక్ష్మణరావు విజయం పట్ల డోను మండల యుటియఫ్ శాఖ హర్షం వ్యక్తం చేశారు.

డోను యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయంలో మండల శాఖ అధ్యక్షులు ప్రసాదరెడ్డి గారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్.ఎస్.బాబు మాట్లాడుతూ వీరి విజయం ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల విజయంగా అభివర్ణించారు. గ్రాడ్యుయేట్ నిరుద్యోగులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఉద్యమ చైతన్యంతో ఉద్యమ నాయకులను గెలిపించారని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు సుబ్బారెడ్డి, లతీఫ్, మండల

నాయకులు లక్ష్మయ్య, నరసింహా రెడ్డి, ఖలీల్, బొజ్జన్న, రఘు నాయక్, రమేశ్, జిల్లా సీనియర్ నాయకులు మాణిక్యం శెట్టి, సురేశ్, సంజీవ రెడ్డి, సంజీవ రాయుడు, చిన్నప రెడ్డి పాల్గొన్నారు.

**ప్యాపిలి :** యుటియఫ్ ప్యాపిలి మండల శాఖ ఆధ్వర్యంలో ప్యాపిలి లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల యందు ఎం.ఎల్.సి.ల విజయోత్సవ సభ నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శులు అబ్దుల్ లతీఫ్,శాంతి ప్రియ,ప్రధానోపాధ్యాయురాలు చంద్రలీలమ్మ హాజరయ్యారు.

కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నరసింహా రెడ్డి,మండల సీనియర్ నాయకులు లక్ష్మినాయక్, నెల్లూరప్ప, శ్రీధర్ రాజు, విశాలాక్షి, నాగరాజ బాబు, ఆంజనేయ ప్రసాదు,మోహన్,మధు తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యమాలతోనే ఎమ్మెల్సీల గెలుపు



**ఎమ్మిగనూరు :** ఉభయగోదావరి, కృష్ణా–గుంటూరు జిల్లాల పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఐ.వెంకటేశ్వరరావు, కె.యస్.లక్ష్మణ రావు, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ (ఏపిటిఎఫ్) విజయాలు సాధించడం ఎంతో గర్వకారణమని యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు జె.యల్లప్ప పేర్కొన్నారు. విజయోత్సవ సందర్భంగా మార్చి 28న ఎమ్మిగనూరు పట్టణంలో యుటియఫ్, ఏపిటిఎఫ్, ఎస్టియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి సంబరాలు జరుపుకొన్నారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్, ఏపిటిఎఫ్, ఎస్టియు నాయకులు బసవరాజు, నాగమణి, ఎండి శ్రీనివాసులు, పాపన్న, ప్రసన్నరాజు, నాగరాజు, రాఘవేంద్ర, కౌలన్న, కాశీం, దేవపాల్, వీరభద్రయ్య, రాజు, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

### పి డి ఎఫ్ ఎం ఎల్ సి అభ్యర్థుల గెలుపు హర్షాతిరేకాలు




**డోన్:** ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణా రాష్ట్రాలలో జరిగిన ఎం ఎల్ సి ఎన్నికల్లో యుటియఫ్ బలపర్చిన అభ్యర్థులు ఐ.వెంకటేశ్వరరావు, కె.యస్. లక్ష్మణరావు, పాకలపాటి రఘువర్మ, తెలంగాణలో ఏ.నర్సిరెడ్డి ఎంఎల్‌సిలుగా గెలవడం పట్ల యుటియఫ్ డోను డివిజన్ శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ సభ నిర్వహించారు.

డోను మండల శాఖ అధ్యక్షులు ప్రసాద రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సీనియర్ నాయకులు మాణిక్యం శెట్టి,జిల్లా కార్యదర్శులు సుబ్బా రెడ్డి,అబ్దుల్ లతీఫ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్ ఎస్ బాబు హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో బొజ్జన్న, లక్ష్మయ్య, రఘు నాయక్, నరసింహా రెడ్డి, చిన్నప రెడ్డి, అంజనప్ప, చంద్ర మోహన్, హుస్సేన్ బాషా, నరసింహారావు, రమేష్, సంజీవరెడ్డి, సంజీవ రాయుడు, సురేష్, మద్దిలేటి, సాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా

### ఎమ్మెల్సీల గెలుపు విజయోత్సవ సభ




యుటియఫ్, ఏపిటిఎఫ్, ఎస్టియుల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీల విజయోత్సవ సభను ఉపాధ్యాయభవన్ అనంతపురం నందు మార్చి 28న నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ డా॥ యం.గేయానంద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ మన రాష్ట్రంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీల గెలుపు ఉద్యమాల విజయమని, ఆయా ప్రాంతాల గ్రాడ్యుయేట్లు, ఉపాధ్యాయులు ఉద్యమ అభ్యర్థులను గెలిపించినం దుకు వారికి అభినందనలు, అలాగే తెలంగాణలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏ.నర్సిరెడ్డిగారిని గెలిపించడం అభినందనీయమన్నారు. ఇది ఒక గొప్ప మార్పు అని ఇది అలాగే కొనసాగి అన్ని ఎన్నికల్లో పోరాట యోధుల్ని గెలిపించాలన్నారు.

పూర్వ జిల్లా అధ్యక్షులు ఇమాంసాహెబ్, రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్, సీనియర్ నాయకులు సి.కె.నాగేంద్రబాబు, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం.సుధాకర్, ఎస్.వి.వి. రమణయ్యలు మాట్లాడుతూ ఈ ఎన్నిక డా॥బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశించిన ప్రజాస్వామ్యానికి నిదర్శనమని, కోట్లాది రూపాయలు వెచ్చించిన కార్పొరేట్ అభ్యర్థులను ఓడించడం ఉపాధ్యాయ సంఘాల ఐక్యతకు చిహ్నమని, భవిష్యత్తులో ఐక్యఉద్యమాలు చేయడం అవసరమని, సమస్యలను పోరాటాల ద్వారా సాధించాలన్నారు.

ఈ సమావేశంలో ఏపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రఘురామిరెడ్డి హాజరైనారు. అలాగే యుటియఫ్ సహాధ్యక్షురాలు సరళ, కోశాధికారి సాయినాథ్‌బాబు, జిల్లా కార్యదర్శి నాగేంద్ర, ప్రమీళ, ఆడిట్ కన్వీనర్ అనిల్‌కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ దేవేంద్రమ్మ, నాయకులు సుబ్బా రాయుడు, సలావుద్దీన్, ఓబులేసు, ఖాన్, నాయుడు, రాజ్‌కుమార్, సంజీవ, లింగమయ్య, వీరన్న, రామాంజనేయులు తదితరుల ఆధ్వర్యంలో పాల్గొన్నారు.

జిల్లాలో ఉరవకొండ, ధర్మవరంలలో జయచంద్రారెడ్డి, రామప్ప చౌదరిల ఆధ్వర్యంలో విజయోత్సవ సభలను ఘనంగా నిర్వహించడ మైనది. ధర్మవరం, గుంతకల్లులో అశ్వతప్ప, మోహన్‌బాబులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**విజయనగరం జిల్లా**

**చైతన్యవంతంగా నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం**

**మక్కువ :**




మండల సదస్సు ములక్కాయవలస ఆదర్శ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. జిల్లా సహాధ్యక్షులు పి.మధుసూధనరావు ఆధ్వర్యంలో సుగుణకుమారి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్ కె.విజయగౌరి వక్తగా పాల్గొని మాట్లాడారు. మోడల్ స్కూలు ప్రిన్సిపాల్ శ్యామ్‌సుందర్, మక్కువ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఇ.దేవి, అన్నపూర్ణ, జయ, లక్ష్మి, దీనమ్మ, మండల యుటియఫ్ నాయకత్వం పాల్గొన్న ఈ సదస్సులో కెజిబివి, ఐటిడిఏ, మోడల్ స్కూల్స్, సిఆర్‌టిలు, మండల, జిల్లా పరిషత్ ఉపాధ్యాయినిలు 140మంది పాల్గొన్న ఈ సదస్సుకి మండల సహాధ్యక్షులు వై.ఎరకమ్మ వందన సమర్పణ చేశారు. మండల నాయకత్వం శంకరరావు, సత్యన్నారాయణ, రాంబాబులు పాల్గొన్నారు.

**సాలూరు :** మండల సహాధ్యక్షులు బి.లక్ష్మి అధ్యక్షతన దత్తివలస ప్రాథమిక పాఠశాలలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సదస్సులో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.రాజామణి పాల్గొని మహిళా దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. జిల్లా కార్యదర్శి బి.విజయ్ కుమార్, మహిళా టీచర్లనుద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సూర్యకుమారి, బేగం, లక్ష్మి, సింహాచలం, లలిత, జగదీష్, మన్మధరావులు పాల్గొన్నారు. ఈ సదస్సులో 80మంది పాల్గొన్నారు.

**రామభద్రపురం:**



మండల కేంద్రంలో పూడివీధి పాఠశాలలో యుటియఫ్ మహిళా విభాగం మండల కన్వీనర్ కస్తూరి అధ్యక్షతన జరిగిన సదస్సులో యుటియఫ్ మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్ కె. విజయగౌరి, ఎంఇఓ తిరుమల ప్రసాద్, యుటియఫ్ జిల్లా కార్యదర్శి వి.ప్రసన్నకుమార్‌లు పాల్గొని మాట్లాడారు. కో-కన్వీనర్లు పద్మజ, శ్రీదేవి, సుందరి, జ్యోతి, హైమావతి, స్వర్ణ, అనూష, సుజాత, లక్ష్మి, గీతలు పాల్గొన్నారు.

**బొబ్బిలి పట్టణం, రూరల్ కేంద్రాలు :**



బొబ్బిలిలో ప్రభుత్వ బాలి కోన్నత పాఠశాలలో బొబ్బిలి పట్టణశాఖ సహాధ్యక్షులు శారదారాణి అధ్యక్షతన జరిగిన సదస్సులో యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.విజయగౌరి, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయిని జ్యోతి, జిల్లా నాయకులు స్వామినాయుడు, సత్యన్నారాయణ, చిట్టిబాబులు పాల్గొని మాట్లాడారు. సీతానగరం, బాడంగి, బొబ్బిలి మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సదస్సుకు బొబ్బిలి మండలశాఖ ప్రధాన కార్యదర్శి ఎ.పకీరు నాయుడు వందన సమర్పణ చేశారు. కృష్ణ కుమారి, జ్యోతి, అనూషలను ఘనంగా సన్మానించారు.

**తెర్లాం :**



తెర్లాం మండలం మండల రిసోర్స్ భవనంలో యుటియఫ్ ఆధ్వర్యంలో మహిళా సదస్సును నిర్వహించారు. ఈ సదస్సు మునుస్వామి, వెంకటరమణ, అజయ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జ్యోతి అధ్యక్షతన జరిగిన సదస్సులో 40మంది మహిళా టీచర్లు పాల్గొన్నారు. చిన్నమ్మలు, కుసుమ తదితరులు మాట్లాడారు.

**పార్వతీపురం :**

పార్వతీపురంలో హిందీ కళాశాలలో పార్వతీపురం మండలం, పట్టణం, గరుగుబిల్లి, కొమరాడు, జియ్యమ్మవలస మండ లాల మహిళా టీచర్లు మార్చి 8న జరిగిన సదస్సులో పాల్గొన్నారు. ఈ సదస్సుకు 200మంది మహిళా టీచర్లు పాల్గొన్న ఈ సదస్సులో

ప్రముఖ కవి గంటెడ గౌరునాయుడు, ప్రిన్సిపల్ మంచుపల్లి శ్రీరాములు మహిళా సబ్ కమిటీ కో-కన్వీనర్ వి.జ్యోతి, ఐద్వా నాయకులు మాట్లాడారు. బి.జ్యోతి అధ్యక్షత వహించారు.



యుటియఫ్ మహిళా నాయకులు భరతలక్ష్మి, విజయలక్ష్మి, రమణి, గోవిందమ్మ, జయలక్ష్మి తదితరులు మండల శాఖల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పాల్గొన్నారు.

**గుమ్మలక్ష్మీపురం :** మండల కేంద్రంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఎన్.గీత ఆధ్వర్యంలో వై.హెచ్.టి.భవనంలో ఘనంగా నిర్వహించారు. యుటియఫ్ నాయకులు కుమారి అధ్యక్షతన జరిగిన సదస్సులో దాదాపు 100మంది మహిళా టీచర్లు పాల్గొన్నారు. ఈ సదస్సులో ఐద్వా నాయకులు ఉమామహేశ్వరి, యుటియఫ్ జిల్లా కార్యదర్శి గీతలు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కూర్మారావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**కొత్తవలస :**




కొత్తవలస మండల కేంద్రంలో యుటియఫ్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన సదస్సుకు ఆ మండల శాఖ అధ్యక్షులు నిర్మల కుమారి అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో జిల్లా సహాధ్యక్షులు జి.పార్వతి, మండల ప్రధానకార్యదర్శి విజయగౌరి, యుటియఫ్ సీనియర్ నాయకులు కె.వెంకటనాయుడు, మండలంలో గల ఉన్నత, మండల పరిషత్, కెజిబివి పాఠశాలల నుండి మహిళా టీచర్లు సదస్సులో పాల్గొన్నారు.

**గుర్ల :** గుర్ల మండల కేంద్రంలో ఆ మండల మహిళా టీచర్లతో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆ మండల సహాధ్యక్షులు, జిల్లా మహిళా విభాగం కో-కన్వీనర్ శ్రీదేవి వక్తగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర కౌన్సిలర్ కె.శ్రీనివాసరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

**పూసపాటిరేగ :** పూసపాటిరేట మండల కేంద్రంలో మహిళా టీచర్ల సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సులో మండల విద్యాశాఖాధికారి ప్రకాశరావు, యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు, మహిళా సబ్ కమిటీ నాయకులు జైనాబీలు పాల్గొని మాట్లాడారు.

### విశాఖపట్నం జిల్లా

#### ఉద్యమాలకు మహిళలే నాయకత్వం వహించాలి

ఉద్యమాలన్నింటికీ మహిళలే నాయకత్వం వహించాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి రాము అన్నారు. విశాఖపట్నం మరియు పాడేరులలో మార్చి 8న మహిళా దినోత్సవం 500మంది మహిళలతో జరిగింది. రాము మాట్లాడుతూ మహిళా చైతన్యానికి యుటియఫ్ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు మణి, ప్రభావతి, ఉపవిద్యాశాఖాధికారి లక్ష్మినరసమ్మ, రఘువర్మ, జిల్లా సహాధ్యక్షులు శ్రీలక్ష్మి, జిల్లా ప్రధానకార్యదర్శి చిన్నబ్బాయి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగమణి, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు. అరకు, డుంబ్రిగుడా, పెదబయలు, ముంచిగపుట్‌లలో జరిగిన కార్యక్రమాలలో జిల్లా సహాధ్యక్షుడు రాంబాబు, కార్యవర్గ సభ్యులు రఘునాథ్, నీలకంఠం, మహేష్, చిట్టిబాబు, వెంకటలక్ష్మి, ఉషారాణి, బలిమ్మి తదితరులు పాల్గొన్నారు.

### తూర్పుగోదావరి జిల్లా

#### అంతర్జాతీయ మహిళా దినోత్సవం




**మామిడికుదురు:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మామిడికుదురు మండల విద్యావనరుల కేంద్రంలో ఎన్.నాగదేవి అధ్యక్షతన యుటియఫ్ ఐద్వా, అంగన్వాడీ టీచర్స్, ఆశా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పుల్వామా ఉగ్రదాడుల్లో దేశ రక్షణకై ప్రాణాలర్పించిన వీరజవానులకు, దేశవ్యాప్తంగా దుర్మార్గుల దాడులు అత్యాచారాలలో ప్రాణాలు కోల్పోతున్న మహిళలు, బాలికల ఆత్మశాంతికి ఎల్.కుసుమాదేవి సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు.

నాగదేవి మాట్లాడుతూ ఆటవిక సమాజం నుండి పారిశ్రామిక విప్లవంవరకు స్త్రీ నిర్ణాయక శక్తిగా ఉండి తన ఆధిపత్యాన్ని కొనసాగించిందని తదనంతర పరిణామాల్లో స్త్రీలు తమ హక్కులు కోల్పోయారని, తమ హక్కులు రక్షణకై పోరాటాలు సాగించే క్రమంలోనే మహిళా దినోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖాధికారి కె.పి.సిహెచ్.వి. ప్రసాద్ రాజు మాట్లాడుతూ మహిళా హక్కుల రక్షణ పోరాటాల్లో విద్యావంతులైన మహిళలు ముందుండి ఉద్యమాలు నిర్వహించాలని సందేశమిస్తూ శుభాకాంక్షలు అందించారు.

యుటియఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.విజయగౌరి మాట్లాడుతూ మహిళలు ఆత్మ విశ్వాసంతో సమస్యలను, సామాజిక దురాచారాలను అధిగమించి పురోగతి సాధించాలని, నూతన నైపుణ్యాలతో ప్రగతి పథంలో పయనించాలని, వృత్తితో పాటు సామాజికంగాను ఉద్యమపరంగాను తమవంతు బాధ్యతను మరింత సమర్థవంతంగా నిర్వర్తించాలని ఉత్తేజపూరితమైన సందేశాన్ని ఇచ్చారు.

ఐద్వా జిల్లా కార్యదర్శి సిహెచ్.రమణి మాట్లాడుతూ శ్రామిక,

ఐద్వా సంఘాలు పోరాటాల్లో ఉద్యోగినులు పాల్గొంటూ మహిళా రక్షణ చట్టాలపై అవగాహన కలిగి సమాజాన్ని చైతన్యపరచి తమ బాధ్యతను సమర్థంగా నిర్వర్తించాలన్నారు. సిఐటియు డివిజన్ కార్యదర్శి టి.వరలక్ష్మి మాట్లాడుతూ సమర్థవంతంగా నిర్వహించే శ్రామిక మహిళా ఉద్యమాలు విజయవంతమైన సందర్భాలను ఉటంకించారు. ఎం.భ్రమరాంబ, ఎల్.నాగమణి, కె.పద్మశ్రీలు మాట్లాడుతూ పోరాటాల్లో మహిళల బాధ్యతను గుర్తుచేశారు. అంగన్వాడీ టీచర్ల నుండి ఎన్.అన్నపూర్ణ, బి.సూర్యకాంతం, ఆశా, ఐద్వాల నుండి డి.దుర్గభవాని, కె.సూర్యావతి మహిళా హక్కుల రక్షణకై పోరాటాల ఆవశ్యకతను వివరించారు. కె.అరుణజ్యోతి, ఎం.విజయగౌరి, జి.పల్లాలమ్మ, జి.నాగలక్ష్మి, ఎన్.వరలక్ష్మి, ఎ.కొండయ్య, కె.ఎస్.వి.లక్ష్మి, ఎన్. వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా

### అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తిని కొనసాగించాలి

పోరాటం ద్వారా హక్కులను సాధించడం అనేది అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తిని మహిళలందరు కొనసాగించాలి అని సీనియర్ మహిళా సంఘం నాయకులు వనలక్ష్మి తెలిపారు. యుటియఫ్, మహిళా సంఘం(ఐద్వా) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం యుటియఫ్ గుంటూరు జిల్లా కార్యాలయంలో మార్చి 8న యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు బి.ఆది లక్ష్మి అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా వనలక్ష్మి మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులు గతంకంటే రూపాన్ని మార్చుకొని మరొక పద్ధతిలో దాడులు కొనసాగడం సభ్యసమాజం అభివృద్ధికి ఆటంకమని తెలిపారు. సాధారణ ప్రకృతిసిద్ధమైన పిరియడ్‌ని అడ్డం పెట్టుకొని అణిచివేసే చర్యలు ఇప్పటికీ కొనసాగడం పట్ల తీవ్ర నిరసన తెలిపారు. మహిళలను ప్రశ్నించే ధైర్యాన్ని ఇవ్వండి చదువు ఒక్కటే మహిళల సమస్యలు పరిష్కారం చెయ్యలేదు. ఆర్థిక సమానత్వం సాధించడానికి మహిళలు కృషి చేయాలని కోరారు.

ఐద్వా జిల్లా కార్యదర్శి అరుణ మాట్లాడుతూ మద్యం ఒక ప్రక్క ప్రభుత్వాలు ఆదాయ వనరుగా భావిస్తూ మరొక ప్రక్క మహిళలకు రాయితీలు ప్రకటిస్తూ మహిళల పట్ల కపట ప్రేమ కనపరుస్తున్నా రని విమర్శించారు.

యుటియఫ్ సీనియర్ నాయకురాలు టి.వినోద మాట్లాడుతూ ఉద్యోగిగా తన బాధ్యతను మహిళలు నిర్వహిస్తూ ఇంటిపనిలో పూర్తిగా పనిచేస్తున్నా సమాజం, కుటుంబం పట్ల బాధ్యతగా పనిచేస్తున్నా గుర్తింపు లేకపోవడం పట్ల తీవ్ర ఆవేదన తెలిపారు. బి.ఆదిలక్ష్మి మాట్లాడుతూ మహిళల హక్కుల కోసం మనతోపాటు నిరంతరం జరిగే పోరాటాల్లో పాల్గొంటున్న ప్రస్తుతం కృష్ణా- గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా పోటీచేస్తున్న కె.యస్.లక్ష్మణ రావుని మహిళలందరు గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు పి.పుష్పావతి పాల్గొన్నారు. కె.యస్.లక్ష్మణరావు మాట్లాడుతూ 198 దేశాల్లో మహిళా ఉత్సవాలు జరుగుతున్నాయి. చట్టంముందు స్త్రీ పరుషులందరు సమానం అని రాజ్యాంగం చెప్పింది. కాని ఆచరణలో అమలు జరగటం లేదు. పోరాటం ద్వారానే హక్కులు సాధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు కె.నాగమల్లేశ్వరరావు, ఎన్.వి.జగదీష్, షకలాబేగం తదితరులు పాల్గొన్నారు.

### మహిళా దినోత్సవ వేడుకలు

**తెనాలి:** పోరాటాలలో అధిక సంఖ్యలో పాల్గొనడం ద్వారా మహిళలు తమ హక్కులు తామే సాధించుకోవాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.పద్మావతి అన్నారు. మార్చి 8న తెనాలి ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి కె.విజయలక్ష్మి అధ్యక్షత వహించారు. పద్మావతి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా మహిళలపై దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలు చైతన్యవంతం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్‌విఎస్ సత్యకుమారి, అనిత, జిల్లా కార్యదర్శులు గయాసుద్దౌలా, సాంబశివరావు, సూర్యప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా

### ప్రకాశంజిల్లా వ్యాప్తంగా యు.టి.యఫ్ మహిళా విభాగం, NFWT ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడిన అంతర్జాతీయ మహిళాదినోత్సవం



**ఒంగోలు :** యు.టి.యఫ్ జిల్లాకార్యాలయంలో మార్చి 8,2019న అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈకార్యక్రమానికి నేషనల్ ఫోరం ఫర్ ఉమెన్ టీచర్స్ (NFWT) జిల్లా ప్రధానకార్యదర్శి జి.ఉమామహేశ్వరి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఆమెమాట్లాడుతూ పనిగంటల తగ్గింపు, సమాన పనికి సమాన వేతనం, ఓటుహక్కు, పని పరిస్థితుల మెరుగుదల మొదలగు డిమాండ్‌ల సాధనకోసం ప్రపంచ మహిళల ఉద్యమాల నేపధ్యంలో 1910సం॥లో అంతర్జాతీయ మహిళాదినోత్సవానికి అంకురార్పణ జరిగింది. ఈ రోజు మనం సాధించుకున్న ప్రతి సౌకర్యం వెనుక ఎంతో పోరాటం ఉందని కాబట్టి పోరాటాల వలనే సమస్యలు పరిష్కారమౌతాయని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అడిషనల్ ఎస్పీ ఎం.రజిని మాట్లాడుతూ స్త్రీలు మానసిక, శారీరక శ్రమతో పాటు పని ఒత్తిడితో సతమతమౌతూనే అన్నీరంగాలలో దూసుకెళ్తూన్నారని, ఆడపిల్లలో చిన్నతనంనుండే ధైర్యాన్ని నూరిపోయాలని, ఆత్మరక్షణ మెలుకువలు పెంపొందింప చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో మరొక ముఖ్య అతిథి డా॥వి.ప్రశాంతి

మాట్లాడుతూ మహిళలు ఎదుర్కొంటున్న అనేక ఆరోగ్య సమస్యలను ప్రొజెక్టర్ ద్వారా వివరించారు. యు.టి.యఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు డి.వీరాంజనేయులుగారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజానికి దిక్సూచిగా పనిచేయాలని, సమాజమును చైతన్యవంతం చేయుటకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. యు.టి.యఫ్ జిల్లా అధ్యక్షులు యస్.రవి మాట్లాడుతూ యు.టి.యఫ్ చేస్తున్న ఉద్యమాలను వివరిస్తూ అన్నీ ఉద్యమాలలోను మహిళా ఉపాధ్యాయులు ముందునిలవాలని కోరారు. యు.టి.యఫ్ జిల్లా సహాధ్యక్షురాలు పి.రాజసులోచనగారు మాట్లాడుతూ మహిళలు సమానత్వంకోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి మున్వర్‌గారు మాట్లాడుతూ మహిళల పట్ల వివక్ష చిన్నచూపుకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యు.టి.యఫ్ జిల్లా కార్యదర్శి యం.లెనీనా, డి.జ్యోత్స్న, జి.వీరమ్మ, టి.సరోజని, యు.జ్యోతి, పి.హేమలత, కె.సౌందర్య, యస్.ప్రసన్నగార్లు పాల్గొన్నారు. ఒంగోలు డివిజన్ మరియు కందుకూరునుండి 220మంది మహిళా ఉపాధ్యాయులు పాల్గొనడమైనది.

**మార్కాపురం :-** మార్కాపురంలోని జిల్లాపరిషత్(బాలికల) పాఠశాలనందు జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి యు.టి.యఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలైన ఆర్.యం.ఝాన్సీపాల్ అధ్యక్షత వహించారు. యు.టి.యఫ్ సీనియర్ నాయకులైన యం.ప్రేమమ్మగారు, NFWT ఉపాధ్యక్షులైన యస్.మహాలక్ష్మీ, డి.పార్వతమ్మగారు హాజరయ్యారు. ఈకార్యక్రమానికి మార్కాపురంలోని ప్రాంతీయ మండలాలనుండి దాదాపు 235మంది మహిళాఉపాధ్యాయులు హాజరైనారు. యు.టి.యఫ్ జిల్లా కార్యదర్శి బి.శ్రీరాములు మరియు విశిష్ఠ అతిధులుగా మున్సిపల్ చైర్‌పర్సన్ వి.రాధిక, ఇందిరావిద్యాసంస్థల చైర్మన్ ఇందిరా, తర్లుపాడు యం.ఇ.ఓ సుజాత, మార్కాపురం, పెద్దారవీడు యం.ఇ.ఓలు, మోడల్‌స్కూల్ ప్రిన్సిపల్ సరళ, ఐద్వానాయకురాలు కళావతి, జెడ్.పి.హెచ్.యస్ (బాలికల) హెచ్.యం. శార్వానీ హాజరయ్యారు.

**దరిశి :-** దరిశిలో అంతర్జాతీయ మహిళాదినోత్సవ కార్యక్రమానికి జిల్లాపరిషత్ హైస్కూల్ (బాలికల) హెచ్.యంగారు శ్రీమతి బి.రమాదేవిగారు అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమంలో శ్రీమతి కె.శ్రీదేవిగారు, సీనియర్ సివిల్ జడ్జీ, యస్.వాణి, జూనియర్ సివిల్ జడ్జీ (దర్శి).ముఖ్య అతిథిలుగా హాజరయినారు. వి.మాలకొండారెడ్డి, జె.వి.వి సీనియర్ నాయకులు, యు.టి.యఫ్ మండల అధ్యక్షులు బి.భాస్కర్‌రెడ్డిగారు హాజరయినారు. ప్రాంతీయ మండలాల నుండి 64మంది మహిళా ఉపాధ్యాయులు హాజరయినారు.

**ముండ్లమూరు :-** యు.టి.యఫ్ మండల ఉపాధ్యక్షురాలు పి.కవిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముండ్లమూరు హెచ్.యం పి.శ్రీరామ చంద్రమూర్తి, యం.ఇ.ఓ ఇ.శ్రీనివాసరావు, డా॥జ్యోతిగారు, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పాల్గొన్నారు.

**ఎర్రగొండపాలెం :-** ఎర్రగొండపాలెంలో జరిగిన అంతర్జాతీయ మహిళాదినోత్సవ కార్యక్రమానికి యు.టి.యఫ్ మండల మహిళాకార్యదర్శి సి.హెచ్.సరస్వతి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా యం.ఇ.ఓ టి.ఆంజనేయులు, యు.టి.యఫ్ జిల్లా కార్యదర్శి శ్యాంరాజుగారు, యం.డి.ఓ షేక్.మౌలగారు హాజరయినారు.

**అద్దంకి :-** అద్దంకి బాలికల ఉన్నత పాఠశాలలో అద్దంకి మండలశాఖ ఉపాధ్యక్షురాలు గొట్టిపాటి శ్రీదేవిగారి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళాదినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దయామణిగారు, రోటరీయన్ యన్.శ్రీలక్ష్మీ, బాలికల హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని మాధవిలత, జిల్లాపరిషత్ హైస్కూల్ కాకానిపాలెం ఉపాధ్యాయిని సరోజినిని సభలో ఘనంగా సన్మానించారు. యం.ఇ.ఓ విజయకుమార్‌గారు, డా॥వై.హనుమంత రావు, న్యాయవాది కె.కుసుమలత,యు.టి.యఫ్ అద్దంకి ప్రాంతీయ మండలాల మహిళాకమిటీ బాధ్యులు కె.రత్నకుమారి, యు.టి.యఫ్ జిల్లాకార్యదర్శి సర్వేశ్వరరావు, పరిసర మండలాల నుండి మహిళా ఉపాధ్యాయులు 70మంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

**చీరాల :-** యు.టి.యఫ్ ఆధ్వర్యంలో చీరాల ప్రాంతీయ మండలాల ఆధ్వర్యంలో స్థానిక యన్.జి.ఓ హోమ్‌నందు జరిగిన అంతర్జాతీయ మహిళాదినోత్సవ కార్యక్రమానికి యు.టి.యఫ్ రాష్ట్రకౌన్సిలర్ యం.జానమ్మ అధ్యక్షత వహించారు. పిడియాట్రిషన్ నన్నపనేని శ్రావణి, ప్రముఖన్యాయవాది కరుణకుమారి, యు.టి.యఫ్ జిల్లాకార్యదర్శి జి.సూరిబాబు, యు.టి.యఫ్ జిల్లా కార్యదర్శి షేక్ జానీభాషా, NFWT జిల్లాకార్యదర్శులు సి.హెచ్.మాధవి, ఝాన్సీ, యు.టి.యఫ్ సీనియర్ నాయకులు కె.వీరాంజనేయులు, జి.నాగేశ్వరరావు, పి.సీతారామారావు, షేక్ మహమ్ముద్ ఖాసీం, జె.వి.వి నాయకులు కె.రామారావుగారు మరియు చీరాల ప్రాంతీయ మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పాల్గొన్నారు.

**కారంచేడు :**



అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఉష పాల్గొన్నారు. కార్యక్రమంలో యుటియఫ్ మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు భవానీప్రసాద్, జి.రమేష్ రెడ్డి, సిహెచ్. రాజేష్, పి.మురళీకృష్ణ, కొడవలివారిపాలెం, కుంకలమర్రు స్కూల్ కాంప్లెక్స్ చైర్‌పర్సన్లు ఉమాదేవి, పద్మావతి, యుటియఫ్ మహిళా ఉపాధ్యాయులు, పిఇటి బి.లలితాంబ తదితరులు పాల్గొన్నారు.

**మార్టూరు డివిజన్ :-** మార్టూరులో యు.టి.యఫ్ మరియు సి.ఐ.టి.యు సంఘాలు సంయుక్తంగా అంతర్జాతీయ మహిళా

దినోత్సవ కార్యక్రమం జరిగింది. డివిజన్ NFWT ఉపాధ్యక్షురాలు బి.సుభాషిణి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధులుగా డా॥పద్మావతి, మహిళా నాయకురాలు, జి.అనిత, కె.పద్మావతి, కె.రాణి, జిల్లా కార్యదర్శి రవిబాబు, యు.టి.యఫ్ మండల అధ్యక్ష, ప్రధానకార్య దర్శులుతోపాటు సి.ఐ.టి.యు నాయకులు బి.హనుమంతరావు, కె.పద్మావతి, మధులు మాట్లాడారు.

**కనిగిరి డివిజన్ :-** కనిగిరి యు.టి.యఫ్ ఆఫీసు నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8న ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి యు.టి.యఫ్ హెచ్.యం.పాడు మండలశాఖ సహాధ్యక్షురాలు కె.సుష్మగారు అధ్యక్షత వహించారు, NFWT జిల్లా అధ్యక్షురాలు జి.వి.సుబ్బరత్నం, డా॥హరిత, యు.టి.యఫ్ రాష్ట్రకౌన్సిలర్ యన్.రామచంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శి షేక్.ఖాజా రహంతుల్లా హాజరయినారు.

**గిద్దలూరు :-** స్థానిక విశ్వభారతీ టెక్నోస్కూలునందు యు.టి.యఫ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళాదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యు.టి.యఫ్ రాచర్ల మండలశాఖ ఉపాధ్యక్షురాలు వై.వి.రంగమ్మ అధ్యక్షత వహించారు. ఈ కార్య క్రమానికి జిల్లా మహిళా విభాగం సభ్యురాలు కె.నాగమణి, బండారు ఆదిలక్ష్మి, స్థానిక యం.ఇ.ఓ సూరా కాశీరంగారెడ్డి, యు.టి.యఫ్ రాష్ట్రకౌన్సిలర్ రంగారెడ్డి, జిల్లాకార్యదర్శి బి.రంగారెడ్డి, గిద్దలూరు డివిజన్‌లోని మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

**త్రిపురాంతకం :-** త్రిపురాంతకంలో అంతర్జాతీయ మహిళాదినోత్సవం స్థానిక యం.ఆర్.సిలో యు.టి.యఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మండల ఉపా ధ్యక్షురాలు శ్రీమతి ఎ.రవణగారు అధ్యక్షత వహించారు. మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.సురేష్‌బాబు ఎ.సుందర్‌రెడ్డిలు, యు.టి.యఫ్ స్టేట్ కౌన్సిలర్ బి.వి.నరసింహారావు, వి.సరస్వతి, యం.సంధ్యారాణి, బి.అచ్చమాంబ మొదలగువారు పాల్గొన్నారు.

**నెల్లూరు జిల్లా**

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**కోట :** నెల్లూరు జిల్లా కోట మండల శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం వేడుకలు జరిగినవి. మండలశాఖ సహాధ్యక్షులు యల్.మంజుల సభాధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా విచ్చేసిన యన్.బి.కె.ఆర్ సైన్స్ & ఆర్ట్స్ కాలేజి ఫిజికల్ డైరెక్టర్ అమ్మాజీ మాట్లాడుతూ యుటియఫ్ అభ్యుదయ భావాలు కలిగిన సంస్థ కావడం వలనే ఇలాంటి కార్యక్రమం నిర్వహించినది అని తెలియ చేశారు.యుటియఫ్ పోరాటం వలన వచ్చిన కౌన్సిలింగ్ విధానం వలన మహిళా ఉపాధ్యాయులు ఎన్నో సౌకర్యాలు పొందగలిగారని జిల్లా కార్యదర్శి ఇ.వేణుగోపాల్ గారు తెలియ చేశారు. జిల్లా కార్యదర్శి సుమాయిష్ మాట్లాడుతూ రాజా రామ మోహన్ రాయ్, కందుకూరి వీరేశలింగం వంటి సంఘ సంస్కర్తలు తోడ్పాటు వలనే అనేక దురాచారాలు అంతమైనాయి అని తెలిపారు.

ఈ సందర్భంగా కె.పరమేశ్వరి, బి.మేరీవసుంధర, జి.పుష్పావతి సన్మానించారు. అధ్యక్షులు రంతుల్లా, ప్రధాన కార్యదర్శి యం.మనోహర్, కోశాధికారి ఇ.సుధాకర్, మండల నాయకులు వేళాంగణమ్మ, మరియమ్మ, ప్రతాప్, కోటేశ్వరరావు,సూర్యనారాయణ, చిట్టమూరు నాయకులు ప్రతాప్ రెడ్డి,రమేష్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

**చిత్తూరు జిల్లా**

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**శ్రీకాళహస్తి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం బాలికల ఉన్నత పాఠశాల శ్రీకాళహస్తినందు జరిగింది. ఈ కార్యక్రమం చిత్తూరు జిల్లా మహిళా కమిటీ కన్వీనర్ దినమణి అధ్యక్షతన జరిగినది.

తొట్టంబేడు సీనియర్ కార్యకర్త టి.సుజాత మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళా ప్రాతినిధ్యం చాలా అవసరమని, ఇంటి బాధ్యతలు చూసుకుంటూనే సమాజంలోని మహిళలను చైతన్య పరచడానికి తమ వంతు కృషి చేయాలని చెప్పారు. ప్రస్తుత సమయంలో మహిళలు బయటకు వచ్చి పోరాటాలు చేయాల్సిన సమయం ఆసన్నమైనదని, దీనికి ప్రతి మహిళ ఉద్యమించాలని కోరారు.

రాష్ట్ర కౌన్సిలర్ జ్ఞానప్రసూనాంబ మాట్లాడుతూ సంవత్సరానికి ఒక రోజు వచ్చే ఈ కార్యక్రమానికి ఏదో సర్టిఫికెట్స్ కోసమో, లేక ఏదో పదిమంది కలిసి మాట్లాడుకోవచ్చునే ఉద్దేశంతోనే ఈ సమావేశానికి వచ్చేటట్టుగా కాకుండా అటు పేద వర్గాలను ఆదుకునేందుకు వాడుకోవాలని అన్నారు.

చిత్తూరు జిల్లా మహిళా కమిటీ కన్వీనర్ దినమణి మాట్లాడుతూ మహిళా దినోత్సవంను ఇటు ఉద్యోగస్తులే కాకుండా గ్రామాలలోని లేదా పట్టణ ప్రాంతాల్లోని సుదూర ప్రాంతాల్లోని మహిళలు కూడా ఈ కార్యక్రమాన్ని ఎప్పుడైతే ఆనవాయితీగా జరుపుకుంటారో ఆరోజే అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ఒక సార్థకత ఏర్పడుతుంది అని తెలియజేశారు.

సీనియర్ కార్యకర్త శ్రీలత మాట్లాడుతూ ఏప్రిల్‌లో రిటైర్ అవుతున్నానని, కానీ యుటిఎఫ్ చేసే అన్ని పోరాటాలలో పాల్గొంటానని హామీ ఇచ్చారు.

తొట్టంబేడు మహిళా కార్యదర్శి శిరీష మాట్లాడుతూ మహిళా సమస్యల గురించి ఎవ్వరూ ఏ ఇబ్బంది ఎదురైనా మాకు ఫోన్ చేయండి అని, వాటికి మేము పరిష్కారం చూపడానికి తమ శాయశక్తులా కృషి చేస్తామని తెలిపారు.

కె.వి.బి.పురం మండల సహాధ్యక్షురాలు గీత మాట్లాడుతూ ప్రతీ పురుషుని విజయం వెనుక స్త్రీ ఉంటుందో, అలాగే వారి సహకారం లేనిదే మనం కొన్ని పనులు చేసుకోలేమని చెప్పారు.

దీపిక మాట్లాడుతూ మహిళలకు రక్షణ కరువవుతున్న ఈ నేపథ్యంలో ప్రతి మహిళ కూడా తన బిడ్డలను చిన్న వయసు నుండే సమాజంలోని లోటుపాట్లను తదనుగుణంగా బిడ్డలను పెంచి పోషించడానికి శాయశక్తులా కృషి చేయాలని ఎప్పుడూ చదువుపైనే కాకుండా మానసిక ఉల్లాసానికి శారీరక దారుఢ్యానికి విద్యలను నేర్పుతూ తదనుగుణంగా ధైర్యాన్ని పెంచడానికి తమ పిల్లల్ని చిన్నవయస్సు నుండే తగిన తర్ఫీదు ఇవ్వాలని తెలియజేయడం జరిగింది.

రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు, డివిజన్ కన్వీనర్ సూర్యప్రకాష్, సీనియర్ నాయకులు గోపాలకృష్ణ, జిల్లా కార్యదర్శులు మధు, దామోదరం శెట్టిలు కూడా మాట్లాడారు. ఈ కార్యక్రమంకు శ్రీకాళహస్తి డివిజన్ పరిధిలోని శ్రీకాళహస్తి రూరల్, శ్రీకాళహస్తి అర్బన్, తొట్టంబేడు, కెవిబిపురం, బుచ్చినాయుడుకండ్రిగ, ఏర్పేడు మండలం నుండి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా

### ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**ప్యాపిలి :** యుటియఫ్ ప్యాపిలి మండల శాఖ ఆధ్వర్యంలో ప్యాపిలి లోని బాలికల ఉన్నత పాఠశాల యందు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

యుటియఫ్ కర్నూల్ జిల్లా కార్యదర్శి శాంతి ప్రియ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి అబ్దుల్ లతీఫ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శాంతి ప్రియ మాట్లాడుతూ మహిళా దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను,ఆవశ్యకతను,దానీ పూర్వా పరాలను క్షుణ్ణంగా తెలిపారు. సమాజంలో స్త్రీ యొక్క స్థానం ఏంటి ఎలాంటి సామర్థ్యాలలొ ముందుకు వెళ్తున్నారు లాంటీ వివిధ అంశాలపై విశదీకరించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లతీఫ్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా ముందుకు వెళ్తున్నారనీ కొన్ని రంగాల్లో పురుషుల కంటే ముందు ఉన్నారని తెలిపారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మండలం లోని మహిళా ఉపాధ్యాయులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన ఉపాధ్యాయినీలకు బహుమతులు అందచేసారు.

అనంతరం మండలం లోని మహిళా ఉపాధ్యాయులు సీనియర్ ఉపాధ్యాయులు శ్రీలత, మంజుల, ఆస్మా బేగం మరియు సరస్వతిలను సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నరసింహా రెడ్డి,ఉన్నత పాఠశాల ఇన్ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్న,మండల అధ్యక్షులు రఘు నాయక్,మండల సీనియర్ నాయకులు లక్ష్మి నాయక్,శ్రీధర్ రాజు, నెల్లూరప్ప, శాంతి కుమార్, శ్రీదేవీ, జానకి, లోకేశ్వరి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు పాఠశాల విద్యార్థినీలు పాల్గొన్నారు.

**డోన్ :**

డోన్‌లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో రాష్ట్ర పూర్వ గౌరవాధ్యక్షులు నరసింహులు, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, డోన్ నందు మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని డోన్ మండల యుటియఫ్ శాఖ ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి మండల సహాధ్యక్షురాలు గ్రేసమ్మ అధ్యక్షత వహించగా, ప్రధానోపాధ్యాయురాలు కళావతి, రాష్ట్ర నాయకులు నరసింహులు ముఖ్య అతిధిగాహాజరయ్యారు. నేటి మహిళలు అన్ని కార్యక్రమాలలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి వెంకటసుబ్బారెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు ప్రసాద్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి ఎన్.ఎస్.బాబు, గౌరవాధ్యక్షులు లక్ష్మయ్య,సహాధ్యక్షులు ఖలీల్,ఉపాధ్యాయులు భారతి, వసంత, మనోరంజని, లావణ్య, ఖాసింబీ, రమాదేవి ఝాన్సీరాణి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు వేసిన నృత్యం అలరించింది.

### మహిళలను అన్ని రంగాలలో రాణించాలి



**సంజామల :** మహిళలను అన్ని రంగాలలో రాణించాలని కస్తూరిబా బాలికల పాఠశాల ప్రత్యేక అధికారిని శ్రీలేఖ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మార్చి 8న మండల యుటియఫ్ ఆధ్వర్యంలో స్థానిక కస్తూరిబా బాలికల పాఠశాలనందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యుటియఫ్ జిల్లా కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ సమాజంలో మహిళలపై ఇంకా చిన్న చూపు పోలేదని, మహిళలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మహిళ సమాజంలో ఎన్నో పాత్రలు పోషిస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ మండల అధ్యక్షుడు నబి రసూల్, ప్రధానకార్యదర్శి కిరణ్‌కుమార్, నాయకులు ప్రసాద్, అనిల్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాధికారతతోనే సమసమాజం సాధ్యం

**గోనెగండ్ల :** మహిళలు అన్నిరంగాల్లో రాణించినప్పుడే సమ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మార్చి 8న గోనెగండ్ల ప్రాథమిక పాఠశాలలో యుటియఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా సదస్సులో ఆమె మాట్లాడారు. మహిళలు పూర్తి అక్షరాస్యత సాధించినప్పుడే సమాజంలో స్వేచ్ఛ, సమానత్వం సాధ్యమవుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయినిలు కృష్ణవేణి, నాగలక్ష్మి, షెహనాజ్ పావని, దస్తగిరమ్మ, మంజుల, శాంతకుమారి, యుటియఫ్ నాయకులు శాంతిరాజ్, రంగన్న, నరసింహుడు, జిక్రియా తదితరులు పాల్గొన్నారు.

### అనంతపురం జిల్లా

## ఘనంగా జరిగిన మహిళా దినోత్సవాలు

అనంతపురం జిల్లాలో 11 కేంద్రాలలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించడమైనది. జిల్లా వ్యాప్తంగా మొత్తం 1252మంది మహిళలు పాల్గొనడమైనది. ఈ సమావేశంలో మహిళా దినోత్సవం చేసుకోవడానికి ఆనాటి కాలంలో ఏర్పడిన పరిస్థితులు, నేటి పరిస్థితులలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రస్తుత కాలం మహిళల డిమాండ్స్ తదితర అంశాలు, పోరాటాలలో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, పోరాటాలలో మహిళలు పాల్గొనవలసి ఆవశ్యకతలు గూర్చి మాట్లాడడం జరిగింది.

**కళ్యాణదుర్గం :**



ప్రభుత్వ డిగ్రీకాలేజీ కళ్యాణ దుర్గంనందు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈశ్వర్య, రాష్ట్ర కౌన్సిలర్ అర్జున్ మరియు నాగ రాజు, రాజేంద్రల ఆధ్వర్యంలో జరిగింది. ఈ మహిళా దినోత్సవ కార్యక్రమం దీప అధ్యక్షతన, లెక్చరర్ ప్రగతి, డిప్యూటీ ఎంఆర్ఓ విజయలక్ష్మి, యమున, క్రిష్టియానా, డా॥ గిరికుమారి, సోనియా విశిష్ట అతిథులుగా, ఎంఇఓ చెంద్రాయుడు పాల్గొన్నారు. మంజునాథ్, శ్రీరామిరెడ్డి, శెట్టూరు అబ్దుల్, రవిశంకర్, బ్రహ్మసముద్రం మారుతీ, సాయిరాం, రాజన్న, బెళుగుప్ప శ్యామ్, శ్రీనివాపులు, రామాంజ నేయులు, తిప్పేస్వామి, మంజునాథ్, ప్రవీణ్, రవి పాల్గొన్నారు.

**అనంతపురం :**

జిల్లా ప్రధానకార్యదర్శి రమణయ్య, అనిల్ కుమార్, ఆదిశేషు, శ్రీనివాసుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశం జిల్లా సహాధ్యక్షురాలు సరళ అధ్యక్షతన, ఐద్వా సావిత్రి, లెక్చరర్ అన్నపూర్ణ, ప్రధానోపాధ్యాయురాలు సుమంగళి, నాగమణి, దేవేంద్రమ్మ, ప్రమీళ, రూత్, ఉషారాణిలు హాజరై ప్రసంగించారు. నాయకులు అహోబు లేసు, శ్రీదేవి, అన్నమ్మ, శ్యామలమ్మ, నిర్మలమ్మ ఉషారాణిలు పాల్గొన్నారు.



**హిందూపురం :** జిల్లా కార్యదర్శి అశ్వతప్ప ఆధ్వర్యంలో ఎస్ఎస్ పిఆర్ (ఉమెన్స్) డిగ్రీకాలేజ్, హిందూపురంనందు జరిగింది. ముఖ్య అతిథిగా చైర్‌పర్సన్ లక్ష్మి, నాగలక్ష్మి, లీలావతి, జ్యోతి, సీతాలక్ష్మిలు, మోహన్‌కుమార్, మారుతీ శ్రీనివాస్, చెన్నకేశవులు, శ్రీనివాసరెడ్డి, బి.కె.చంద్ర, బాబులు తదితరులు నాయకత్వంలో జరిగింది. 120మంది మహిళలు పాల్గొన్నారు.

**గుంతకల్లు :**



ఎస్ఆర్‌కె మున్సిపల్ హైస్కూల్ గుంతకల్లులో శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి మోహన్‌బాబుల ఆధ్వర్యంలో రిటైర్ట్ ఉపాధ్యాయులు గంగమ్మ, తారకేశ్వర్, హెచ్ఎం చంద్రశేఖర్ నాయుడు, ఫక్కీరప్పలు ముఖ్య అతిథులుగా హాజరైనారు. దాదాపుగా 100మంది పాల్గొన్నారు. మహిళలకు ఆటలు, పాటలు పోటీలు, విజేతలకు బహుమతి ప్రదానం జరిగింది. నాయకులు ప్రతాప్, రాజ్ కుమార్, రవి, చౌడప్ప, రామాంజనేయులు, శంకరయ్యలు పాల్గొన్నారు.

**పెనుకొండ :** జిల్లా కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో గాయిత్రి అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా ఎస్ఆర్ సవిత, డా॥ నీలిమ, ఇన్‌చార్జ్ ఎంపిడిఓ సుమన జయంతి, బ్రహ్మకుమారి, కార్యదర్శి అరుణజ్యోతిలు పాల్గొన్నారు. దాదాపు 80మంది మహిళలు పాల్గొన్నారు. 16మంది సీనియర్ ఉపాధ్యాయులకు సన్మానము చేయడమైనది. నాయకులు సుధాకర్, నారాయణస్వామి, రవీంద్రనాథ్, నబీ, నరేష్‌ల ఆధ్వర్యంలో చుట్టుప్రక్కల మండలాల కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

**మడకశిర :**



అధ్యక్షులు భూతన్న, జిల్లా కార్యదర్శులు మాలింగప్ప, నరసింహప్పల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా సహాధ్యక్షురాలు జయమ్మ, సెంట్రల్ సెన్సార్ సభ్యులు కాంచనగంగ, శివబాల, మున్సిపల్ చైర్‌పర్సన్ రాధ, డైరెక్టర్ చంద్రప్పలు పాల్గొన్నారు. దాదాపుగా 80మంది మహిళలు పాల్గొన్నారు. నాయకులు జోగప్ప, ఈశ్వరప్ప, లింగప్పలతో

ఉపాధ్యాయభవన్, మడకశిరలో జరిగింది. హాజరైన మహిళలకు టిఫెన్ క్యారియర్‌లు బహుమతిగా ఇవ్వడమైనది. రామాంజనేయులు పాల్గొన్నారు.

**ఉరవకొండ :** జిల్లా అధ్యక్షులు సుధాకర్, జిల్లా కార్యదర్శి రామప్ప చౌదరి, లక్ష్మిదేవి, జోస్మిన్, మాధవిల అధ్యక్షతన సమావేశం జరిగింది. నాయకులు సంజీవ్‌కుమార్, నాగరాజ, బందయ్య, ఓబన్న, రూప, హరిత, ఇస్తాంభాషాలు పాల్గొన్నారు.




**ధర్మవరం :** స్థానిక యుటియఫ్ కార్యాలయంలో జిల్లా గౌరవాధ్యక్షులు జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో మేరీకుమారి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా నాగేంద్రమ్మ, రమీజాబీ, పరిమళలు పాల్గొన్నారు.




**పెద్దపప్పూర్ :** కెబిబివి జూటూరు, పెద్దపప్పూర్ మండలంలో జిల్లా కార్యదర్శి రఘురామయ్య ఆధ్వర్యంలో కెజిబివి, ఎస్ఓ గుల్జార్ బేగమ్ అధ్యక్షతన సమావేశం జరిగింది

**బొమ్మన్‌హాల్ :** జిల్లా సహాధ్యక్షులు గోవిందరాజులు, ఇందిరమ్మ, ఎంఇఓ తిమ్మప్ప, మల్లికార్జున, ఆంజనేయులు, మహిళా విభాగం వాణిశ్రీ, రామలింగాదేవి, బ్రమ్మేశ్వరి, సునీత, ప్రణీత, రాజేశ్వరి, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## SMS Alert

**చందాదారులకు విజ్ఞప్తి :**

**"ఐక్యఉపాధ్యాయ"** మాస పత్రిక చందాదారులుగా వున్న వారు మీ చందా నంబర్, పేరు, జిల్లా, ఫోన్ నెంబరు పోస్టు కార్డు / ఇ-మెయిల్ ద్వారా పంపగలరు. ప్రతినెల పత్రిక 11,12 తేదీలలో పోస్టు చేయడం జరుగుతుంది. వెంటనే మీ ఫోన్ నెంబర్ మెసేజ్ వస్తుంది.

పైన తెలిపిన వివరాలతో పాటు ఒక సంవత్సరం / 5 సం॥లు / 10 సం॥లు / ఏజెన్సీ ఏదైనా వివరంగా కూడా తెలుపగలరు.

**ఉత్తరాల ద్వారా...**

**"ఐక్య ఉపాధ్యాయ"** యుటియఫ్ ఆఫీస్, 27-31-11 పాలపర్తివారి వీధి, గవర్నరుపేట, విజయవాడ-520002.

**ఇ-మెయిల్ : ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు.

– సంపాదకవర్గం

# ప్రభుత్వ ఉత్తర్వులు

1. మెడికల్ రీయింబర్స్‌మెంట్ స్కీమ్ గడువు 30.06.2019 వరకు పొడిగింపు

   **జిఓ ఆర్‌టి నం.168 హెల్త్ & ఫ్యామిలీ, తేది.14.03.2019**

2. ప్రత్యక్ష నియామకాల్లో 2% స్పోర్ట్స్ రిజర్వేషన్‌లో బాల బాడ్మింటన్ చేరుస్తూ ఉత్తర్వులు

   **జిఓ ఎంఎస్ నం.7 యూత్; తేది.07.03.2019**

3. పాఠశాల గ్రంథాలయం బలోపేతానికి మార్గదర్శకాలు

   **ఆర్‌సి నం.74/ఏ&I/2019 సిఎస్ఇ; తేది.10.03.2019**

4. సిపిఎస్ ఫ్యామిలీ/ డెత్ పెన్షన్ బెనిఫిట్స్‌పై వివరణ ఉత్తర్వులు

   **సర్క్యులర్ మెమో నం.ఎఫ్2/3058/2013 టిడిఏ; తేది. 20.03.019**

5. ఎం.ఎల్.సి.ఎన్నికల రోజు స్పెషల్ క్యాజువల్ లీవు

   **ఆర్‌సి నం.105/ఏ&I/2019 సిఎస్ఇ; తేది.20.03.2019**

6. స్కూల్ అసిస్టెంట్ (భాష)లుగా పదోన్నతులపై ట్రిబ్యునల్ ఆదేశాలు పాటించాలని ఉత్తర్వులు

   **ఆర్‌సి నం.2237/ఇఎన్‌టిటి-IV/2017 సిఎస్ఇ; తేది.21.03.2019**

7. ఉద్యోగుల గృహవసతి కల్పనకు సంబంధించి సవరణ ఉత్తర్వులు

   **జిఓ ఎంఎస్ నం.105 మున్సిపల్; తేది.07.03.2019**

8. పాఠశాలల్లో వార్షికోత్సవాలకు బడ్జెట్ కేటాయింపు

   **ఆర్‌సి నం.ఎస్ఎస్ఏ/30/2019 ఎస్ఎస్ఏ; తేది. -3-2019**

9. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు సిపిఎస్ వర్తింపజేస్తూ ఉత్తర్వులు

   **ఆర్‌సి నం.426 సిఎస్ఇ, తేది.06.03.2019**

10. ఎన్నికల విధులలో పాల్గొనే వారికి రెమ్యునరేషన్

    **జిఓ ఆర్‌టి నం.695 జిఏడి; తేది.25.03.2019**

11. ఎస్ఎస్‌సి స్పాట్ నిర్వహణపై మార్గదర్శకాలు

    **ఆర్‌సి నం.63/3-2/2019 సిఎస్ఇ; తేది.29.03.2019**